ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త


epaper.vaartha.com WWW.VAARTHA.COM

నిజామాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-3-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 55 పేజీలు : 10+4 వెల : 6.50





50 కిలోల బాక్సింగ్‌లో గోల్డ్ సాధించిన నిఖత్ జరీన్

75 కిలోల బాక్సింగ్‌లో గోల్డ్ సాధించిన లవ్లీనా బోర్గోహెయిన్

7లో

# 'మహా' పోటీకి సై



ఆదివారం మహారాష్ట్రలోని కాందార్‌లోహాలో జరిగిన బిఆర్ఎస్ బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్.. సభకు హాజరైన అశేష ప్రజానీకం

## స్థానిక సంస్థల బరిలోకి దిగుతాం
## ప్రతి జిల్లాపరిషత్‌పై గులాబీ జెండా ఎగరాలి
## భారత పౌరుడిగా ప్రతి రాష్ట్రానికి వెళ్తా
## రైతు తుఫాన్ వస్తోంది.. ఎవరూ ఆపలేరు
## లోహా బిఆర్ఎస్ బహిరంగ సభలో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి26:** దేశంలో త్వరలో రైతుల తుఫాన్ రాబోతున్నదని,దాన్నెవరూ ఆపలేరని బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. 'అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్' నినాదంతో మహారాష్ట్రలోని కాందార్ లోహాలో ఆదివారం ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్సీపీ మాజీ ఎమ్మెల్యే శంకరన్న ధోండ్గే,మాజీ ఎంపి హరిభావ్ రాథోడ్, మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ జాదవ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వసంతరావు బోండే సహా పలువురు మరాఠా నేతలు పార్టీలో చేరగా... వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో త్వరలో రైతుల తుపాన్ రాబోతోందని,దాన్నెవరూ ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో రైతుబంధు, 24 గంటల కరెంట్ అందిస్తున్నామని, రైతు బీమా ఇస్తూ... పూర్తిగా పంటను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. 'మహారాష్ట్రలో మీకేం పని మహారాష్ట్ర మాజీ సిఎం ఫడ్నవీస్ అంటున్నారు. భారత పౌరుడిగా ప్రతి రాష్ట్రానికి వెళ్తా. నేను భారతదేశ బిడ్డను' అని సిఎం కెసిఆర్ స్పష్టంచేశారు. తెలంగాణ తరహాలో అభివృద్ధిని ఫడ్నవీస్ చేస్తే తాము రాము కదా, తెలంగాణ తరహా పథకాలు అమలు చేయనంత వరకు మహారాష్ట్రకు వస్తూనే ఉంటామని ప్రకటించారు 'ఛత్రపతి శివాజీ మహారాజ్‌కు జన్మనిచ్చిన మరాఠా పుణ్యభూమికి ప్రణామం, పార్టీలో చేరుతున్న నేతలకు హృదయపూర్వక స్వాగతం, లోహ సభకు తరలివచ్చిన ప్రజ ≫2

## 6వ 'బాహుబలి'
# రాకెట్ సక్సెస్



### కక్ష్యలోకి 36 వన్‌వెబ్ ఉపగ్రహాలు
### ఐదు నెలల్లో వెయ్యి కోట్ల వాణిజ్య లాభం
### ప్రపంచం చూపు మన షార్ వైపు
### ఈ విజయం గగన్‌యాన్‌కు సరికొత్త ఊపు: సోమనాథ్

**శ్రీహరికోట, మార్చి 26, ప్రభాతవార్త :** భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ అతిపెద్ద రాకెట్లను తయారు చేయడం ప్రారంభించిన తర్వాత డబుల్ హ్యాట్రిక్ సొంతంచేసుకుంది. వరుసగా ఆరు జిఎస్ఎల్వి మార్క్3 రాకెట్లను విజయవంతంగా ప్రయోగించారు. ఆదివారం ఉదయం ముందుగా ప్రకటించిన దానికి 20 సెకన్ల ఆలస్యంగా 9 గంటల 20 సెకన్లకు శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్‌ప్యాడ్ నుంచి ఎల్‌విఎం3-ఎం3 పేరుతో రూపొందించిన జిఎస్ఎల్వి మార్క్3 రాకెట్ అంతరిక్షానికి దూసుకెళ్లింది. ప్రయోగ సమయంలో 43.5 మీటర్ల పొడవు, 643 టన్నుల బరువు ఉన్న ఈ మూడు దశల రాకెట్ 20నిమిషాల వ్యవధిలోనే ఉపగ్రహాలను విడిచిపెట్టడం మొదలుపెట్టింది. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన అతిపెద్ద సంస్థ వన్‌వెబ్ వారి 36 ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షానికి మోసుకెళ్లింది. ఈ ఉపగ్రహాల బరువు 5వేల 805 కిలోలు కాగా, మన భారత బాహుబలి రాకెట్ కొంచెం తక్కువగా ఆరు టన్నుల ఉపగ్రహాలను కూడా అంతరిక్షంలోకి సునాయాసంగా మోసుకెళ్లగలదని నిరూపించింది. భారత ≫7



ఇస్రో చైర్మన్ సోమనాథ్

## గాంధీ కుటుంబీకులకు
# ఇంత అవమానమా!

### • వెంటాడి వేధిస్తున్న బిజెపి • రాహుల్‌ను నిత్యం కించపరుస్తున్నారు • సత్యాగ్రహ దీక్షలో ప్రియాంక • దేశవ్యాప్తంగా మొదలైన ఆందోళనలు



ఆదివారం న్యూఢిల్లీలో రాజ్‌ఘాట్‌వద్ద జరిగిన సత్యాగ్రహ దీక్షలో కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, ప్రియాంక గాంధీ తదితరులు

**న్యూఢిల్లీ, మార్చి 26:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీపై బిజెపి ప్రభుత్వం కుట్రచేసి అనర్హత వేటు వేసిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ శ్రేణులు దేశవ్యాప్తంగా రాష్ట్ర కేంద్రాల్లో సత్యాగ్రహాలకు పిలుపునిచ్చారు. ఆదివారం రాష్ట్రాల ముఖ్యకేంద్రాల్లో ఈ సత్యాగ్రహ నిరసనలు నిర్వహించారు. ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌వద్ద నిర్వహించిన సత్యాగ్రహ దీక్షలో పలువురు కాంగ్రెస్ సీనియర్లు, మాజీ మంత్రులు పాల్గొని బిజెపి చర్యలను ఎండగట్టారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సత్యాగ్రహదీక్షలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా మాట్లాడుతూ గాంధీ కుటుంబాన్ని బిజెపి ఎన్నోసార్లు అవమానాలకు గురిచేసిందన్నారు. నెహ్రూ గాంధీ కుటుంబ నేపథ్యాన్ని భరించలేని బిజెపి అమరుడి కుమారుడు అంటూ రాహుల్‌ను నిత్యం కించపరుస్తూనే ఉందన్నారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు అప్రజాస్వామికమని ≫2




## ఇద్దరికి మార్కులు
# 100 పైనే

### గ్రూప్-1 పరీక్ష రాసిన 26 మంది పిఎస్సీ ఉద్యోగులు
### వారిలో 8 మందికి మెయిన్స్ అర్హత
### జాబితా సిద్ధం చేసిన సిట్

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పీఎస్‌సీ)లో పేపర్ లీకేజీ వ్యవహారంలో చాలా విషయాలు బహిర్గతం అవుతున్నాయి. పేపర్ లీకేజీపై ప్రభుత్వం స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీమ్(సిట్)ను ఏర్పాటు చేసిన తరువాత లోతుగా విచారణను చేపడుతున్నారు. విచారణలో భాగంగా లీకేజీకి ప్రధాన కేంద్రంగా మారిన టిఎస్‌పిఎస్‌సీ ఉద్యోగులపైనే సిట్ బృందం దృష్టి సారించి వారి ద్వారా వివరాలను సేకరించిన అనంతరం.. తద్వారా మిగిలిన విచారణను కొనసాగిస్తున్నారు సిట్ అధికారులు. విచారణలో కూడా ప్రధానంగా గ్రూప్-1 ప్రిలిమ్స్ పేపర్ లీకేజీపై ప్రత్యేక దృష్టి పెట్టారు. రాష్ట్రాల్లో ఉన్నత ఉద్యోగాలంటే గ్రూప్-1 ఉద్యోగాలే. కాబట్టి అటు వంటి గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు సంబంధించిన ప్రశ్నాపత్రాన్ని బయటికి తీసుకొచ్చి అభ్యర్థులకు చేరవేసి తద్వారా లబ్ధి పొందాలని చూసిన నిందితులతో పాటు.. ప్రశ్నాపత్రం బయటికి రావడంతో లబ్ధి పొందిన అభ్యర్థులను కూడా సిట్ విచారిస్తుంది. వీరి ఇద్దరి ద్వారా వాస్తవంగా ఎంతో కష్టపడి.. ఏళ్లతరబడి గ్రూప్-1 ఉద్యోగాల కోసం ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ప్రిపేర్ అయిన నిజమైన అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారు. సిట్ ఏర్పాటు చేసిన తరువాత విచారణలో భాగంగా టిఎస్‌పీఎస్‌సీ కార్యాలయంలో పనిచేస్తూ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఎంత మంది రాశారనేది కమిషన్ ద్వారా సేకరించారు. ≫2

## పార్టీ ఆదేశిస్తే ఎంపి
# పదవులకు రాజీనామా

### గాంధీభవన్‌లో జరిపిన ఆందోళనలో పిసిసి చీఫ్ రేవంత్
### పాల్గొన్న మాణిక్‌రావు ఠాక్రే, కోమటిరెడ్డి ప్రభృతులు



ఆదివారం గాంధీభవన్‌లో జరిగిన ఆందోళనల్లో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై అక్రమంగా అనర్హత వేటు వేశారని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రాహుల్‌గాంధీ లోకసభ సభ్యత్వం రద్దును వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా సంకల్ప్ సత్యగ్రహ పేరుతో కాంగ్రెస్ నేతలు,దీక్షలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతలు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. రాహుల్ గొంతును అణచివేసి కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం చేయాలని మోడి, బిజెపి చూస్తున్నారని, ఈ కుట్రను తిప్పికొడతామన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ≫2

# పెరుగుతున్న కరోనా కేసులు
## ఒక్క రోజులో 1890 నమోదు

**న్యూఢిల్లీ, మార్చి 26:** దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. ఓవైపు ఎక్స్‌బిబి వేరియంట్ కేసులు రానురాను పెరుగుతున్నాయి. మరోవైపు ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడా ఉధృతం అవుతున్నాయి. గడచిన 149 రోజుల్లో ఎన్నడూ లేని విధంగా కరోనా కొత్తకేసులునమోదయ్యాయి. గడచిన 24 గంటల్లో దేశంలో 1890 కేసులునమోదుకాగా ఏడుగురుచనిపోయారని కేంద్ర ఆరోగ్యశాఖప్రకటించింది. గత ఏడాది అక్టోబరులో ఇదేరోజు 2208 కేసులునమోదయ్యాయని ఆరోగ్యశాఖ వివరించింది. మహారాష్ట్ర, గుజరాత్‌లలో ఇద్దరుచొప్పున మరణించారు. ముగ్గురు కేరళలోను మరణించినట్లు తేలింది. రోజువారి పాజిటివిటీరేటు 1.56శాతంగా ఉంటే వారం ప్రాతిపదికన చూస్తే 1.29శాతంగా ఉంది. కొవిడ్‌కేసులు మొత్తంగా ఇపుడు దేశంలో 4.47 కోట్లవరకూ ఉన్నాయి. ప్రకియాశీలకేసులు మొత్తంకేసుల్లో 0.02శాతంగా ఉన్నాయి.



ఆదివారం గాంధీభవన్‌లో తిరిగి కాంగ్రెస్‌లో చేరిన డిఎస్‌ను అభినందిస్తున్న నేతలు

# మళ్లీ కాంగ్రెస్ గూటికి డిఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి26:** సీనియర్ నేత, మాజీ ఎంపీ డి.శ్రీనివాస్ సొంత గూటికి చేరారు. ఆదివారం ఉదయం గాంధీభవన్‌కు వీల్ చైర్‌లో చేరుకుని కాంగ్రెస్ పార్టీలో చేరారు. డి.శ్రీనివాస్‌తో పాటు ఆయన కుమారుడు, నిజామా బాద్ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, మేడ్చేల్ సత్యనారాయణలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా డిఎస్‌ను, ఇతర నేతలను ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహా రాల ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీనియర్ నేత వి.హను మంతరావులు ఠాక్రే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిఎస్‌ను ఎంపిలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి ≫2

## తెలంగాణ విమోచన దినోత్సవం
# అధికారికంగా జరుపుతాం



ఆదివారం కర్ణాటక బీదర్ జిల్లా గోరట గ్రామంలో జరిగిన సభలో అమిత్‌షా, బండి సంజయ్ తదితరులు

### కర్ణాటక బిజెపి బహిరంగ సభలో అమిత్‌షా
### పాల్గొన్న బండి సంజయ్, ఈటల, వివేక్ ప్రభృతులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి26:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాలని నిర్ణయం తీసుకుందని కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. ఆదివారం కర్ణాటకలోని బీదర్ జిల్లా బస్వకళ్యాణ్ తాలుకా గోరట గ్రామంలో జరిగిన బహిరంగ సభలో తెలంగాణ విమోచన దినోత్సవం గురించి ప్రత్యేకంగా అమిత్ షా ప్రస్తావించారు. గోరట గ్రామంలో 1948 మే 9వ తేదీన రజాకార్ల ఊచకోత,వాళ్లతో పోరాడిన యోధుల గురించి ప్రస్తావిస్తూ యావత్ దేశం స్వేచ్ఛా వాయువులు పీలుస్తుంటే హైదరాబాద్ రాష్ట్రం క్రూర నిజాం చేతిలో బందీగా ఉందంటూ ఆయన గుర్తు చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భయపడుతోందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచనదినోత్సవం గతేడాది అద్భుతంగా నిర్వహించినట్లు అమిత్‌షా చెప్పారు. ఈ ఏడాది కూడా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తామని ప్రకటించారు. అంతకు ముందు గోరటగ్రామంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్,మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామితో పాటు వందలాది తెలంగాణ బిజెపికార్యకర్తలు పాల్గొన్నారు. గోరట గ్రామంలోని చారిత్రాత్మక లక్ష్మీ అమ్మవారి దేవాలయాన్ని బండి సంజయ్ దర్శించుకున్నారు. నాడు రజాకార్ల ఊచకోత ఒకవైపు జరుగుతుంటే, మరోవైపు గ్రామస్థులకు ఆశ్రయం ఇచ్చి,వందలాది మందిని కాపాడిన చారిత్రాత్మక ఇంటిని బండి సంజయ్ సందర్శించారు. నాటి ఘటన, రజాకార్లతో గ్రామస్థులు వీరోచితంగా పోరాడిన గాథ గురించి బండి సంజయ్ స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

**బీదర్ ప్రసంగంలో తెలంగాణ విమోచన దినోత్సవం గురించి ప్రస్తావన**

కర్ణాటక రాష్ట్రంలోని బసవ కళ్యాణ్ తాలుకాలోని గోరట గ్రామంలో రజాకార్ల దాష్టికంపై పోరాడి అసువులు బాసిన అమరవీరుల స్థూపాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆవిష్కరించారు. అదేవిధంగా ఈగ్రామంలో ≫2






మహారాష్ట్రలోని లోహాలో బహిరంగసభ సందర్భంగా శివాజీ ప్రతిమకు పూలమాలవేసి అంజలి ఘటించిన సిఎం కెసిఆర్

# 'మహా' పోటీకి సై

≫లకు,రైతులకు ధన్యవాదాలు, నాందేడ్ వాసుల ప్రేమ కారణంగా ఇక్కడే రెండో సభ నిర్వహిస్తున్నాం' అని తెలిపారు. మహారాష్ట్రలో దళితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,తెలంగాణలో దళితబంధు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. మహారాష్ట్రలోనూ దళితబంధు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నా, మహారాష్ట్ర నేతల సమస్యలు పరిష్కరించండి, మరోసారి ఇక్కడికిరాను అని వ్యాఖ్యా నించారు. స్వాంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయినా పేదల బతుకులు మారలేదు. కాంగ్రెస్, బిజెపిలతో మన బతుకులు మారాయా? కాంగ్రెస్ 54 ఏళ్లు,బిజెపి 14 ఏళ్లపాటు పాలించి ఏం చేశాయి? దేశంలో సమృద్ధిగా సహజ వనరులు న్నాయి. ఏటా 40వేల టిఎంసీల నీరు సముద్రం పాలువుతోంది. మహారాష్ట్రలో పుట్టే కృష్ణా,గోదావరి నదులు ఉన్నా రైతులకు ఎందుకు మేలు జరగడం లేదు,నేతలు తలచుకుంటే దేశంలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వొచ్చు.దేశంలో 360 బిలియన్ టన్నుల బొగ్గు ఉంది. దేశంలోని బొగ్గుతో 150 ఏళ్ల వరకు 24 గంటల విద్యుత్ సులభంగా ఇవ్వొచ్చు' అని కెసిఆర్ అన్నారు. ఉత్తరప్రదేశ్,పంజాబ్ రాష్ట్రాల్లో నేతల మాటలకు మోసపోయారని కెసిఆర్ అన్నారు. రైతులు మోసపోకూడదనే అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్ నినాదాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. గతంలో నాందేడ్‌లో సభ పెట్టగానే రైతుల ఖాతాల్లో రూ.6వేలు వేశారని, బిఆర్ఎస్ సభ సత్తా ఏంటో ప్రజలకు అర్థమైందని కెసిఆర్ అన్నారు. కెసిఆర్‌కు ఇక్కడేంపని అని మాజీ ముఖ్యమంత్రి ఫడ్నవీస్ అంటున్నారు. తెలంగాణలో మేం ఇస్తున్నట్లు మహారాష్ట్ర రైతులకు కూడా ఇవ్వాలి,పిఎం కిసాన్ కింద రైతులకు కనీసం రూ.10వేలు ఇవ్వాలని కెసిఆర్ డిమాండ్ చేశారు. మహారాష్ట్ర పంచాయతీ, జిల్లా పరిషత్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పోటీ చేస్తుందని తెలిపారు. మహారాష్ట్రలో ప్రతి జిల్లా పరిషత్‌పై గులాబీ జెండా ఎగుర వేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపు నిచ్చారు.

ఆయన మాట్లాడుతూ... 'భారత రాష్ట్ర సమితి పార్టీని మహారాష్ట్రలోనూ రిజిష్టర్ చేయించాం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం. ప్రతి జిల్లా పరిషత్‌పై గులాబీ జెండా ఎగరాలి. స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలి. మీ సమస్యలు పరిష్కరించి చూపిస్తాం. మహారాష్ట్రలోని అనేకప్రాంతావారు మా ప్రాంతంలో సభ పెట్టాలని కోరుతున్నారు. తర్వాత షోలాపూర్‌లో సభ పెట్టనున్నామని తెలిపారు. ఫసల్ బీమా పేరుతో ఆటలాడుతున్నారు. ఫసల్ బీమా యోజన డబ్బు మీలో ఎవరికైనా అందిందా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్‌ను గెలిపించండి.రైతుల సమస్యలను పరిష్కరిస్తాం. వచ్చే ఎన్నికల్లో మీ నుంచే నాయకున్ని ఎన్నుకుంటే మార్పు వస్తుంది. ఒక్క ఝలక్ ఇవ్వండి... మొత్తం మారిపోతుంది. గతంలో మహారాష్ట్ర కంటే తెలంగాణ దారుణంగా ఉండేది. తొమ్మిదేళ్లలో దేశానికే ఆదర్శంగా తెలంగాణను అభివృద్ధి చేశాం. అనేక మంది ఉద్యమకారుల జన్మభూమి మహారాష్ట్ర. మహారాష్ట్రలో త్వరలో విప్లవం వస్తుంది. మహారాష్ట్రలో సంపదకు కొదవ లేదు. ఆ సంపదను ప్రజలకు ఇవ్వాలన్న మనసు పాలకులకు లేదు' అని పేర్కొన్నారు. పార్టీలు, నేతలు మారుతున్నారని పేదల బతుకులు మారట్లేదని, దేశంలో ప్రజలకు,రైతులకు దక్కింది శూన్యమని పేర్కొన్నారు. బిజెపి కాంగ్రెస్ రెండూ ఒక్కటేనని కెసిఆర్ ఆరోపించారు. దేశంలో అవసరానికి మంచి జలవనరులున్నాయని, ఎన్నో టిఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందన్నారు. మహారాష్ట్రలో అనేక చోట్ల తాగునీరు దొరకడం లేదని, నీళ్లు ఇవ్వడంలేదు కానీ ప్రసంగాలు మాత్రం బాగాచెబుతున్నారని విమర్శించారు. మహారాష్ట్ర ప్రజలు తనతో కలిసి యుద్ధం చేయండి,నీళ్లు వస్తాయని కెసిఆర్ పిలుపునిచ్చారు.

# ఇంత అవమానమా!

≫ ఏనాటికైనా నిజం వెలుగులోకి వస్తుందని ఆమె అన్నారు. జాతీయ సమైక్యతకోసం వేలకిలోమీటర్లు పాదయాత్రచేసిన ఆ అమర ప్రధానికుమారుడు మాత్రం దేశాన్ని ఎన్నడూ అవమానించలేదని ప్రియాంక అన్నారు. అమరప్రధాని కుమారుడు ద్రోహి, మీర్‌జాఫర్ అంటూ నాసోదరుడిని ఎన్నో పేర్లతో పిలుస్తున్నారని బిజెపి మంత్రులు కూడా మా తల్లిని పార్లమెంటులో అవమానించారని, కొందరునేతలు మా తల్లిని కించపరుస్తూ మాట్లాడారని, పార్లమెంటు సాక్షిగాప్రధానమంత్రి నెహ్రూ కుటుంబంపేరును వీళ్లెందుకు ఉపయోగించరంటూ ప్రశ్నించారని, ఇలా ఎన్నో రకాలుగా మమ్మల్ని అవమానపరిచిన వారిపై మాత్రం ఒక్కకేసు కూడా నమోదుకాలేదని ప్రియాంక గుర్తుచేసింది. అయినా మేం మౌనంగానే ఉన్నామని, రాహుల్‌గాంధీ వేసే ప్రశ్నలకు భయపడుతున్న బిజెపి సమాధానం చెప్పలేకనే ఆయన్ను వేధిస్తోందని, దేశం కోసం నా కుటుంబం పోరాడిందని, ఈభూమిలో నాకుటుంబసభ్యుల రక్తం ఉందని ఈదేశ ప్రజాస్వామ్యం నాకుటుంబ రక్తంతోముడిపడి ఉందని ప్రియాంక ధ్వజమెత్తారు. అహంకార ప్రభుత్వానికి నిరసనగా గళమెత్తే తరుణం వచ్చిందన్నారు. కర్ణాటకలో చేసిన వ్యాఖ్యలపై సూరత్‌లో కేసునమోదుచేసి విచారణలపేరుతోరాహుల్‌ను వేధించారన్నారు. రాహుల్‌ను రాజకీయాల్లో లేకుండా చేయాలని బిజెపి చూస్తోందని ఆయన గొంతుకను మూగబోయేలాచేయాలన్నదే బిజెపి కుట్ర అని ఆమె అన్నారు. ఎవ్వరికీ భయపడరని, శిరస్సు ఖండించినా తలవంచని అలవాటు తన సోదరుడిదని ఆమె అన్నారు. దేశాన్ని స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఎలాంటి త్యాగాలుచేయాల్సి వచ్చినా మేం చేస్తామని కాంగ్రెస్ అద్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌వద్ద జరిగిన ఈ సంకల్ప్ సత్యాగ్రహకు మల్లిఖార్జున్‌ఖర్గేతోపాటు మాజీ కేంద్ర మంత్రులు చిదంబరం, సల్మాన్‌ఖుర్షీద్, జైరామ్‌రమేష్,పవన్‌కుమార్ బన్సాల్, ముకుల్ వాస్నిక్ ఇతర సీనియర్లు అందరూ పాల్గొన్నారు. అలాగే రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ ఆధ్వర్యంలోను, చత్తీస్‌ఘర్‌లో భూపేష్‌భాగెల్ ఆధ్వర్యంలోను సత్యాగ్రహ సంకల్ప్ దీక్షలు నిర్వహించారు.

# అధికారికంగా జరుపుతాం

≫ సర్దార్ వల్లబాయ్ పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్, జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్, వివేక్ వెంకట స్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడారు. తెలంగాణ విమోచన దినోత్సవం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. గోరట గ్రామంలో మే 9,1948లో రజాకార్ల ఊచకోగ, వాల్లతో పోరాడిన యోధుల గురించి ప్రస్తావిస్తూ, యావత్ దేశం స్వేచ్ఛా వాయువులు పీలుస్తుంటే హైదరాబాద్ రాష్ట్రం క్రూర నిజాంచేతిలో బందీగాఉందన్న విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ విమోచనదినోత్సవాన్ని నిర్వహించేందుకు తెలంగాణ సర్కార్ బయపడుతుందన్నారు. అందుకే ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయం తీసుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గత యేడాది అద్భుతంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తామన్నారు. గోరట గ్రామంలోని చారిత్రాత్మక లక్ష్మి అమ్మవారి ఆలయాన్ని బండి సంజయ్ దర్శించుకున్నారు. అదేవిధంగా రజాకార్లా ఊచకోత ఒకవైపు జరుగుతుంటే,మరోవైపు గ్రామస్థులకు ఆశ్రయం ఇచ్చి, వందలాది మందిని కాపాడిన ఇంటిని బండి సంజయ్ సందర్శించారు.

# కాంగ్రెస్ గూటికి

≫వెంకటరెడ్డి,సీనియర్ నేతలు జానారెడ్డి, షబ్బీర్ అలీ, అంజన్‌కుమార్‌యాదవ్, పొన్నాల లక్ష్మయ్య, రేణుకాచౌదరితో పాటు ఇతర నేతలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనను అభినందించారు. అదేవిధంగా కంటోన్మెంట్ నాయకులు బిఆర్ఎస్ నేత గ్యారసాని రాం కుమార్ తన అనుచరులతో కలిసి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలోచేరారు. కాగా, గత కొంతకాలంగా సంజయ్ చేరికపై సందిగ్ధత నెలకొంది. డిఎస్ తనయుడి చేరికను జిల్లా కాంగ్రెస్ నాయకత్వం వ్యతిరేకించింది. అయితే తండ్రి చొరవతో సంజయ్ చేరికకు మార్గం సుగమమైంది. గతంలో డిఎస్‌తో పాటుగా సంజయ్ బిఆర్ఎస్‌లో చేరారు.

గత కొద్దికాలంగా బిఆర్ఎస్‌కు సంజయ్ దూరంగా ఉంటున్నారు. కాగా, డిఎస్ కాంగ్రెస్‌లో చేరికపై ట్విస్ట్ చోటుచేసుకుంది. కాంగ్రెస్‌లో చేరడం లేదంటూ ముందుగా డిఎస్ పేరుతో ఓ లేఖ విడుదలైంది. ఆ తర్వాత కాసేపటికే కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు డిఎస్ స్వయంగా ప్రకటించారు. వీల్ చైర్‌లో గాంధీభవన్‌కు వచ్చిన డిఎస్... ఇక్కడకు రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.




# తెలంగాణ స్టేట్ పవర్ లిఫ్టింగ్‌లో 3 స్వర్ణాలు సాధించిన పి.రాజారావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి26:** తెలంగాణ స్టేట్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్-2023లో మూడు స్వర్ణాలు జిమ్ ట్రెయినర్ పి.రాజారావు సాధించారు. ఆదివారంనాడు రవీంద్ర భారతి ఆవరణలో పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ స్పోర్ట్స్ ఈవెంట్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మూడు కేటగిరీల్లో గోల్డ్‌మెడల్స్ అందుకున్నారు. ఇండియన్ పవర్‌లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోని స్పోర్ట్స్ పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ తెలంగాణ జోన్ జనరల్ సెక్రటరీ జగ్గా చంద్రశేఖర్ ఆధ్యర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ సెక్రటరీ ఎం.రమేశ్‌రెడ్డి, జోన్ ప్రెసిడెంట్ బి.ఓం ప్రకాశ్, నిర్మల్ రాజ్, ప్రదీప్,రాకేశ్,శ్రీనాథ్ తదితరులు సహకరించారు.

# కవిత పిటీషన్‌పై నేడు సుప్రీంకోర్టులో విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి26:** దేశ వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోన్న ఢిల్లీ లిక్కర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిటీషన్‌పై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కవిత పిటీషన్ ఐటెం నెంబర్ 36గా లిస్ట్ అయింది. జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం విచారణ చేపట్టనుంది. తనకు ఈడీ సమన్లు ఇవ్వడాన్ని ఆమె సవాల్ చేశారు. ఈడీ సమన్లు రద్దు చేయాలని,మహిళలను ఇంటి వద్దే విచారణ చేయాలని,తనకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కవిత కోరారు. మరోవైపు కవితను ఈడీ అధికారులు ఇప్పటి వరకూ మూడుసార్లు విచారించారు. మూడు రోజులు మొత్తం 27 గంటలకు పైగా సుదీర్ఘ విచారణ జరిగింది. మూడో రోజు విచారణ పూర్తయిన తర్వాత మాత్రం మళ్లీ విచారణ రావాల్సి ఉంటే మెయిల్ ద్వారా సమాచారం అందిస్తానని కవితతో పాటు ఆమె న్యాయవాది సోమా భరత్‌కు చెప్పారు.

# 3 జిల్లాలకు ఎల్లో అలర్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మార్చి26:** తెలంగాణ వ్యాప్తంగా రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆదివారంనాడు పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడ్డాయి. సోమవారం ఉరుములు,మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిసింది. గంటకు 30నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:26/03/23

DAY - SINGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 247515
2nd Prize Rs.7000/- 26315
3rd Prize Rs.3500/-
18542 36026 37170 37961 48472
49504 71586 79238 91643 95509
4th Prize Rs.200/-
0373 1076 1589 3136 3856 5228 5750
7421 7536 8773
5th Prize Rs.100/-
2515 4245 4471 6011 6077 6922 7003
7169 7291 7609
6th Prize Rs.50/-
0023 1637 3255 4532 6354 8187 9476
0270 1667 3389 4545 6578 8240 9505
0296 1931 3440 4562 6581 8347 9522
0330 2038 3497 4637 6684 8412 9531
0347 2072 3514 4688 7137 8425 9596
0397 2085 3570 5042 7292 8436 9666
0546 2288 3657 5050 7499 8437 9678
0682 2301 3770 5238 7529 8520 9806
0790 2405 3781 5508 7699 8560 9813
0803 2577 3945 5537 7718 8690 9879
0812 2581 4084 5909 7760 8726
0971 2641 4113 6053 7819 8887
1245 2707 4142 6073 7905 9006
1256 2897 4203 6096 7924 9012
1390 3138 4269 6128 7956 9140

DAY - KUIL SERIES Dr No:179
1st Prize Rs.100000/- 415648
2nd Prize Rs.7000/- 99993
3rd Prize Rs.3500/-
06957 25434 34019 36753 49357
71578 72698 91735 92508 97959
4th Prize Rs.200/-
0978 2802 3102 3401 3451 3741 6899
7301 9681 9695
5th Prize Rs.100/-
0783 2891 3100 4360 4840 6662 6815
7706 7837 7986
6th Prize Rs.50/-
0012 2194 3613 4817 5713 7310 8930
0087 2243 3798 4860 5737 7426 9223
0221 2322 3822 4914 5888 7480 9231
0230 2346 3953 4960 5973 7509 9376
0259 2363 3986 5083 6017 7654 9393
0493 2608 3994 5123 6061 7731 9394
0818 2784 4031 5219 6166 8144 9562
1174 2948 4046 5272 6178 8171 9708
1337 2957 4093 5298 6294 8237 9816
1440 3278 4181 5301 6350 8433 9848
1467 3377 4194 5326 6545 8454
1585 3418 4280 5336 6778 8527
1687 3439 4349 5389 6809 8540
1895 3563 4396 5393 6830 8661
2105 3593 4505 5680 6917 8849

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:26/03/23

DAY - ROSA SERIES Dr No:179
1st Prize Rs.100000/- 769259
2nd Prize Rs.7000/- 64809
3rd Prize Rs.3500/-
05501 14356 23166 23675 24039
33210 33471 72495 78911 84763
4th Prize Rs.200/-
1405 2256 2345 2693 3479 4966 6563
7555 7718 9360
5th Prize Rs.100/-
0046 0128 1158 1894 2120 4261 4844
5587 6896 7174
6th Prize Rs.50/-
0280 1616 3507 4565 6000 7993 9068
0288 1861 3511 4620 6118 8230 9243
0388 2007 3534 4764 6199 8302 9249
0568 2008 3606 4899 6255 8400 9272
0583 2314 3643 4901 6497 8496 9319
0759 2497 3728 4956 6677 8505 9353
0951 2504 3910 5006 6762 8516 9548
0953 2517 3941 5095 7042 8579 9714
1014 2700 4031 5222 7172 8600 9745
1121 2730 4058 5404 7314 8724 9800
1225 2734 4100 5486 7651 8883
1273 2845 4143 5508 7798 8891
1322 3061 4165 5883 7813 8922
1425 3362 4286 5907 7926 8930
1586 3436 4343 5983 7954 9042

DAY - DEAR SERIES Dr No:179
1st Prize Rs.100000/- 858426
2nd Prize Rs.7000/- 48248
3rd Prize Rs.3500/-
01648 02044 05257 20794 23555
68790 69237 72182 89123 95220
4th Prize Rs.200/-
0024 0799 4466 4548 5424 6467 7453
8315 8714 8817
5th Prize Rs.100/-
0332 0670 1072 1724 1943 2191 3539
4257 4597 7903
6th Prize Rs.50/-
0007 1936 3382 4472 5753 7319 9135
0008 2053 3489 4695 5830 7435 9159
0015 2064 3523 4702 5881 7573 9261
0148 2103 3530 4704 6003 7625 9547
0149 2371 3590 4913 6019 7687 9569
0253 2476 3606 5045 6118 7727 9583
0433 2490 3656 5201 6351 7773 9587
0626 2505 3901 5212 6413 7891 9628
0789 2695 3933 5241 6606 8300 9681
0855 2741 3945 5346 6677 8340 9962
1373 2773 4043 5371 6792 8349
1437 3004 4091 5593 6904 8418
1497 3162 4120 5683 7106 8483
1882 3296 4277 5684 7211 8526
1900 3349 4363 5706 7316 8908

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:26/03/23

DAY - THANGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 695963
2nd Prize Rs.7000/- 76891
3rd Prize Rs.3500/-
10636 18375 30443 44816 48152
54871 56921 64091 83761 98102
4th Prize Rs.200/-
0133 1087 2985 6449 7544 7720 8040
8050 8315 9626
5th Prize Rs.100/-
0287 3336 3408 4373 6550 6554 7189
8453 8672 9516
6th Prize Rs.50/-
0216 1187 2420 4296 5862 7075 9138
0370 1257 2755 4964 5931 7113 9191
0408 1404 2868 5027 6025 7328 9245
0424 1462 3139 5040 6051 7441 9289
0432 1928 3149 5198 6095 7443 9380
0526 1967 3215 5239 6156 7474 9395
0546 2053 3341 5330 6224 7632 9426
0707 2079 3449 5430 6276 7739 9429
0748 2204 3481 5456 6422 7834 9822
0757 2209 3730 5463 6439 8089 9940
0793 2234 3855 5468 6703 8274
0875 2262 3864 5595 6834 8359
0961 2361 3945 5609 6986 8558
1076 2377 4064 5698 7007 8569
1128 2404 4257 5756 7040 8836

DAY - VAIRAM SERIES Dr No:38
1st Prize Rs.50000/- 613597
2nd Prize Rs.7000/- 27768
3rd Prize Rs.3500/-
12120 19224 21239 37270 39440
41315 44285 63339 78308 93073
4th Prize Rs.200/-
0820 1040 1158 1278 4105 4197 4291
7457 8218 9960
5th Prize Rs.100/-
0388 0582 0973 1844 2188 4111 4278
5637 6072 7703
6th Prize Rs.50/-
0042 1838 3287 4829 5952 7484 8871
0054 2118 3307 4903 5953 7545 8965
0099 2233 3347 4962 6000 7575 8997
0124 2251 3393 5004 6115 7722 9099
0155 2266 3771 5183 6301 7826 9117
0243 2324 3779 5223 6334 7919 9337
0259 2462 3861 5256 6337 8237 9359
0394 2499 3894 5278 6368 8247 9621
0954 2706 3981 5395 6420 8309 9856
1098 2742 4117 5405 6424 8314 9917
1369 2801 4249 5434 6434 8436
1563 3017 4328 5606 6889 8479
1644 3053 4545 5619 6957 8501
1704 3055 4595 5722 7174 8601
1808 3249 4759 5926 7302 8644

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:26/03/23

DAY - NALLANERAM SERIES Dr No:179
1st Prize Rs.50000/- 834621
2nd Prize Rs.7000/- 08590
3rd Prize Rs.3500/-
03578 09685 15151 22408 32598
40962 62873 71138 85298 97642
4th Prize Rs.200/-
0118 1276 3211 3354 3573 4666 5768
7527 8433 9760
5th Prize Rs.100/-
0660 1090 1805 4863 6548 7195 7515
9562 9721 9733
6th Prize Rs.50/-
0019 1469 2262 3915 5815 7925 9187
0152 1488 2416 3974 5930 7964 9233
0245 1574 2514 4130 5979 8061 9248
0501 1754 2571 4201 6285 8155 9264
0545 1765 2818 4306 6329 8156 9295
0587 1784 2890 4317 6359 8161 9365
0778 1826 2900 4731 6515 8442 9532
0805 1863 3015 4999 6579 8508 9608
0839 1887 3031 5192 7020 8534 9714
0842 1945 3298 5290 7242 8577 9919
0919 2021 3358 5370 7489 8595
0947 2026 3386 5454 7689 8810
0985 2149 3470 5654 7772 8835
1140 2166 3663 5688 7842 9066
1158 2216 3880 5737 7887 9121

DAY - MANI SERIES Dr No:38
1st Prize Rs.50000/- 442343
2nd Prize Rs.7000/- 91698
3rd Prize Rs.3500/-
23439 29482 53835 59592 65844
71214 75887 93938 94551 95191
4th Prize Rs.200/-
0167 0197 0788 0813 0973 2553 6141
6848 7318 8747
5th Prize Rs.100/-
0734 3225 3357 4702 5750 6385 6401
6710 9051 9726
6th Prize Rs.50/-
0296 1841 3077 4562 5521 7304 8438
0361 1901 3221 4588 5656 7330 8696
0448 2102 3290 4682 5669 7463 8977
0532 2213 3424 4699 6007 7479 9094
0677 2317 3585 4777 6317 7497 9164
0945 2371 3707 4878 6341 7603 9638
1121 2401 3758 4909 6407 7701 9727
1156 2424 3790 4936 6528 7727 9741
1163 2440 3799 4945 6574 7807 9778
1197 2451 3809 5021 6605 8101 9922
1378 2557 3846 5031 6689 8135
1603 2759 4038 5058 6870 8137
1728 2843 4096 5127 7010 8158
1742 2888 4453 5348 7185 8238
1768 2916 4479 5391 7223 8286

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:26/03/23

DAY - KUMARAN SERIES Dr No:179
1st Prize Rs.50000/- 233445
2nd Prize Rs.7000/- 37427
3rd Prize Rs.3500/-
12458 17540 26412 28104 42214
51500 64256 66677 71785 74674
4th Prize Rs.200/-
0048 1178 4682 5314 5839 6707 7639
8649 9314 9619
5th Prize Rs.100/-
0754 0938 1163 2557 6198 6774 6952
6979 8497 8717
6th Prize Rs.50/-
0172 1237 2740 4611 5397 6782 8410
0280 1373 2837 4617 5510 6812 8517
0449 1636 3098 4673 5653 6908 8731
0475 1836 3161 4706 5704 7136 8841
0484 1878 3222 4734 5718 7166 9012
0527 2048 3371 4767 5762 7196 9183
0530 2096 3561 4879 6032 7231 9367
0602 2272 3724 4918 6125 7329 9640
0609 2368 3878 5074 6240 7505 9647
0680 2378 4137 5079 6266 7689 9878
0792 2473 4283 5099 6270 7858
0859 2484 4285 5244 6334 7923
0915 2492 4434 5303 6460 8033
1044 2539 4447 5384 6649 8066
1071 2646 4603 5393 6709 8175

DAY - VISHNU SERIES Dr No:179
1st Prize Rs.50000/- 368264
2nd Prize Rs.7000/- 56262
3rd Prize Rs.3500/-
02427 18986 30320 31912 55654
81688 82498 83688 94632 99380
4th Prize Rs.200/-
1748 2750 3522 4993 5278 6058 6314
6500 7293 9198
5th Prize Rs.100/-
0035 0734 0832 2703 2825 5958 6130
6379 7593 8362
6th Prize Rs.50/-
0217 1826 3018 4287 5346 7250 8646
0277 1928 3033 4348 5464 7466 9070
0336 1986 3085 4353 5773 7476 9256
0348 2021 3116 4411 5810 7550 9308
0698 2114 3142 4635 5883 7663 9337
0851 2136 3287 4644 6179 7673 9460
0931 2171 3294 4673 6227 7836 9587
0940 2210 3305 4734 6374 8022 9596
1005 2328 3420 4848 6460 8026 9712
1050 2396 3585 5007 6515 8184 9987
1170 2613 3833 5009 6681 8198
1242 2636 3920 5257 6757 8228
1524 2719 3965 5273 6886 8233
1589 2835 3990 5275 7094 8492
1744 2994 4271 5327 7195 8523

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:26/03/23

SWARNALAXMI SERIES Dr No:179
1st Prize Rs.50000/- 153618
2nd Prize Rs.7000/- 85764
3rd Prize Rs.3500/-
14784 25965 32564 36869 46963
55909 67937 75031 85208 91723
4th Prize Rs.200/-
1651 1802 2888 3922 4732 5441 6428
7919 9554 9969
5th Prize Rs.100/-
0265 1433 1628 5423 6162 7345 7458
9177 9179 9596
6th Prize Rs.50/-
0133 1406 2427 3583 6154 7708 9425
0196 1474 2456 3648 6294 8064 9520
0234 1572 2600 3769 6339 8171 9535
0311 1584 2639 4190 6362 8374 9559
0356 1616 2643 4456 6554 8726 9566
0439 1702 2832 4512 6585 8762 9602
0490 1733 3019 4555 6733 8766 9639
0515 1809 3068 4819 6744 8818 9660
0544 1832 3131 4869 6761 8823 9769
0582 1878 3178 4925 6772 8913 9995
0724 2074 3266 5013 7005 9078
0767 2105 3430 5078 7240 9099
1288 2164 3473 5158 7348 9149
1339 2358 3496 5340 7504 9254
1362 2422 3527 5808 7590 9284

DAY - LION SERIES Dr No:38
1st Prize Rs.50000/- 241869
2nd Prize Rs.7000/- 45895
3rd Prize Rs.3500/-
13456 25780 36908 43568 56832
61249 72825 73034 85314 94235
4th Prize Rs.200/-
1173 1448 1648 1808 2149 3648 6521
7001 9331 9989
5th Prize Rs.100/-
2943 4786 4899 5451 5845 6087 6945
7293 7295 8456
6th Prize Rs.50/-
0048 1373 2966 4159 5402 6452 8820
0126 1390 3000 4170 5410 6533 9126
0168 1425 3172 4203 5622 6738 9196
0256 1587 3183 4280 5643 6989 9426
0279 1687 3318 4505 5663 7115 9462
0356 1865 3406 4910 5813 7289 9721
0508 1974 3475 4959 5996 7396 9730
0545 2016 3483 4974 5998 7835 9738
0554 2363 3513 4979 6041 7976 9861
0576 2523 3556 4982 6120 7997 9882
0695 2801 3625 5125 6137 8044
1093 2840 3790 5230 6285 8518
1103 2937 3867 5233 6345 8534
1153 2941 3985 5308 6357 8596
1207 2963 4000 5334 6378 8641

# పదవులకు రాజీనామా

≫ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నయా నియంతగా మారి ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పొడిచారు. రాహుల్‌గాంధీని ఎదుర్కొనే ధైర్యం లేక అనర్హత వేటు వేశారన్నారు. కాంగ్రెస్ ఎంపిలు రాజీనామా అంశంపై చర్చ జరుగుతుందని, ఈ విషయంలో ఏఐసిసి నిర్ణయం ప్రకారం నడుచుకుంటామన్నారు. పార్టీ ఆదేశిస్తే అందరం రాజీనామా చేస్తామన్నారు. తన మిత్రుల కోసం మోడీ దేశాన్ని కొల్లగొడుతున్నారన్నారు. ఫిబ్రవరి 7న బిజెపి ప్రభుత్వాన్ని నిండు సభలో అదానీ కుంభకోణంపై ప్రశ్నించారు. దీంతో మోడి ఉక్కిరి బిక్కిరై సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొందన్నారు. బిజెపి డబుల్ ఇంజన్ అదానీ-ప్రధాని అన్నారు. రాహుల్‌గాంధీని ఎదుర్కొనే ధైర్యం లేక ఆయనపై కుట్రచేశారన్నారు. ప్రధాని రాహుల్‌పై కుట్రచేసి ఆయనపై అనర్హత వేటు వేశారన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజాస్వామ్యాన్ని కాపాడిన చరిత్ర కాంగ్రెస్‌ది అన్నారు. హడావుడిగా రాహుల్‌గాంధీని బిజెపి ప్రభుత్వం అనర్హుడిగా ప్రకటించిందన్నారు. దేశంలో ప్రజలు ఒక విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటున్నామని అన్నారు. బిజెపి అంటే బ్రిటీష్ జనతా పార్టీ అన్నారు. బ్రిటీషర్స్ అనుసరించిన విభజించు పాలించే అనే విధానాన్ని బిజెపి అవలంబిస్తుందన్నారు. వ్యాపార ముసుగులో బ్రిటీషర్లు దేశంలో అడుగుపెట్టింది సూరత్‌లోనే అన్నారు. ఈ గాంధీ నిర్మాణానికి పునాది వేసింది పుటేల్ అని, ఈస్ట్ ఇండియా కంపెనీ మొదలైన గుజరాత్ సూరత్ నుంచే అదానీ కంపెనీ వచ్చిందన్నారు. అదానీ పోర్టు నుంచే వేల కోట్ల రూపాయలు మాదక ద్రవ్యాలు సరఫరా అవుతున్నాయన్నారు. యువతను మత్తుకు బానిసలుగా చేసి దేశాన్ని కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దేశానికి మరో స్వాతంత్ర్యం ఉద్యమం చేయాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.

**రాహుల్‌గాంధీకి అండగా ఉంటాం మాణిక్‌రావు**

రాహుల్‌గాంధీకి కాంగ్రెస్ కుటుంబం అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే అన్నారు. మనబలం ఎంటో చూపెట్టే సమయం ఆసన్నమైందన్నారు. జోడో యాత్రతో రాహుల్ అంటే ఎంటో దేశానికి అర్ధమయిందన్నారు. రాహుల్ అంటే బిజెపికి భయం పట్టుకుందన్నారు. అణచివేత, అప్రజాస్వామిక విధానం బిజెపి కొనసాగిస్తుందని మాజీ మంత్రి జానారెడ్డి అన్నారు. అధికారం కోసం మాత్రమే బిజెపి వచ్చిందన్నారు. ఐకమత్యంతో అందరం ఒక్కటిగా పోరాటంచేస్తామన్నారు. రాజకీయ కక్షతో రాహుల్ అడ్డు తొలగించుకోవాలనుకున్నారన్నారు. రాహుల్‌గాంధీని చూసి మోడి ఎంత భయపడుతున్నారో అర్థమవుతుందన్నారు. దేశాన్ని అదానీ భారీ నుంచి కాపాడాలని, ఈ పోరాటంలో మనం ముందుండి కోట్లాడుదాం అన్నారు. ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాహుల్‌పై అనర్హత వేటు కంటతడి పెట్టించిందన్నారు. ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా రాహుల్ వదులుకున్నారన్నారు. ఆదానీ గురించి మాట్లాడినందుకే రాహుల్‌పై కుట్రచేశారన్నారు. పార్లీమెంటులో ప్రశ్నిస్తారనే భయం బిజెపిలో పెరిగిందన్నారు. ఆగమేఘాల మీద పరువునష్టం కేసులో శిక్ష పడేలాచేశారన్నారు. కాగా ఈ దీక్షలో నేతలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క, జగ్గారెడ్డి, నదీమ్ జావిద్, రోహిత్ చౌదరి, అంజన్‌కుమార్‌యాదవ్, పొన్నాల లక్ష్మయ్య, వి.హనుమంతరావు, జానారెడ్డి, షబ్బీర్ అలీ, సంపత్‌కుమార్, చిన్నారెడ్డి, పొన్నం ప్రభాకర్, షబ్బీర్ అలీ, సంపత్‌కుమార్, పొన్నం ప్రభాకర్, మల్లురవి, చామలకిరణ్ కుమార్‌రెడ్డి, హర్కర వేణుగోపాల్, వేం నరేందర్‌రెడ్డి, రోహిన్‌రెడ్డి, అనిల్‌యాదవ్‌లు పాల్గొన్నారు.

# ఇద్దరికి మార్కులు 100 పైనే

≫ వారిలో ఎంత మంది మెయిన్స్‌కి అర్హత సాధించారనేది తెలుసుకున్నారు. దీంతోపాటు మెయిన్స్‌కి అర్హత సాధించిన వారిలో 100కిపైగా మార్కులు వచ్చిన వారి వివరాలను సేకరించారు. కమిషన్ కార్యాలయంలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు 26 మంది హాజరైనట్టు టిఎస్‌పీఎస్సీ వర్గాలు ప్రకటించాయి. వారిలో 8మంది గ్రూప్-1 మెయిన్స్‌కి అర్హత సాధించారు. అర్హత సాధించిన వారిలో ఇద్దరికి 100కి పైగా మార్కులు వచ్చినట్టు టిఎస్‌పీఎస్సీ అధికార వర్గాలు చెబుతున్నాయి. అయితే 100కిపైగా మార్కులు వచ్చిన వారిలో ప్రస్తుతం కమిషన్ కార్యాలయంలో పనిచే స్తున్న ఒక ఉద్యోగికి 127 మార్కులు వచ్చినట్టు సిట్ విచారణలో తేలినట్టు తెలిసింది. టిఎస్‌పీఎస్సీ తెలిపిన వివరాల ఆధారంగా సిట్ అధికారులు మొదట గ్రూప్-1 మెయిన్స్‌కు అర్హత సాధించిన వారి లిస్టును సేకరించినట్టు సమాచారం. అయితే వారిలో అందరిని విచారించే కంటే రెండు విభాగాలుగా విభజించి విచారణ చేపట్టినట్టు తెలుస్తోంది. తొలుత కమిషన్‌లో నిందితులుగా ఉన్న వారు ..అర్హత సాధించిన వారిలో ఎంత మందితో సంప్రదించారనేది.. సిట్ అధికారులు పరిశీలించినట్టు తెలుస్తోంది. అలాగే ప్రిలిమ్స్‌లో 100కిపైగా మార్కులు సాధించిన వారిని విచారించాలని సిట్ అధికారులు భావించారు. వీటిలో రెండూ రకాల వారు ఉన్నట్లయితే వారిని ప్రధానంగా విచారించాలని సిట్ అధికారులు నిర్ణయించినట్టు విశ్వసనీ యంగా తెలుస్తోంది. ఇప్పటికే అటువంటి ప్రయత్నాలను సిట్ అధికారులు ఇప్పటికే ప్రారంభించినట్టు తెలిసింది. ప్రిలిమ్స్‌లో 100 మార్కులకుపైగా సాధించిన వారికి ఇప్పటికే సిట్ అధికారుల నుంచి ఫోన్ ద్వారా సమాచారం అందించినట్టు తెలుస్తోంది. వారిలో కొందరిని ఇప్పటికే విచారణ కూడా ప్రారంభించినట్టు సమాచారం. అటువంటి అభ్యర్థులను ఎంత వరకు చదివారు.. ప్రస్తుతం ఎక్కడ ఉద్యోగం చేస్తున్నారు.. గతంలో వారు చదివిన కోర్సులోలన వారు సాధించిన మార్కులు.. గతంలో టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన పోటీ పరీక్షలకు హాజరయ్యారా? అయితే వాటిలో ఎన్ని మార్కులు వచ్చాయి.. తదితర ప్రశ్నలను అభ్యర్థుల నుంచి రాబడుతున్నట్టు సమాచారం. వారు చెప్పే సమాధానాల ఆధారంగా వారు జెన్యూన్‌గా చదివి పరీక్షకు హాజరయ్యారా? లేకపోతే పేపర్ లీకేజ్ కారణంగా వారికి మార్కులు ఎక్కువగా వచ్చాయా? అనే అంశాలను పరిశీలిస్తున్నారు. సిట్ అధికారుల విచారణ పూర్తి అయితేనే విషయాలు వెలుగులోకి వచ్చేలా కనిపిస్తున్నాయి.

## వారం - వర్జ్యం

**27-3-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరా భాద్ర
షష్ఠి రా.07-23; రోహిణి సా.04-25
వర్జ్యం ఉ.09-04 ల 10-44
తిరిగి వర్జ్యం రా.11-23 ల 01-05
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**మిథునం:** సామాన్య ధన లాభం. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. శుభ యోగం.

**సింహం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. రుణాలు లభిస్తాయి.

**కన్య:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం బాగుంటుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుపుతారు. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** ప్రశాంతంగా గడుస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మకరం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. స్వల్ప సమస్యలుంటాయి.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచన లున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. వృత్తి విద్యలు అభ్యసించిన వారికి లాభం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# బొగ్గు కంపెనీలకు రూ.20 వేల కోట్ల బకాయిలు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి కాలంలో దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం పీక్ డిమాండ్‌కు చేరుకునే పరిస్థితులు నెలకొనగా, అందుకు అనుగుణంగా జెన్‌కోలు విద్యుత్‌ను ఏ మేరకు ఉత్పత్తి చేస్తాయనేది సందిగ్ధంగా తయారైంది. ఈ వేసవి కాలంలో పీక్ డిమాండ్ 290 గిగావాట్లకు చేరుకునే అవకాశం ఉంటుందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. దీన్ని అధిగమించేందుకు విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి అవసరమైన బొగ్గు నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని ఇప్పటికే జెన్‌కోలను ముందస్తుగా అప్రమత్తం చేసింది. అయితే విద్యుత్ ఉత్పత్తి నిమిత్తం అవసరమైన బొగ్గును సరఫరా చేసినందుకుగాను ప్రధాన బొగ్గు కంపెనీలకు విద్యుత్ సంస్థలు గత ఈ నెల మొదటి వారం నాటికి 20 వేల కోట్ల రూపాయలకు పైగా బకాయిలు ఉన్నాయి.

ఇందులో కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్)కు 16,629.41 కోట్ల రూపాయలు కాగా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సిసిఎల్)కు 3,713 కోట్ల రూపాయల మేర బకాయిలు పడ్డాయి. కాగా ఈ వేసవి కాలంలో పీక్ డిమాండ్‌ను తట్టుకునేందుకు దేశ వ్యాప్తంగా ఉన్న థర్మల్ పవర్ ప్లాంట్లకు పొడి ఇంధనాన్ని సక్రమంగా సరఫరా చేసేలా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు హామీ ఇచ్చినప్పటికీ ప్రధాన బొగ్గు కంపెనీలకు బకాయిలు ఉండటంతో దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇప్పటికే ఆర్థిక కష్టాల్లో ఉన్న వివిధ థర్మల్ పవర్ ప్లాంట్లు బకాయిలను

**సకాలంలో చెల్లించని విద్యుత్ సంస్థలు**
**కోల్ ఇండియాకు రూ.16,629 కోట్లు**
**సింగరేణికి రూ.3,713 కోట్లు**
**ఆర్థిక సహకారం కోసం**
**విద్యుత్ సంస్థల ఎదురుచూపులు**

చెల్లించేందుకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నాయి. బకాయిల కారణంగా బొగ్గు సరఫరాను విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు పూర్తి స్థాయిలో సరఫరాను ఎంత వరకూ చేస్తాయనేది ప్రశ్నార్థకమే అవుతోంది. కాగా ప్రస్తుత రోజువారి ఉత్పత్తి జాతీయ అవసరం కంటే ఎక్కువగా ఉందని, అందువల్ల ప్రధానంగా థర్మల్ పవర్ ప్లాంట్ల నుండి గరిష్ట డిమాండ్‌ను తీర్చడానికి సిద్ధంగా ఉన్నట్లు బొగ్గు మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశంలో 100 మిలియన్ టన్నులకు పైగా దేశీయ డ్రై ఇంధనం (బొగ్గు) అందుబాటులో ఉందని, ఇది రాబోయే రెండు నెలల డిమాండ్‌ను తీర్చడానికి సరిపోతుందని స్పష్టం చేసింది.

ఇదే సమయంలో బొగ్గును బ్లెండింగ్ పద్ధతిన (విదేశీ బొగ్గు) 6 శాతం దిగుమతి చేసుకోవాలని విద్యుత్ మంత్రిత్వ శాఖ రాష్ట్రాల జెన్‌కోలను ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. వేసవిలో విద్యుత్ పీక్ డిమాండ్‌ను అధిగమించేందుకు బొగ్గు కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపింది. ఇందుకు స్వదేశీ బొగ్గు తోపాటు, 6 శాతం విదేశీ దిగుమతి వల్ల సెప్టెంబరు వరకూ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల వద్ద నిల్వలు సజావుగా సరిపోతాయని పేర్కొంది.

సాధ్యమైనంత వరకూ విదేశీ బొగ్గు అవసరం లేకుండా దేశీ బొగ్గు ఉత్పత్తి పెంచడంపై దృష్టి సారించింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా బొగ్గు ఉత్పత్తి 778.19 మిలియన్ టన్నులుగా ఉండగా, ప్రస్తుత 2022-23లో ఈ నెల తొలి వారం నాటికే 785.24 మిలియన్ టన్నులకు పెరిగింది. గత ఏడాది ఇదే కాలానికి 681.98 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడంజరిగిందని మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.



మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## పేపర్ లీకేజి వెనక పెద్దల హస్తం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం

**హైదరాబాద్ (సైదాబాద్), మార్చి 26, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజి వెనకాల పెద్దల హస్తం ఉందని దీనిపై న్యాయమూర్తితో విచారణ జరిపించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పేపర్‌లీకేజి అనంతరం నిర్వహించిన ఆందోళనల్లో అరెస్టయి చంచల్‌గూడ జైలులో ఉన్న బిజెవైఎం నాయకులను ఆదివారం జైలుకు వచ్చి పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజితో తెలంగాణలోని యువత మొత్తం ఉద్రేకంతో ఉన్నారని అన్నారు. పేపర్ లీకేజీ ప్రభుత్వ చేతగాని తనమంటూ ఆయన విమర్శించారు. ప్రభుత్వం తన పొరపాటును ఒప్పుకోకుండా వితండ వాదం చేస్తూ అవినీతి, అక్రమాలను కప్పి పుచ్చు కోవడానికి ప్రయత్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని, యువత ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పందిస్తున్నారని, రాష్ట్రంలో మార్పు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కుటుంబ, అవినీతి, అక్రమ, మాఫియా పాలన పోవాలని తెలంగాణ సమాజం కోరుకుంటుందన్నారు. తెలంగాణా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బిజెపి పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు బిజెపి భయపడద న్నారు. రాష్ట్రంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువకులు తీవ్రమైన ఆవేదనతో ఉన్నారని అన్నారు. పేపర్ లీకేజిపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందని, న్యాయమూర్తితో విచారణ జరిపించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.



పురస్కారాలను అందిస్తున్న వేణుగోపాలచారి తదితరులు

## పురస్కారాలు ప్రోత్సాహాన్ని ఇస్తాయి

### తెలంగాణ నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 26, ప్రభాతవార్త:** పురస్కారాలు ప్రోత్సాహాన్ని ఇస్తాయని మాజీ కేంద్రమంత్రి,తెలంగాణ నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కళానిలయం సంస్థ ఆధ్వర్యంలో పద్మశ్రీ డాక్టర్ నటరాజ రామకృష్ణ 100వ శతజయంతి సందర్భంగా 'నటరాజ నృత్యవైభవం' కార్యక్రమంలో భాగంగా శోభకృత్ నామ సంవత్సర ఉగాది నంది పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేతలు ఎ.సురేందర్, పుష్పలత నిర్వహణలో జరిగింది. ఈ సందర్భంగా నటరాజ రామకృష్ణ పురస్కారాన్ని ప్రముఖ నటి, నర్తకీ జయలక్ష్మికి, ఉగాది నంది పురస్కారాలను ప్రముఖ సినీగేయరచయిత రాంబాబు గోసాల, యువహీరో, బిగ్‌బాస్ ఫేమ్ సోహెల్ తదితరులకు అందించారు. వీరితోపాటు పలువురు వేదపండితులకు కూడా పురస్కారాలను ముఖ్యఅతిథిగా హాజరైన వేణుగోపాలచారి అందించి గౌరవించారు. విశిష్ట అతిథులుగా సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, విశ్రాంత పోలీసు ఉన్నధికారి సుంకర సత్యనారాయణ, వైఎస్ఆర్.మూర్తి చారిటబుల్‌ట్రస్ట్ అధినేత వైఎస్ఆర్.మూర్తి, శత ప్రతిష్ట ఆచార్యులు, వేదపండితులు బ్రహ్మశ్రీ వెల్లంకి కృష్ణ, జ్యోతిష్యపండితులు బ్రహ్మశ్రీ కొడకండ్ల శివరామశర్మ తదితరులు పాల్గొన్నారు.

### నాపై ఆరోపణలు చేస్తున్న వారికి

## త్వరలోనే రిటర్న్‌గిఫ్ట్ ఇస్తా

### తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 26:** మహిళా అని కూడా చూడకుండా తనపై ఇష్టారీతిన విమర్శలు చేస్తున్నారని తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి అన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారనే ఆరోపణలతో వైఎస్సార్సీ పార్టీ ఆమెను సస్పెండ్ చేసింది.మ ఈనేపథ్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీదేవి మాట్లాడారు. ఈ సందర్భంగా సిఎం జగన్,ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను అమ్ముడుపోయినట్లు ఆరోపణలు చేసిన వారికి త్వరలోనే రిటర్న్‌గిఫ్ట్ ఇస్తానని ఉండవల్లి శ్రీదేవి వ్యాఖ్యానించారు. వైఎస్సార్సీ పార్టీ దందాలు,అక్రమ మైనింగ్‌కు బినామీగా ఉండలేనందునే తనను పార్టీ నుంచి తప్పించారని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికలను బూచిగా చూపి తనను రోడ్డున పడేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌కు చెవులు మాత్రమే ఉంటాయని... ఎవరు చెప్పినా వింటారన్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆయన కొట్టిన దెబ్బకు తన మైండ్ బ్లాక్ అయిందని శ్రీదేవి వ్యాఖ్యానించారు. సజ్జల రామకృష్ణారెడ్డితో ప్రాణహాని ఉందని ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యేకు కూడా రక్షణ లేని పరిస్థితులు ఏపీలో నెలకొన్నాయని చెప్పారు.

## ఆయేషాతో డైవోర్స్ నా సొంతనిర్ణయం

### ఈసారి ప్రేమలో పడితే జాగ్రతగా ఉంటా..

### సీనియర్ క్రికెటర్ శిఖర్‌ధావన్



**న్యూఢిల్లీ, మార్చి 26 :** భారత సీనియర్‌క్రికెటర్ శిఖర్‌ధావన్ తనకంటే వయసులో పెద్దది అయిన ఆయేషా ముఖర్జీని పెళ్లాడి పదేళ్ల తర్వాత రెండేళ్లక్రితమే విడాకులు తీసుకున్నాడు. తనకంటే 12 ఏళ్లు పెద్ద అయిన ముఖర్జీని 2012లో వివాహం చేసుకున్న ధావన్ ఇరువురూ విడిపోయినట్లుప్రకటించాడు. మెల్‌బోర్న్‌కి చెందిన కిక్‌బాక్సర్‌గా పేరున్న ఆయేషా అప్పటికే పెళ్లి అయి ఇద్దరు ఆడపిల్లలు కూడా ఉన్నారు. శిఖర్‌ధావన్‌తో పెళ్లి అయిన తర్వాత జోవర్ అనే కొడుకు కూడా వీరికి పుట్టాడు,. విడాకులు తర్వాతనుంచి ధావన్ మీడియాకు దూరంగా ఉన్నాడు. క్రికెట్ ఏఫార్మాట్‌లోనూ అంత చురుగ్గాలేని ధావన్ ఈసారి ఐపిఎల్‌లో పంజాబ్‌కింగ్స్ తరపున ఎంట్రీ ఇస్తున్నాడు. ఐపిఎల్‌లో సత్తా చాటడంద్వారా టీమిండియాలోకి రీ ఎంట్రీ ఇవ్వాలని పట్టుదలతో ఉన్నాడు. తాను వివాహబంధంలో విఫలం అయ్యానని, ఇది సొంతనిర్ణయమని, ఇతరులను నిందించలేనన్నాడు.

నాకు ఆ రంగంపై పెద్దగా అవగాహనలేదని, అనుభవమే అన్నీ నేర్పిస్తుందని చెప్పాడు. ప్రస్తుతం నా విడాకులకేసు ఇంకా నడుస్తోందని, రేపటిరోజున మళ్లీపెళ్లీచేసుకోవాలనుకుంటే తెలివిగా ఉంటానని, నాకు ఎలాంటి అమ్మాయి కావాలో ఇపుడు ఒక అవగాహనకు వచ్చానని ధావన్ చెప్పాడు. ఒకవేళ ప్రేమలోపడితే ఈసారి కాస్త జాగ్రత్తగా ఉంటానని ముసిముసిగా చెప్పాడు.

### స్వర్ణం సాధించిన నిఖత్‌జరీన్‌కు

## సిఎం కెసిఆర్ అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 26:** ఢిల్లీలోని కేడీ జాదవ్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన మహిళల ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్ ఫైనల్ పోటీల్లో, 50 కేజీల విభాగంలో, నిఖత్ జరీన్ స్వర్ణ పతకాన్ని సాధించడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిఖత్ జరీన్‌ను సిఎం కెసిఆర్ అభినందించారు. ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

వియత్నాంకు చెందిన బాక్సర్ న్యూయెన్‌పై 5-0 తేడాతో ఘన విజయం సాధించి,మహిళ వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు మరోసారి గోల్డ్‌మెడల్ సాధించి పెట్టిన నిఖత్ జరీన్ తెలంగాణ గర్వించదగ్గ బిడ్డ అని సిఎం అన్నారు.

తన వరుస విజయాలతో దేశ ఖ్యాతిని నిఖత్ జరీన్ మరోసారి ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. ప్రపంచ చాంపియన్ పోటీల్లో తన కెరీర్‌లో ఇది రెండవ బంగారు పథకం కావడం గొప్ప విషయమని సిఎం అన్నారు. క్రీడాభివృద్ధికి,క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారి సంక్షేమానికి,తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ దిశగా తమ కృషిని కొనసాగిస్తూనే ఉంటామని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

## గగనతలంలోనే ఢీకొనబోయిన రెండు విమానాలు

### పైలట్ల చాకచక్యంతో తృటిలో తప్పిన పెనుప్రమాదం

**కఠ్మాండు, మార్చి 26:** గగనతలంలోనే రెండు సంస్థల విమానాలు ఢీకొనేంత సమీపానికి వచ్చి తృటిలోప్రమాదంనుంచి తప్పించుకున్నాయి. ఖాట్మండు ఎయిర్‌లైన్స్ విమానం, ఎయిర్‌ఇండియాకు చెందిన ప్రయాణీకుల విమానాలు రెండూ కూడా గాలిలో అత్యంత సమీపానికి వచ్చేసాయి. ఒకదశలో ఇక ఢీకొంటాయన్న భయాలు కూడా ప్రయాణీ కుల్లో నెలకొన్నాయి. అయితేతృటిలోనే ఈ ప్రమాదంనుంచి బయటపడ్డాయి. ఇందుకు సంబంధించి నేపాల్ పౌరవిమానయానశాఖ ముగ్గురు ట్రాఫిక్ కంట్రోలర్ సిబ్బందిని సస్పెండ్‌చేసినట్లు క్యాన్ ప్రతినిధి జగన్నాథ్ నిరౌలా వెల్లడించారు. త్రిభువన్ అంతర్జా తీయ విమానాశ్రయానికి సంబంధించిన ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోలర్లు



ఈ వివాదానికి బాధ్యులని అందువల్లనే వారిని క్రియాశీలక బాధ్యతలనుంచి తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ తప్పించినట్లు జగన్నాథ్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఎయిర్‌బస్ ఎ 320 విమానం నేపాల్ ఎయిర్‌లైన్స్‌కు సంబంధించిన విమాని కౌలాలంపూర్‌నుంచి ఖాట్మండుకు వస్తోంది. అలాగే ఎయిర్ ఇండియా విమానం న్యూఢిల్లీనుంచి ఖాట్మండుకు వస్తున్నది. ఈ రెండూ కూడా గగనతలంలో ఉండగానే అత్యంత సమీపానికి వచ్చి ఢీకొన్నంత భయాన్ని సృష్టించాయి. ఎయిర్ ఇండియా విమానం 19వేల అడుగుల ఎత్తునుంచి దిగిరాగా నేపాల్ ఎయిర్‌లైన్స్ విమానం అదే ప్రాంతంలో 15వేల అడుగుల ఎత్తున నడుస్తోందని నిరౌలా వెల్లడించారు. రాడార్‌పై ఈ విమానాలపరిస్థితి చూసిన వెంటనే సిబ్బంది అప్రమత్తం అయ్యారు. అప్పటికే ఈ రెండు విమానాలు అత్యంత సమీపానికి వచ్చేసాయి. దీనితోనేపాల్ ఎయిర్‌లైన్స్ వెంటనే ఏడువేల అడుగుల దిగువకు వచ్చేసింది. దీనితో పెనుప్రమాదం తప్పి సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. పౌరవిమానయానశాఖ ఈ సంఘటనపై విచారణజరిపేందుకు ముగ్గురుసభ్యుల దర్యాప్తు కమిటీని నియమించింది. నేపాల్ పౌఐరవిమానయానశాఖ మాత్రం ఇందుకు సంబంధించి ఎలాంటి వివరణ ఇవ్వలేదు. అయితే కంట్రోల్‌రూమ్‌లో ఉన్న ముగ్గురు అధికారులను మాత్రం సస్పెండ్‌చేసినట్లుప్రకటించింది.

## అమెరికాలో టోర్నడోల బీభత్సం


### 26 మంది మృతి, వందలమందికి గాయాలు

**వాషింగ్టన్, మార్చి 26:** అమెరికాలో టోర్నడోలు విధ్వంసం సృష్టించాయి. మిసిసిపి రాష్ట్రంలో బలమైన సుడిగాలులతో కూడిన టోర్నడోల ధాటికి దాదాపు 25మంది చనిపోయారు. వందలమంది గాయపడ్డారు. అలబామాలో ఒకరు మృతి చెందారు. సుడిగాలుల బీభత్సానికి మిసిసిపీ, అలబామా, టెన్నెసీల్లో వేలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించిన మిసిసిపి గవర్నర్ టేట్ రీవ్స్.. బాధితులకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. టోర్నడోల ధాటికి మిసిసిపీ షార్కీ కౌంటీలోని సిల్వర్ సిటీ, రోలింగ్ ఫోర్క్, జాక్సన్, వినోనా, హంఫ్రీస్ పట్టణాలు, కరోల్ కౌంటీ తీవ్రంగా దెబ్బతిన్నాయి. గంటకు 100కుపైగా కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. ఈ విధమైన ప్రకృతి విపత్తును ' ప్రాణాంతక స్థితిగా అమెరికా జాతీయ వాతావరణ సంస్థ ప్రకటించింది. మిసిసిపీ, అలబామా, టెన్నెసీల్లోని వేలాది ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని అధికారులు తెలిపారు. మిసిసిపీలో వందలాదిమంది ఇళ్లు కోల్పోయారు.

## బెలారస్‌లో అణ్వాయుధాలను మొహరిస్తాం

### నాటో దేశాలు ఇప్పటికే ఆ పని చేశాయి: రష్యా అధ్యక్షుడు పుతిన్

**మాస్కో, మార్చి 26:** బెలారస్‌లో వ్యూహాత్మక అణ్వాయుధాలను మోహరించే యోచనలో ఉన్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్‌కు పాశ్చాత్య దేశాలు ఆయుధాలు అందించడంపై పుతిన్ ఇప్పటికే పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అణ్వస్త్ర ప్రయోగానికీ వెనకాడబోమని హెచ్చరించారు. అయినా, నాటోలోని కొన్ని దేశాలు ఉక్రెయిన్‌కు బహిరంగంగానే మద్దతు తెలుపుతున్నాయి. దాంతో, పుతిన్ తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లుగా భావిస్తున్నారు. బెలారస్‌లో వ్యూహాత్మక అణ్వాయుధాలను దాచిపెట్టే యూనిట్ల నిర్మాణం జులై 1 వరకెల్లా పూర్తవుతుందని పుతిన్ తెలిపారు. సంప్రదాయిక ఆయుధాలుసహా అణ్వస్త్రాలను మోసుకువెళ్లగలిగే సామర్థ్యం ఉన్న ' ఇస్కందర్ ' అనే స్వల్పశ్రేణి క్షిపణి వ్యవస్థను ఇప్పటికే బెలారస్‌కు పంపించామని వెల్లడించారు. నాటో కూటమి ఇప్పటికే యూరప్‌లోని పలు దేశాల్లో అణ్వాయుధాలను మోహరించింది. అందుకు ప్రతిచర్యగానే పుతిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా అర్థమవుతోంది. అణ్వస్త్రాలను నియంత్రించే అధికారాన్ని మాత్రం బెలారస్‌కు బదిలీ చేయబోమని పుతిన్ స్పష్టం చేశారు. అయితే, అణు నిరాయుధీకరణ నిబంధనలు కూడా ఉల్లంఘించబోమని తెలిపారు. బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో దీర్ఘకాల అభ్యర్థనమేరకే తాము అణ్వాయుధాలను ఆ దేశంలో ఉంచాలని నిర్ణయించినట్లు పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్‌పై దాడికి బెలారస్‌ను స్థావరంగా వాడుకోవడానికి లుకషెంకో రష్యాకు అనుమతి ఇచ్చారన్నది గమనార్హం.' మేం అసాధారణమైన నిర్ణయమేమీ తీసుకోలేదు. అమెరికా యేళ్లుగా ఈ పని(యూరప్‌లో అణ్వస్త్రాల మోహరింపు) చేస్తోంది. వాళ్లు యూరప్‌లోని ఆరు నాటో దేశాల్లో అణ్వాయుధాలను మోహరించారు.



మేం కూడా అలాగే చేయాలని నిర్ణయించాం. అయితే, అణు నిరాయుధీకరణ ఒప్పందంలోని నిబంధనలను ఉల్లంఘించకుండానే ఈ పని చేస్తున్నాం. పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్ సంక్షోభాన్ని మరింత తీవ్రం చేస్తున్నాయి. అలాగే వివిధ దేశాల ప్రజల భవిష్యత్‌తో అవి ఆడుకుంటున్నాయ్ఙు అని పుతిన్ అన్నారు.

## ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇవ్వకుండా నిరుద్యోగులను పొట్టనబెట్టుకున్నారు!

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా కొందరు నిరుద్యోగులను చంపారంటూ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. రాష్ట్రంలో 26వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు ఇచ్చి, ఇప్పుడు గ్రూప్ 1 పేపర్లు అమ్ముకుని, మిగినోళ్లని చంపుతున్నారంటూ మండిపడ్డారు. మీరు సుద్ధపూజ అయితే సిబిఐతో విచారణ చేయిస్తే నీ కథ ఏంటో తెలుస్తుందన్నారు. ఎవరిని బేవకూఫ్ చేస్తున్నారో బయటపడుతుందన్నారు. టిఎస్‌పిఎస్‌సి మీ ఆధీనంలో లేకపోతే టిఎస్‌పిఎస్‌సి సభ్యులను నియమించినందుకు కోర్టుకు ఎందుకు సంజాయిషీ ఇచ్చుకున్నారంటూ ప్రశ్నించారు. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ని నియమించినందుకు నువ్వెందుకు కోర్టు మొట్టికాయలు తిన్నావని ప్రశ్నించారు. నీకు సంబంధం లేకుంటే నీది కానీ శాఖల మంత్రులతో ఎంతుకు సమీక్షలు నిర్వహించావంటూ మంత్రి కెటిఆర్‌ను ప్రశ్నించారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో టిడిపి సభకు ఘనంగా ఏర్పాట్లు

### ఆవిర్భావ దినోత్సవ సభకు హాజరుకానున్న ఎపి నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 26:** టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ సభను భారీగా నిర్వహించేందుకు తెలంగాణ తెలుగుదేశం ఏర్పాట్లు చేస్తోంది. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మార్చి 29న తెలంగాణ టిడిపి బహిరంగ సభను నిర్వహించనుంది. సబా నిర్వహణకు పక్కా ఏర్పాట్లు కోసం 12 కమిటీలను నియామకం చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల పార్టీ ప్రతినిధులు పాల్గొనే ఈ సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పట్టుదలతో ఉన్నారు. ఇందులో భాగంగానే ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఏర్పాట్లను ఆదివారంనాడు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రావుల చంద్రశేఖర్‌రెడ్డి, అరవింద్ కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిస్తేజంగా ఉన్న పార్టీ కేడర్‌లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ద్వారా జోష్ నింపడంతో ఆయన ఇప్పటికే విజయవంతం అయ్యారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్ర విభజన తర్వాత మొదటిసారి ఏపీ పార్టీతో కలిసి సంయుక్తంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న క్రమంలో ఈసారి టిడిపి 41వ పార్టీ ఆవిర్భావ సభను టిడిపి జాతీయ నాయకత్వం కూడా అంతే ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నది. ఖమ్మం బహిరంగసభకు ధీటుగా అన్ని హంగులతో నిర్వహించి తెలంగాణలో టిడిపి సత్తా చాటాలని జ్ఞానేశ్వర్ యోచన చేస్తున్నారు.

### భారత సంతతి చిన్నారి మృతికి కారణమైన

## యువకుడికి అమెరికాలో 100 యేళ్ల జైలుశిక్ష

**వాషింగ్టన్, మార్చి 26:** భారత సంతతికి చెందిన ఐదేళ్ల చిన్నారి మరణానికి కారణమైన యువకుడికి 100 యేళ్ల జైలుశిక్ష పడింది. అమెరికాలోని లూసియానాలో 2021లో జరిగిన ఈ కేసులో న్యాయస్థానం ఇటీవల తీర్పు వెల్లడించింది. ఓ హోటల్ రూమ్‌లో ఆడుకుంటున్న చిన్నారి తలకు బుల్లెట్ గాయం తగలడం ఈ దుర్ఘటనకు కారణమైంది. భారత్‌కు చెందిన విమల్, స్నేహల్ పటేల్ దంపతులు లూసియానాలో ఓ హోటల్ నిర్వహిస్తున్నారు. వారికి మాయాపటేల్ అపే ఓ కూతురు ఉంది. ఓరోజు హోటల్ బయట పార్కింగ్‌లో చిన్న గొడవ జరిగింది. శ్రేవ్ పోర్టుకు చెందిన జోసెఫ్ లీ స్మిత్ అనే యువకుడు మరో వ్యక్తితో అక్కడ తగాదా పడ్డాడు. ఆ సమయంలో తన దగ్గరున్న తుపాకీతో ఎదుటి వ్యక్తి నుదుటిపై స్మిత్ దాడి చేశాడు. పొరపాటున ఆ తుపాకీ పేలింది. ఆ సమయంలో చిన్నారి మాయాపటేల్, మరో శిశువుతో కలిసి ఆ హోటల్ రూంలో ఆడుకుంటుండగా బుల్లెట్ వచ్చి తగిలింది. దాంతో, మాయను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. మూడురోజులపాటు ప్రాణాలతో పోరాడిన మాయ చివరకు 2021, మార్చి 23న కన్నుమూసింది. ఈ కేసును విచారించిన అక్కడి జిల్లా న్యాయస్థానం చిన్నారి మృతికి కారణమైన స్మిత్‌కు 60 యేళ్ల జైలుశిక్ష విధించింది. దాంతోపాటు విచారణను అడ్డుకున్నందుకు 20 యేళ్లు, నేరాలను పునరావృతం చేస్తున్నందుకు మరో 20 యేళ్లు..మొత్తమ్మీద 100 యేళ్ల జైలుశిక్ష విధించింది. శిక్షలో ఎలాంటి తగ్గింపునకు అవకాశం లేదని తీర్పులో పేర్కొంది.

## పిఆర్‌సి-2020 సిఫార్సులను తక్షణమే అమలు చేయకపోతే ఉద్యమం తప్పదు

### తెలంగాణ పెన్షనర్ల జెఎసి అల్టిమేటం

**హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త:** పిఆర్‌సి-2020 చేసిన కొన్ని సిఫార్సులను ఇంత కాలమైనా ప్రభుత్వ ఆర్డర్ల రూపంలో విడుదల కాకపోవడం శోచనీయమని తెలంగాణ పెన్షనర్ల జేఏసీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. జేఏసీ చైర్మన్ కె.లక్ష్మయ్య అధ్యక్షతన ఆదివారం జరిగిన కోర్ కమిటీ సమావేశంలో సభ్యులు నూతన వేతన సవరణ సంఘ నియామకానికి సమయం దగనగర పడుతున్నా ఇంకా తెలంగాణ వేసిన మొదటి పిఆర్‌సి సిఫార్సులు అమలుకు నోచుకోలేదని, ఈ ఆర్థిక సంవత్సరం అంట మార్చి చివరి వారంలోకి ప్రవేశించామని, ఇంకా ఎప్పుడు జీవోలు విడుదల చేస్తారని ప్రశ్నించారు. ఇదే విధంగా ప్రభుత్వ వ్యవహరిస్తే ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ముందుగా మార్చి 31 వరకు పిఆర్‌సి సిఫార్సులు అన్నీ జీవోలుగా విడుదల చేయాలని కోరుతూ ప్రభుత్వ ముఖ్యకార్యదర్శికి లేఖను సమర్పించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగయ పథకం(ఈహెచ్ఎస్) పటిష్టం చేసి అన్ని రకాల ఆసుపత్రులలో నగదురహిత చికిత్సను అందుబాటులోకి తీసుకురావాలని, అందుకు ఉద్యోగుల నుంచి 1శాతం మూలవేతనం నుంచి సేకరించాలని, పెన్షనర్లుగానీ, ఫ్యామిలీ పెన్షనర్ల కుటుంబంలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలకయ్యే ఖర్చును రూ.20వేల నుంచి రూ.50వేలకు పెంచాలని కోరితే పిఆర్‌సి రూ.30వేలు చేసిందని, వెంటనే జీవో విడుదల చేయాలని, 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉద్యోగుల స్వచ్ఛంద పదవీ విరమణకు సిద్ధపడితే పూర్తిస్థాయిలో పెన్షన్, పెన్షనరీ ప్రయోజనాలు పొందే అవకాశం ఉండాలని పిఆర్‌సిలో పొందుపరిచిన విధంగా జీవో విడుదల చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. పిఆర్‌సి-2020 గడువు 2023 జూన్30తో ముగుస్తోందని, దీంతో రెండవ వేతన సంఘ నియామకానికి సమయం వచ్చిందని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరింది. బకాయిపడిన మూడు డిఏ, డిఆర్‌లు వెంటనే ప్రకటించాలని, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను త్వరితగతిన ఆమోదించాలని, కరోనా సమయంలో ఆపిన డిఆర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేసింది.ఈ సమావేశంలో కోకన్వీనర్‌లు ఎం.సూర్యనారాయణ, పి.కృష్ణమూర్తి, ఏ.రాజేంద్రబాబు, ఎం.భరత్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ టి.సుభాకర్‌రావు, వైస్‌చైర్మన్ ఎస్.జ్ఞానేశ్వర్, కోశాధికారి బిఎన్‌వివి.కె.ప్రసాద్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎంవి.నరసింగరావు, సెక్రటరీ తులసీ సత్యనారాయణ, ఎస్ఎస్.రామారావు తదితరులు పాల్గొన్నారు.

వార్త

మనిషిలో పశువు అంతరించినపుడు దేవుడు కన్పిస్తాడు.

-స్వామి శివానంద

# పుతిన్ అరెస్టుపైనే ఫోకస్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌పై అంతర్జాతీయ క్రిమినల్‌నేరాల కోర్టు జారీచేసిన అరెస్టు వారెంటు ఇపుడుప్రపంచ దేశాల్లో చర్చకు నాందిపలికింది.గతవారంలోనే హేగ్‌లో ఉన్న అంతర్జాతీయకోర్టు ఈవారంట్లను జారీచేసింది. రష్యా తాము ఈ కోర్టును పరిగణనలోనికే తీసుకోవడం లేదని, ప్రపంచంలోని చాలాదేశాలు ఈకోర్టును తీర్పులను ఆమోదించడంలేదన్న వాదనను తెరపైకి తెచ్చింది. పైగా అమెరికా, చైనాతోసహా ప్రపంచంలోని అత్యధిక దేశాలు గుర్తించని అంతర్జాతీయ క్రిమినల్‌కోర్టుకు చట్టబద్ధతలేదన్న వాదనను తెరపైకితెచ్చింది.ఐసిసి వారంట్‌జారీతో ఏక్షణంలో అయినా పుతిన్‌ను ఎక్కడయినా అదుపులోకి తీసుకునే అవకాశంఉంది.మరోపక్క జర్మనీ ఐసిసి వారంట్‌కు మద్దతునిచ్చింది.తమ దేశంలో పుతిన్‌పర్యటించినపక్షంలో వెంటనే అదుపులోకి తీసుకుంటామని అంతర్జాతీయ కోర్టు అరెస్టువారంట్‌ను గౌరవిస్తామంటూ ప్రకటించింది. ఇదే తరహాలో అత్యధిక యూరోపియన్‌దేశాలు వ్లాదిమిర్‌పుతిన్ ఉక్రెయిన్‌పైచేస్తున్న దండయాత్రను అంగీకరించడంలేదు. అలాగే ఆంక్షలుకూడా ప్రకటించాయి. ప్రపంచంలోని అగ్రరాజ్యాలుగా చెపుతున్న అత్యధిక దేశాలన్నీ కూడా ఇపుడు ఉత్తరకొరియా తరహాలో రష్యాపై ఆంక్షలు విధించాయి. అయినా కూడా పుతిన్ వెనకడుగు వేయడంలేదు. ఉక్రెయిన్‌ను ఆసాంతం ధ్వంసంచేసి స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా దండయాత్రనుకొన సాగిస్తున్నారు. పూర్తిగా విధ్వంసానికి గురైన ఉక్రెయిన్‌ను ఆధునీకరించి యధాతథ స్థితికి తీసుకురావాలంటే 40 లక్షలకోట్ల డాలర్లు నిధులు అవసరమవుతాయని ఐఎంఎఫ్ వంటి సంస్థలు ప్రకటించాయి.ఇక ఈ వివాదాలు అలాఉంటే ఈ వారంలో జారీఅయిన అరెస్టు వారంట్ పైనే ఇపుడు ప్రపంచ దేశాలు జరగబోయే పరిణామాలను ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. ఉక్రెయిన్‌లోని చిన్నారులను రష్యా సైనిక దళాలు కిడ్నాప్‌చేసి తమస్థావరాలకు తరలించారని ఐసిసి కోర్టుకు రుజువులతో నివేదికలు అందాయని ఆ కోర్టు చెపుతోంది. దీనికితోడు ఐసిసి ప్రత్యేక ప్రాసిక్యూటర్ కూడా ఉక్రెయిన్‌లో పర్యటించి వాస్తవపరిస్థితులపై పరిశీలనచేసి నివేదికలను కోర్టుకు అందచేసారు. వీటి ఆధారంగాను, మానవహక్కుల కమిటీల నుంచి అందుతున్న నివేదికల ఆధారంగా కోర్టు ముందు అరెస్టు వారంటును జారీచేసింది.దీనిపై పుతిన్ పరంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోవడం వెనుక ఆయన తలబిరుసుతనమేనని స్పష్టం అవుతోంది. ఓపక్క ఉక్రెయిన్‌రష్యా యుద్ధం ముగింపుకోసం మధ్యవర్తిగా చైనా రంగంలోకి దిగింది. అధ్యక్షుడు జిన్‌పింగ్ మాస్కో పర్యటనలో పుతిన్‌తో ప్రత్యేక భేటీనిర్వహించి వెళ్లారు.మరోవైపునుంచి స్పెయిన్, మెక్సికో వంటి దేశాధినేతలను కూడా రంగంలోకి దించేందుకు చైనా తనవంతు ప్రయత్నాలు చేస్తోంది. ఇవన్నీ ఒకఎత్తయితే ఉక్రెయిన్‌పై క్షిపణి దాడులు, డ్రోన్ల దాడులతో ఆదేశప్రజలను రష్యాదళాలు ఊపిరి తీసుకోనివ్వడంలేదు.రాజధాని క్యీవ్‌నగరాన్ని స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా ముందుకువెళుతున్నా ఉక్రెయిన్‌దళాలు కూడా అందుకు తగినట్లుగానే పోరాటంచేస్తున్నాయి. అమెరికా, జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలనుంచి అందుతున్న నాటో ఆయుధ సాయం తో ఉక్రెయిన్‌కూడా రష్యాకు ధీటుగా బదులిస్తోంది. ఈ వాతావరణం ఇలా కొనసాగుతుంటే ఇపుడు అకస్మాత్తుగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై జారీ అయిన అరెస్టువారంట్ తెరపైకి వచ్చింది. ఇదే జరిగితే హేగ్‌పై తమ క్షిపణిదాడులు దూసుకుపోతాయని, అలాగే జర్మనీ ఛాన్సలర్ కార్యాలయం వైపునకు కూడా క్షిపణిదాడులు రావాలని ఆదేశాలు భావిస్తున్నాయంటూ రష్యాభద్రతా మండలిడిప్యూటీ ఛైర్మన్ దిమిత్రి మెద్వెదేవ్ హెచ్చరికలవంటి సందేశాలిచ్చారు.ఐసిసి జారీచేసిన అరెస్టు వారంట్‌తో ఏదేశమైనా తమ అధ్యక్షుడు పుతిన్‌ను అరెస్టుచేస్తే ఆదేశంపై యుద్ధం ప్రకటించడమే తరువాయి అని చెపుతూ రష్యా డిప్యూటీ ఒకవిధంగా నాటో, ఐరోపాదేశాల కూటమిలకు హెచ్చరికలు చేసినట్లుగానే భావించవచ్చు.ఈహెచ్చరికలు అటుంచితే ఈవారంట్ జారీ అయిన తర్వాతనే రష్యాఅధ్యక్షుడు పుతిన్ రష్యా సేనలు ధ్వంసంచేసిన ఉక్రెయిన్‌లోని మారియుపోల్ నగరాన్ని సందర్శించారు. పైగాస్వయంగా ఆయనే కారునడుపుకుంటూ నగర వీధులను పరిశీలించడం అంటే ఐసిసి వారంట్‌ను ఒకవిధంగా సవాల్ చేసినట్లే భావించాలి.పైగా ఈ దేశాలు పుతిన్‌ను అరెస్టుచేయాలని తహతహలాడుతున్నాయని, వారికల ఎప్పటికీ నెరవేరదని కూడా మెద్వెదేవ్ చెపుతూ ఒకవేళ అరెస్టు అనేభావిస్తే అది రష్యా సమాఖ్యపైయుద్ధం ప్రకటించినట్లేనని పరిగణిస్తామన్నారు. అంతేకాకుండా ఏదేశం అరెస్టుచేస్తే ఆదేశం వైపు రష్యా క్షిపణులు దూసుకుపోతాయని చెప్పడం,పైగా అణుయుద్ధానికి నాందిపలికినట్లవుతుందని చేస్తున్న హెచ్చరికలు చూస్తుంటే ఉక్రెయిన్‌రష్యా యుద్ధం మరోవినాశనానికి దారితీయనున్నట్లు తెలుస్తోంది.పైగా భద్రతామండలి డిప్యూటి అణుముప్పు తొలగిపోలేదని, పాశ్చాత్యదేశాలుఉక్రెయిన్‌కు ఆయుధాలు పంపిస్తున్నకొద్దీ ఈ అణుముప్పు మరింత బలపడుతున్నదని ఆయన చెప్పడాన్ని చూస్తే రష్యా తన రక్షణకోసం అవసరమైతే అణుయుద్ధానికైనా సిద్ధమేనని చెపుతున్నట్లుగా భావించాలి. రష్యాపతనం తర్వాత తమ సమాఖ్యపై ఈ పాశ్చాత్యదేశాలదే పెత్తనమని కలలుకన్నాయని వాటన్నింటినీ తమ అధ్యక్షుడు పుతిన్‌పటాపంచలు చేసారని రష్యా అధ్యక్షుడిని భుజానికెత్తుకున్నారు. ఇంతకీ ఈ అరెస్టు వారంట్‌తో రష్యాఅధ్యక్షుడు ఇపుడు ఏదేశానికెళ్లినా అరెస్టు అవుతారా, అదిసాధ్యమేనా అన్నది హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం నిర్ణయాలపై ఆధారపడిఉంది. ఉక్రెయిన్ పర్యటన తర్వాత పుతిన్ చైనాలో కూడా పర్యటించేందుకు సమాయత్తం అవుతున్నారు. ఈ క్రమంలో చైనాలోఐసిసివారంట్‌కు మద్దతులభిస్తుందా?లేక పుతిన్‌కు అండగా చైనానిలబడుతుందా అన్నది భవిష్యత్తు కాలమే నిర్ణయిస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

బాధ్యతలను గుర్తించి, వాటిని సంపూర్ణంగా నిర్వర్తించిన వారికే హక్కుల గురించి పోరాడే అధికారం ఉంటుంది.



మహాత్మాగాంధీ

ఉదయం రాబోయే మధ్యాహ్నాన్ని సూచించినట్లే, బాల్యం భావితరాన్ని సూచిస్తుంది.



జాన్ మిల్టన్

## ప్రజావాక్కు



### పరువు నష్టం, ప్రచార లాభం

పరువు నష్టంకేసులో రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష పడడం తాజా సంచలనం. 2019ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూమోడీజీని గుర్తుచేసేలా అన్యాపదేశంగా'దేశంలో దొంగల పేర్లు మోడీగా ఉంటాయి ఎందుకో' అంటూ ఓ చెత్త వ్యాఖ్య చేశారు. నీరవ్‌మోడీ, లలిత్‌మోడీ ఉదంతాల్ని ఎత్తిచూపుతూ ఆయన మాటలు నూటికినూరు శాతంతప్పు. అందుకుగానూ మోడీ ఇంటిపేరుగల ఒకా యన వేసిన పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు ఈ విధంగా తీర్పునిచ్చింది. అయితే ఆయన పార్లమెంట్ సభ్యుడు కనుక ఆయన సభ్యత్వంపై ప్రభావం ఉంటుంది.సుప్రీంకోర్టు తీర్పునునుసరించి ఎవరైనా చట్టసభలలోని సభ్యుడు రెండేళ్లజైలు శిక్షకు గురైతే వెనువెంటనే సదరు సభ్యత్వాన్ని కోల్పోతాడు. ఇంతకుముందు విండోపీరియడ్ ఉండేది. ఇప్పుడలాలేదు. వెంటనే అమల్లోకివస్తుంది. ఈలోగాపై కోర్టునుండి స్టే తెచ్చుకుంటే పర్వాలేదు. పై కోర్టు కిందికోర్టు తీర్పుపై అభ్యంతరం చెప్పకపోతే అనర్హత తప్పదు. ఈ తీర్పు ద్వారానేతల ప్రసంగాల శైలిలో కొంత సంస్కరణ వస్తే మేలు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఎస్టీహోదా ఎందుకు?

దేశంలో ఎక్కడలేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఆదివాసుల రాజ్యాంగహక్కుల చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసీల రాజ్యాంగ ఫలాలను అభివృద్ధి చెందిన గిరిజనయేతరుల కులాలకు దోచి పెడుతుంది. ఆర్టికల్ 342కి విరుద్ధంగా అధికార అహంకారంతో బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని నేడు అసెంబ్లీలో తీర్మానం చేయడం ఆదివాసీలకు తీరని లోటు. బిసిలో ఉన్న వారిని డైరెక్ట్‌గా ఎస్టీ హోదా ఇవ్వాలనిఎలా తీర్మానంచేస్తారు?ఒకవేళ ఇవ్వాల్సి వస్తే బిసి కులాలకు ఎస్సీ రిజర్వేషన్ ఇవ్వాలి కానీ ఎస్టీ రిజర్వేషన్ ఎలా ఇస్తారు?అంటే ఎస్సీలుఎస్టీల కంటే కొంచంచైతన్యం కలిగినవాళ్లు.వారి జోలికివెళ్తే ఆకమ్యూనిటీ ఎదురుదాడి చేస్తుంది.

-కుంజా శ్రీను, విజయవాడ

### సమాజంలో మార్పు రావాలి

వివిధ సాంస్కృతిక సంస్థలునిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చే సినిమా హీరోలని చూడటానికి ప్రేక్షకులు ఎగబడతారు.వారితో మాటకలపడానికి, సెల్ఫీలు దిగడానికి, ఆటోగ్రాఫులకోసం పరుగులుపెడతారు.కేంద్రమంత్రో, రాష్ట్రమంత్రో వచ్చినా ఇంతే. సమస్యలు చెప్పుకోవడానికి తమ పనులు చేయించుకోవడానికి వారి చుట్టూచేరుతారు. కానీ సన్మానగ్రహీతలను, ఐఏఎస్, ఐపిఎస్‌లను ఎవరూ పట్టించుకోరు.

-విరాగి, హైదరాబాద్

### కొరవడిన ప్రజాస్వామ్య స్ఫూర్తి!

రాష్ట్రమంత్రులు,పలువురు వైకాపానేతలుచంద్రబాబు అసెంబ్లీకి ఎందుకువచ్చారంటూ వెకిలివ్యాఖ్యలు చేస్తున్నారు. చంద్రబాబు సుదీర్ఘ రాజకీయ, పాలనానుభవం ఉన్న సీనియర్ నేత. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర కీలకం, అవశ్యం. ముఖ్యమంత్రి తనకు పాలన అనుభవం లేక భారీ పారితోషికాలు ఇచ్చి లెక్కకు మించి సలహాదారులను నియమించుకున్నారు. నిజంగా మెరుగైన పాలన ఇవ్వాలనుకుంటే చంద్రబాబు సలహాలు తీసుకుని, తనకు ఆమోదయోగ్యమైనవి పాటిస్తే ప్రజలకు ఎంతో మేలు జరిగేది. అంతమంది సలహాదారులను నియమించుకోవడంతో హైకోర్టు అక్షింతలు తప్పలేదు. ప్రజల్లో అభాసుపాలయ్యారు. ప్రతిపక్ష నేత అన్న కనీస గౌరవం లేకుండా ఆయనపై, ఆయన కుటుంబ సభ్యులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసి ఆయన సభకు రాకుండాఅడ్డుకున్నారు.ఇందువలన వారు సాధించిందేమిటో ఆత్మవిమర్శ చేసుకోవాలి.పాలకపక్షం వ్యవహారశైలి ప్రజలు ఛీ కొట్టే విధంగా ఉన్నాయని చెప్పకతప్పదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### గ్రేటర్ విశాఖకు అరుదైన గౌరవం

ప్రతిష్టాత్మక జి-20 సదస్సు నిర్వహించే అవకాశం విశాఖ మహానగరానికి దక్కడం అరుదైన గౌరవంగా భావించవచ్చు. జి-20 అధ్యక్ష దేశంగా బాధ్యతలు చేపట్టిన భారత్ యేడాదిపాటు దేశంలోని 56నగరాలు,పట్టణాల్లో వివిధఅంశాలకు సంబంధించి 200సదస్సులు నిర్వహించబోతోంది. ఈనేపథ్యంలో మార్చి 28 నుంచి మూడు రోజులపాటు విశాఖలో జరిగే జి-20 సదస్సులో ఆర్థిక, వ్యవసాయం, పర్యావరణం, విద్య, వైద్యం తదితర అంశాలపై 37 సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో 40 దేశాల నుంచి 200 మంది దాకా దేశ, విదేశీ ప్రతినిధులు పాల్గొననున్నారు.ఈదృష్ట్యా రాష్ట్రప్రభుత్వం కూడా కోట్లాది రూపాయల ఖర్చు చేసి నగరాన్ని సుందరీకరించింది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి,కలువాయి, నెల్లూరుజిల్లా

### యువతకు ఉపాధి కల్పించాలి

నేటి యువత చాలామంది ఎలాంటి ఉపాధిలేకుండా ఖాళీగానే ఉంటున్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం, డిగ్రీ లాంటి విద్య చదివి కూడా ఉపాధి లేకుండా ఉండటం విస్మయానికి గురిచేస్తుంది. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం చొరవ చూపాలి. యువత ప్రతిభను ఆధారం చేసుకొని వారికి తగు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపాలి.

-షేక్ అస్లాంషరీఫ్, శాంతినగర్


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మొండి బకాయిల్లో ఎవరివి ఎంత!

*బ్యాంకుల్లో పెరుగుతున్న బడా పారిశ్రామికవేత్తల, కార్పొరేట్ సంస్థల మొండికాయిలను గమనిస్తే రైతులు చెల్లించాల్సిన బకాయిలు నామమాత్రమే. రుణాల ఎగవేతను బడాపారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు ఉద్దేశపూ ర్వకంగా చేస్తుంటే, పంటలు కోల్పోయి అప్పులపాలైన రైతులు రుణాలు చెల్లించలేకపోవడంలో ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలి. బడా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లు చెల్లించాల్సిన లక్షలాది కోట్ల రూపాయలను బ్యాంకులు, ప్రభుత్వం వసూలు చేయగలిగితే, రైతాంగం చెల్లించాల్సిన రుణాలు రద్దు చేసినా బ్యాంకులకు ఎటువంటి సమస్య ఉండదు.*

**బొల్లిముంత సాంబశివరావు**

భారతదేశ వ్యవస్థలన్నీ బడా పెట్టుబడిదారులు, భూస్వాములు, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు కట్టుబడి పనిచేస్తున్నాయి. ఇది వాస్తవం కాదని చెప్పగల ధైర్యం ఎవరికీ లేదు. ఆ వ్యవస్థల్లో బ్యాంకింగ్ రంగం ఒకటి. భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులన్నీ బడా పరిశ్రమదారులకు, భూస్వాములకు, కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్లలో రుణాలు అందచేస్తున్నాయి. వ్యవసాయదారులైన రైతులకు మాత్రం నామమాత్రపు రుణాలు ఇచ్చేందుకు కూడా అనేక ఆంక్షలు, షరతులు పెడుతున్నాయి. వడ్డీ వసూళ్లలో కూడా బడా పారిశ్రామికవేత్తల, రైతుల మధ్య వ్యత్యాసం కొనసాగుతున్నది. రుణాల రికవరీలోనూ ఆ వ్యత్యాసం వివక్ష కొనసాగుతున్నది. గత పది సంవత్సరాలకుపైగా బ్యాంకుల్లో మొండిబకాయిలు పెరుగుతూ ఉన్నాయి. అందుకు కారణమైన బడా పారిశ్రామిక వేత్తలను, కార్పొరేట్లను వదలిపెట్టి ఆరుగాలం పొలంలో చెమట బిందువులు చిందించి దేశ ప్రజలకు అన్నం పెడుతున్న రైతాంగమే మొండి బకాయిలు పెరగడానికి కారణంగా కొందరు ప్రభుత్వ అనుకూల ఆర్థికవేత్తలు ప్రజలను నమ్మింపచేయ ప్రయత్నిస్తున్నారు. ఇది దుర్మార్గమైన, నీచాతినీచమైన ప్రచారం. మొండిబకాయిల్లో కార్పొరేట్ల, రైతుల రుణాలు పరిశీలిస్తే అనేక వాస్తవాలు బయటకు వస్తున్నాయి. ప్రభుత్వాల బడా పారిశ్రామికవేత్తల, కార్పొరేట్ల ప్రయోజనాలు కాపాడుతున్న తీరు వెల్లడవుతున్నది. బ్యాంకింగ్ రంగంలో అత్యంత కీలకమైన అంశం నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ) బ్యాంకులు జారీ చేసిన రుణాలకు సంబంధించిన ఒక వర్గీకరణ ఇలాపేర్కొంది. రుణాలు తీసుకున్నవారు డిఫాల్ట్ అవడం లేదా సమయానుకూలంగా చెల్లింపులు జరపడంలో విఫలమైతే అలాంటి వాటిని ఎన్‌పిఎలుగా బ్యాంకులు పరిగణిస్తాయి. అయితే ఈ చెల్లింపులు కొంత నిర్దిష్టకాలంపాటు జరగకపోతే, వాటిని నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్ (మొండి బకాయిలు)గా పేర్కొంటారు. అనేక విమర్శల నేపథ్యంలో మోడీ ప్రభుత్వం కూడా మొండి బకాయిల వివరాలు వెల్లడించక తప్పలేదు. ఒక ప్రశ్నకు సమాధానంగా గత ఐదు సంవత్సరాల కాలంలో బ్యాంకుల్లో మొండి బకాయిలు 10,09,511 కోట్లు ఉన్నట్లు దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 13.12.22న పార్లమెంటుకు తెలిపారు.ఈ మొండిబకాయిలన్నీ పెద్ద పారిశ్రామిక వేత్తల కార్పొరేట్ల కంపెనీలవే కావడం గమనించాల్సిన అంశం. ప్రభుత్వరంగ బ్యాంకులు ఎన్ని ఉన్నాయి,ఒక్కో బ్యాంకు వసూలు చేయని మొండి బకాయిలు ఎన్ని లక్షల కోట్లు, పారిశ్రామికవేత్తలు ఎగనామం పెట్టిన అప్పులు ఎన్ని ఉన్నాయి అంటూ యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రిజర్వుబ్యాంకుకు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేశారు. అందుకు స్టేట్ బ్యాంక్ 16.12.22న సమాధానం ఇస్తూ 1,71,953 కోట్ల మొండి బకాయిలు ఉన్నాయని, వాటిని వసూలు చేయలేకపోతున్నామని, వీటికితోడు పారిశ్రామికవేత్తలకు నాన్ పర్ఫామ్డ్అసెట్స్ (ఎన్పీఎ) కింద అప్పులు ఇచ్చిన లోన్లు 1,06,804 కోట్లుగా ఉందని ఇంకా తిరిగి రాలేదని ఆ బ్యాంకు పిఐవో తెలిపారు. ఒక్క బ్యాంకులోనే మొండిబకాయిలు ఇన్ని కోట్లు ఉంటే మొత్తం బ్యాంకుల మొండి బకాయిలు ఎన్ని లక్షల కోట్లు ఉంటాయో ఊహించవచ్చు. లక్షల కోట్ల మొండి బకాయిలు ఉన్న బడాపారిశ్రామికవేత్తల, కార్పొరేట్ల గురించి మాట్లాడకుండా బ్యాంకులు ఎదుర్కొంటున్న సమస్యలకు రైతుల మొండిబకాయిలు కారణమని అధికారులు చెప్పడం వాస్తవాలను మరుగుపర్చడమే. బ్యాంకుల లెక్కల ప్రకారం 2017 ఆర్థిక సంవత్సరంలో 11,400 కోట్ల రైతుల మొండిబకాయిలు ఉన్నాయని అవిప్పుడు 60వేల కోట్లకు చేరుకున్నాయని బ్యాంకు



అధికారులు లెక్కలు చెబుతున్నారు. అందుకు కారణం కూడా అధికారులే చెప్పారు. అతివృష్టి, అనావృష్టి వలన పంటలు నష్టపోయారని, అంతేకాకుండా పంట ఖర్చులు పెరిగాయని దాని ఫలితంగా వ్యవసాయరంగంలో మొండిబకాయిలు పెరుగుదలకు కారణమన్న వాస్తవాన్ని బ్యాంకులు తెలియచేశాయి. ఈ పెరిగిన మొండిబకాయిల్లో కూడా చిన్న,సన్నకారు రైతులు చాలా తక్కువ. వ్యవసాయ రుణాల పేరుతో భూస్వాములు, కోల్డ్‌స్టోరేజీ యాజమానులు, సంపన్న వర్గాల రుణాలే మొండిబాకీలుగా 90 శాతం పైగా ఉన్నాయి. రైతులు ఎప్పుడు తీసుకున్నా అప్పు ఎగ్గొట్టే ఆలోచన చేయరు. తలతాకట్టుపెట్టి అయినా అప్పు తీరుస్తారు.పంటలు నష్టపోయి, అప్పుల పాలైన రైతులు ఆత్మహత్యలే పరిష్కారమని భావిస్తున్న పరిస్థితుల్లో, బ్యాంకుల అప్పులు కట్టడం ఆలస్యం అయితే వారిని ఎగవేతదారులుగా ముద్రవేయడం నీచమైనదే కాక, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే.అహ్మదాబాద్‌లో జరిగిన 173వ ఎస్ఎల్‌బిసి (రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ)లో సమర్పించిన తాజా నివేదిక ప్రకారం వ్యవసాయరంగాల్లో నిరర్థక ఆస్తులు 2021లో 5,696 కోట్లు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 6,572 కోట్లుగా ఉన్నాయి. రుణాల చెల్లింపులో కార్పొరేట్లతో పోలిస్తే రైతులు చాలా మెరుగ్గాఉన్నారని పేర్కొంది. ఉద్దేశపూర్వకంగా రుణాలు ఎగ్గొడుతున్న 1,913మంది కార్పొరేట్ వ్యాపారుల వద్ద పేరుకుపోయిన మొండి బకాయిలు కొన్నికోట్లు. ఈ కార్పొరేట్ల పేరు కూడా చెప్పరు. అప్పులపాలై రుణాలు చెల్లించలేకపోయిన రైతులకు మాత్రం అరెస్టు వారెంట్లు జారీ చేస్తున్నారు. అలా పంజాబ్‌లో రెండువేల మంది రైతులపై అరెస్టు వారెంట్లు జారీ చేశారు. పంజాబ్‌లోని 71వేల మంది రైతుల మొత్తం బకాయిలు 3,200 కోట్లు మాత్రమే.బకాయిలు చెల్లించని రైతుల ఇళ్లముందు ధర్నాలు చేస్తున్న బ్యాంకు అధికారులు, కార్పొరేట్ సంస్థలముందు ఎందుకు చేయడం లేదు. గుజరాత్‌లో ఒక రైతు 31పైసలు చెల్లించలేదని ఎస్‌బిఐ నో డ్యూ సర్టిఫికెట్ ఇవ్వలేదు. ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులు కార్పొరేట్ సంస్థలకు మాత్రం ఎవరికీ తెలియకుండా 2020-21 ఆర్థికసంవత్సరంలో 2.02లక్షల కోట్ల మేరకు వారు చెల్లించాల్సిన బకాయిలను రద్దుచేశాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలోని ఆరు నెలల్లో వరుసగా బ్యాంకులు 46,382 కోట్ల 39వేల కోట్ల మొండిబకాయిలు రద్దు చేశాయి. రెండు సెక్షన్ల బ్యాంకు రుణాల ఎగవేతకు రెండు రకాల నిబంధనలు ఉన్నాయి. భారతీయ రిజర్వుబ్యాంకు చట్టం 1934 సెక్షన్ 45ఇఉపయోగించి కార్పొరేట్ డిఫాల్టర్ల గుర్తింపును బహిర్గతం చేయడానికి బ్యాంకింగ్ రెగ్యులేటర్ తిరస్కరిస్తుంది. దీనికి గోప్యత కారణం అంటున్నారు. న్యాయస్థానాలు ఆదేశించడంతో కొంతమంది పేర్లు బయట పెట్టారు. వారిలో వేలకోట్ల రూపాయలు ఎగ్గొట్టి విదేశాలకుపారిపోయిన విజయ్ మాల్యా, నీరవ్‌మోడీ లాంటివారు ఉన్నారు. కార్పొరేట్ సంస్థల బకాయిల్లో బ్యాంకులు పది శాతం కూడా వసూలు చేయలేదని పలుఆర్‌బిఐ ఆధారిత నివేదికలు తెలుపుతున్నాయి.బ్యాంకుల మరొక పాలసీ నిర్ణయం స్పష్టమైన వివక్షతను ఎత్తిచూపుతున్నది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, రైతుల పంటలను మద్దతు ధరలకు కొనుగోలు చేసిన తర్వాత చెల్లించాల్సిన డబ్బులో కిసాన్ క్రెడిట్ కార్డు కింద ఇచ్చిన రుణాన్ని మినహాయించి చెల్లిస్తున్నారు. ఇది రైతును తొక్కిపడవేయడమే. కాని పరిశ్రమాధిపతులకు తాజాగా రుణాలు మంజూరు చేసేటప్పుడు, వారి నిరర్థక రుణాల మొత్తాన్ని బ్యాంకులు ఎందుకు తీసుకోవడం లేదు. ఇది వివక్ష కాదా! నిరర్ధక రుణాలను రికవరీ చేసే ఒక సాధనమైన ఐబిసి ప్రొసీడింగ్స్ ప్రకారం పరిశ్రమాధిపతులు సగటున 65 నుండి 95 శాతం నిరర్థక ఆస్తులు కలిగి ఉన్నాయి. అయినా అవి బ్యాంకుల నుంచి రుణాలు పొందుతున్నాయి. అదే విధంగా రైతులకు తిరిగి రుణాలు ఇచ్చి రైతుల సేద్యానికి ఎందుకు తోడ్పటం లేదు. రైతుల ఎడల వివక్ష ఎందుకు చూపుతున్నారు. బ్యాంకుల్లో పెరుగుతున్న బడా పారిశ్రామికవేత్తల, కార్పొరేట్ సంస్థల మొండికాయిలను గమనిస్తే రైతులు చెల్లించాల్సిన బకాయిలు నామమాత్రమే.రుణాల ఎగవేతను బడాపారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు ఉద్దేశపూర్వకంగా చేస్తుంటే, పంటలు కోల్పోయి అప్పులపాలైన రైతులు రుణాలు చెల్లించలేకపోవడంలో ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలి. బడా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లు చెల్లించాల్సిన లక్షలాది కోట్ల రూపాయలను బ్యాంకులు, ప్రభుత్వం వసూలు చేయగలిగితే, రైతాంగం చెల్లించాల్సిన రుణాలు రద్దు చేసినా బ్యాంకులకు ఎటువంటి సమస్య ఉండదు. ●

# టిఎస్‌పిఎస్‌సి తీరు మారదా?

**డాక్టర్ తిరునావారి శేషు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రభుత్వం భర్తీ చేసిన ప్రభుత్వ ఉద్యోగాల పట్ల కొత్త ఉద్యోగాల కల్పన పట్ల నిరుద్యోగులు, యువత, విద్యార్థులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారనేది రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో కొత్త జిల్లాల ఏర్పాటు ద్వారా కొత్త ఉద్యోగాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. ప్రభుత్వంపైన వివిధ సందర్భాలలో పార్టీల నుండి సంఘాల నుండి వస్తున్న ఒత్తిడి మేరకు 11వేల కాంట్రాక్టు ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతోపాటు ఒకేసారి నోటిఫికేషన్స్ ద్వారా 80వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటన చేయడంతో లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతూ ప్రభుత్వం నిర్వహించే పరీక్షలకు హాజరవుతున్న తరుణంలో టిఎస్‌పిఎస్‌పి నిర్వహించిన వివిధ పరీక్షా పత్రాల లీకేజీ ఆరోపణలు రావడం, నిర్వహించిన కొన్ని పరీక్షలను రద్దు చేయడంతో రాష్ట్రంలోని నిరుద్యోగులు తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చేసే ప్రధాన రిక్రూట్మెంట్ ఏజెన్సీ అయిన టిఎస్‌పిఎస్‌సి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన దగ్గర నుండి 155 నోటిఫికేషన్స్ విడుదల చేసి 90 పరీక్షలు నిర్వహించి 35వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెబుతుంది. కానీ పరీక్షల నిర్వహణలో అవకతవకలు ప్రశ్నపత్రాలలో తప్పులు, ప్రశ్నపత్రాల రూపకల్పనలో ప్రమాణాలు పాటించకపోవడం ప్రశ్నపత్రాల లీకేజీ కోర్టుల జోక్యంతో నియామకాలలో తీవ్రజాప్యం అవినీతి,ఆరోపణలతో టిఎస్‌పిఎస్‌సి తన విశ్వసనీయతను దెబ్బతీసుకుంది.సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఎపిపిఎస్సీ పై ఎలాంటి ఆరోపణలు వచ్చాయో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన అనేక రకాలైన పరీక్షలపై కూడా అవే అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. పస్తుతం టిఎస్పిఎస్సి ఇచ్చిన గ్రూప్ నోటిఫికేషన్ ప్రకారంగా 11వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేయాలి. కానీ 503 ఉద్యోగాలకు నిర్వహించిన గ్రూప్-1 ప్రశ్నపత్రం లీక్ అవడంతో ఆ పరీక్షను రద్దుచేసిన టిఎస్‌పిఎస్‌సి మిగతా పరీక్షలను ఎలా సమర్థవంతంగా నిర్వహించగలుగుతుంది అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గ్రూప్ పరీక్షే కాదు అసిస్టెంట్ ఇంజినీరింగ్ ఎగ్జామ్స్ సింగరేణి జూనియర్ లైన్‌మెన్ వైద్యశాఖలలో నిర్వహించిన పరీక్షల నిర్వహణపై కూడా అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. 2011లో గ్రూప్-1 పరీక్ష జరిగితే ఆ పరీక్షపై ఆరోపణలు వచ్చిన దరిమెల అదే నోటిఫికేషన్‌తో మళ్లీ 2016లో గ్రూప్‌వన్‌పరీక్ష నిర్వహించి 2017లో ఫలితాలు ప్రకటించి పోస్టింగులు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినతర్వాత నిర్వహించిన ఒకేఒక్క గ్రూప్‌వన్ ఎగ్జామ్ పేపర్ కూడా లీక్ కావడం రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ డొల్లతనాన్ని బయటపెడుతుంది.1926లో ఏర్పాటు అయిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేంద్ర సర్వీసులకు ఉద్యోగులను ఎంపిక చేస్తుంది.కానీ యూపిఎస్‌సి పరీక్షల నిర్వహణపై గాని ఉద్యోగాల ఎంపిక ప్రక్రియపై కానీ ఇంటర్వ్యూలు నిర్వహించే విధానంపై గాని ఇప్పటివరకు ఎలాంటి ఆరోపణలు రాలేదు. అవినీతి ఆరోపణలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా పరీక్షలు ఉద్యోగాలు ఎంపిక చేస్తున్న యుపిఎస్సీ తరహాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎందుకు పరీక్షలు నిర్వహించలేకపోతున్నాయి అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక్క తెలంగాణలోనే కాదు వివిధ రాష్ట్రాలలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లపై అవినీతి ఆరోపణలు ఒక ప్రహసనంగా మారిపోయినాయి. ●

# ఎమ్మెల్సీల తీర్పు అధికార పార్టీకి గుణపాఠం!

**చిమ్మె.జాన్ బర్నబాస్**

మార్చి 13న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి (ఎమ్మెల్సీ) ఎన్నికలు జరిగాయి. అందులో నాలుగు స్థానిక సంస్థల నుంచి, రెండు ఉపాధ్యాయ నియోజకవర్గం, మూడు గ్రాడ్యుయేషన్ నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహించారు. స్థానిక సంస్థల నియోజకవర్గాల నుంచీ అందరూ అధికార వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు గెలిచారు.రెండు ఉపాధ్యాయనియోజకవర్గాల నుంచీ ఎన్నికైన వారు కూడా అధికార పార్టీ బలపరచిన వారే కావడం కొంత ఆందోళన కలిగించే విషయం.అయితే రాష్ట్రంలో 9 జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి చెందిన ముగ్గురుఅభ్యర్థులు ప్రతిపక్షపార్టీ అయిన తెలుగుదేశంపార్టీకి చెందిన అభ్యర్థులు గెలుపొందడం, నిరుద్యోగయువత, పట్టభద్రులు ఈ రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఎంత వ్యతిరేకంగా ఉన్నారనే దానికి అద్దంపడుతుంది. పూర్వం ఎమ్మెల్సీ ఎన్నికలలో రాజకీయ పార్టీల జోక్యం ఎక్కువగా ఉండేదికాదు. అయితేఈసారి ఉపాధ్యాయ నియోజకవర్గాలలోనూ, గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలలోనూ ఓటర్లుగా నమోదు మొదలు ఎన్నికలలో పోటీకి అభ్యర్థుల ఎంపిక, పోలింగ్, నిర్వహణ అన్నీ కూడా అధికార పార్టీ వారు తమ చెప్పుచేతల్లోకి తీసుకొన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు,మోడల్ కోడ్ ఆఫ్‌కండక్ట్ అన్నీ గాలికొదిలేసి, ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నత పదవుల్లో ఉన్నవారు సైతం ఎన్నికల ప్రచారం బహిరంగంగానే నిర్వహించారు. డిఇఒలు, ఆర్‌జెడిలు ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి అధికార పార్టీ బలపరిచే అభ్యర్థికి ఓట్లు వేయవలసిందిగా అభ్యర్థించారు. అంతేకాకుండా తాయిలాలు, డబ్బు, బహుమతులు బహిరంగంగానే పంచారు. దీనిపై ఎన్నికల సంఘం కూడా ఫిర్యాదు చేసినప్పటికినీ కొన్ని చోట్ల స్పందించారు. మరికొన్ని చోట్ల చూసీచూడనట్లు వ్యవహరించారు. అన్నింటికన్నా మిన్న ఉపాధ్యాయులు సైతం ఈసారి ధన ప్రలోభాలకు లొంగినట్లు వచ్చిన ఫలితాలను బట్టి తెలుస్తున్నది. అంతేగాక అధికార పార్టీ తరఫున గెలిచిన ఉపాధ్యాయ ప్రతినిధులు ఇరువురూ కూడా ప్రైవేట్ విద్యాసంస్థలు నడుపుతున్న ప్రతినిధులే. అంతేకాకుండా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వారినీ, కొంత మందిని నిరుద్యోగులనూ, విద్యార్థులనూ కూడా ఓటర్లుగా నమోదు చేయించారు. ఏదో ఒక పాఠశాలలో పాఠాలు చెబుతున్నట్లు సర్టిఫికెట్లను సృష్టించుకొని, డిఇఒలతో సంతకాలు చేయించి ఓటర్లుగా నమోదు చేయించారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో దాదాపు 20వేల దొంగ ఓట్లు నమోదయినట్లు పోటీలో ఉన్న ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు గుర్తించి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయగా అందులో కొన్నింటిని తొలగించారు. అధికార పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఇంతగా చొరబడి అక్రమాలకు పాల్పడినట్లు గతంలో ఎన్నడూ జరగలేదు. పోలింగ్ సమయంలో అధికారులను సైతం బెదిరించి, వివిధ పార్టీలఏజెంట్లను చివర్లో పోలింగ్ సమయంముగించే సమయంలో బయటకు పంపించాలని పోలీసుల ద్వారా బెదిరించారు. అయినప్పటికినీ అభ్యర్థులు చాలా చోట్ల అధికార పార్టీ అవినీతి, అక్రమాలను ఎదుర్కొని, ప్రాణాలకు తెగించి పోరాడారు. తిరుపతి నగరంలో కూరగాయలు అమ్మే నిరక్షరాస్య మహిళలతో ఓట్లు వేయించుకోవడానికి ప్రయత్నించి మీడియాకు బహిరంగంగా దొరికిపోయారు.ఇలాంటి సంఘటనలు కోకొల్లలు.అన్నింటికీ మించి చాలా చోట్ల పోలీసులు అధికార పార్టీ వారికి వత్తాసు పలుకుతూ ఇండిపెండెంట్ అభ్యర్థులను ఇబ్బందులకు గురి చేశారు.ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి అభ్యర్థితోపాటు, చీఫ్ ఎన్నికల ఏజెంట్ సౌకర్యంఉన్న ఇరువుర్యక్తులను పోలింగ్ బూత్‌లలోకి వెళ్లి పోలింగ్ సరళిని పరిశీలించే హక్కు ఉన్న వారిని, పోలింగ్ స్టేషన్లలోనికి వెళ్లకుండా బయటనే నిలిపివేశారు. చాలా చోట్ల పోలింగ్ బూత్‌లో కూర్చున్న పిడిఎఫ్, ప్రతిపక్షపార్టీ ఏజెంట్లు అధికార పార్టీ ఏజెంట్లతో ఘర్షణకు దిగాల్సి వచ్చింది. అక్రమ ఓట్లను అడ్డుకోవడం పెద్ద సమస్యగా మారింది.ఒక్కొక్క గ్రాడ్యుయేట్ నియోజకవర్గం మూడు జిల్లాల ఓటర్లను కలిగి యుండడం చేత ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికల మాదిరి ప్రజలపై ప్రభావితం అయ్యాయి. వాస్తవానికి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం, రెండు ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో పిడిఎఫ్ అభ్యర్థులు గెలువవలసి ఉండింది. అయితే ఉపాధ్యాయ సంఘాలలో చీలకల వల్ల ఓట్లు చీలిపోయిఅధికారపార్టీ అభ్యర్థులే గెలిచే పరిస్థితి ఏర్పడింది. దీనికి గెలిచిన అభ్యర్థుల అనైతిక చర్యల కన్నా, ప్రజలతో నిరంతరం మమేకమైన కమ్యూనిస్ట్‌పార్టీల అనుబంధం ఉన్న ఉపాధ్యాయ సంఘాల అనైక్యత ప్రధాన కారణం. ఉదాహరణకు ఇప్పుడు గెలిచిన తెలుగుదేశంపార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులంతా ద్వితీయ ప్రాధాన్యత ఓటుతో గెలిచినవారే. అనగాప్రధాన రాజకీయ పార్టీ అయిన వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికివచ్చిన ఓట్లు మినహాయించి మిగతా ప్రతిపక్ష పార్టీల ద్వితీయ ప్రాధాన్యత ఓట్లు లెక్కించితే గెలువగలిగింది తెలుగుదేశం పార్టీ. అంతే తప్ప సొంత బలం మాత్రంకాదు. కానీ వాస్తవానికి ప్రాంతీయ ప్రాధాన్యతా ఓట్లు కూడా సరిగా వేయబడలేదు. తెలుగుదేశం పిడిఎఫ్ అభ్యర్థులు ఒక అవగాహనకు వచ్చినప్పటికీ ఇరువురు కూడా ద్వితీయ ప్రాధాన్యతా ఓటు సరిగా పంచుకోలేదు. ఉత్తరాంధ్రలో బిజెపి అభ్యర్థికి వచ్చిన ఓట్లు, చెల్లని ఓట్ల కన్నా చాలా తక్కువగా ఉన్నవి. బిజెపి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసిన వారు, ద్వితీయ ప్రాధాన్యతా ఓటు వచ్చేసరికి మూడు విధాలుగా విభజించబడింది. బిజెపి అభ్యర్థులు ఉన్న చోట ద్వితీయ ప్రాధాన్యతా ఓటు 30 శాతం అధికార పార్టీ అభ్యర్థులకే వేశారు. పిడిఎఫ్ అభ్యర్థుల ద్వితీయ ప్రాధాన్యతా ఓటు కూడా కొంత అధికార పార్టీకి బదలీ అయింది. ఇప్పుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలలో గెలిచిన అభ్యర్థులంతా గతంలో పెద్దగా ప్రజ లకు పరిచయం లేనివారు.ఒక స్థానంలో గెలిచిన అభ్యర్థిభూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి సొంత ప్రాంతమైన పులివెందులకు చెందిన వారు కావడం చేత గెలిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముఖ్యమంత్రిపై గెలిచినట్లుగా ఉంది.కర్నూలు,కడప,అనంతపురం మూడు జిల్లాల్లో రెండు స్థానాలు ఉరవకొండ హిందూపురం మినహా అన్నీ అధికార వైకాపా ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలే కావడం చేత ఈ ఎమ్మెల్సీ స్థానం సునాయాసంగా గెలువవచ్చనే అభిప్రాయంతో అధికార వైకాపా ఉండింది.అంతేకాకుండా అధికార దుర్వినియోగం, ధనబలం, ప్రలోభాలు,పోలీసులచేత ప్రతిపక్ష,పిడిఎఫ్ అభ్యర్థులను బెదిరించడం, వారి ఏజెంట్లను అక్రమంగా నిర్బంధించడం వంటి అనేక అక్రమాలకు పాల్పడినప్పటికినీ ప్రతి పక్ష టిడిపి అభ్యర్థి గెలుపొందడం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకత ఉన్నట్లే స్పష్టమవుతున్నది. చివరకు 755 ఓట్ల తేడాతో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలిచినప్పటికీ డిక్లరేషన్ సర్టిఫికేట్ ఇవ్వకుండా రిటర్నింగ్ ఆఫీసర్ అయిన అనంతపురం కలెక్టర్‌ను బెదిరించి దాదాపు 12 గంటలపాటు ధృవీకరణ పత్రం ఇవ్వకుండాచేశారు. కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయగా అప్పుడు మరుసటి రోజు ఉదయం పదిగంటల సమయంలో ధృవీకరణ పత్రం రాంగోపాల్‌రెడ్డికి అందచేశారు.ఇక్కడ ఓడిపోయిన వైకాపా అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డి తండ్రి ప్రస్తుత ఎమ్మెల్సీ ఇదే గ్రాడ్యు యేట్ నియోజకవర్గం నుంచి ప్రస్తుతం ప్రాతినిధ్యంవహిస్తున్నారు. వారసత్వంగా తండ్రి తర్వాత కుమారుడు ఎమ్మెల్సీకావాలని భావించారు. అయితే ఇక్కడ పట్టభద్రులు తిరస్కరించారు.ఈమూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలలో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులు గెలుపొందడం, కేవలం అధికార వైకాపా మీద వ్యతిరేకతనే కాకుండా అధికారపార్టీని రాబోయే ఎన్నికలలో ఎలా ఓడించాలో కూడా ప్రజలు తీర్పునిచ్చారు.●

(రచయిత: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది)

# సూరత్ కోర్టులో రాహుల్ లాయర్ ఎవరు?

**న్యూఢిల్లీ, మార్చి 26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు అంశం ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. మోదీ అనే ఇంటిపేరు పై ఆయన చేసిన వ్యాఖ్యల కారణంగా నమోదైన పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు జైలుశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ కేసును నాలుగేళ్లుగా రాహుల్ తరఫున వాదించిన లాయర్ ఎవరు? అనే అంశం ఇప్పుడు



ఆసక్తికరంగా మారింది. సూరత్ కోర్టులో రాహుల్ తరఫున వాదించిన లాయర్ పేరు కిరిట్ పాన్‌వాలా. ఆ నగరంలో పేరుపొందిన క్రిమినల్ లాయర్లలో ఆయన కూడా ఒకరు. ఆయన వాదించిన కేసుల్లో విజయం సాధించినవే ఎక్కువ. 1953లో జన్మించిన పాన్‌వాలా 1976లో ఎల్ఎల్‌బీ పూర్తి చేసి 1978 నాటికి న్యాయవిద్యలో మాస్టర్స్ చేశారు. దాదాపు 45 సంవత్సరాలకు పైగా ఆయన న్యాయవాద వృత్తిలో ఉండి 1600 కేసులను వాదించారు. అంతేకాదు పాన్‌వాలా సూరత్‌లోని నవయుగ్ కామర్స్ కళాశాల, నవయుగ్ న్యాయవిద్య కళాశాల, వీటి చౌక్సీ లా కాలేజీలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ఆయన సత్యమేవ జయతే అనే పుస్తకం కూడా రాశారు. అంతేకాదు నర్మదా తారా వాహీ జాతా పాసే' చిత్రాన్ని నిర్మించారు. దీనికి చాలా అవార్డులు వచ్చాయి. 2019 మార్చి 5వ తేదీన రాహుల్‌పై బిజెపి నేత పూర్ణేష్ మోదీ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. నాటి నుంచి ఆ కేసులో తీర్పు వచ్చే వరకు కిరీట్ పాన్‌వాలానే రాహుల్ తరఫున వాదనలు వినిపించారు. ఈ కేసుకు సంబంధించి రాహుల్ మూడు సార్లు కోర్టుకు హాజరయ్యారు. 2021 అక్టోబర్‌లో చివరిసారిగా తాను నిర్దోషినని వాంగ్మూలం ఇచ్చారు. మరోవైపు ప్రతివాదులు రాహుల్ వివాదాస్పద ప్రసంగం కాపీని సిడి, పెన్‌డ్రైవ్ రూపంలో న్యాయస్థానానికి సమర్పించి రాహుల్ మోదీ అనే ఇంటిపేరును కించపరిచినట్లు ఆరోపించారు. ఈ కేసులో రాహుల్‌ను దోషిగా తేల్చి న్యాయస్థానం శిక్షను విధించింది.

# రన్‌వే చివర కూలిపోయిన కోస్ట్‌గార్డ్ ట్రైనీ హెలికాప్టర్

**కోచి, మార్చి 26:** కోస్ట్‌గార్డ్‌కు చెందిన హెలికాప్టర్ ఒకటి రన్‌వేపైనే కుప్ప కూలింది. నెడుంబస్సేరిలోని కోచి ఎయిర్‌పోర్టు సమీపంలోనే శిక్షణ హెలికాప్టర్ కూలిపోయినట్లు అధికారులు గుర్తించి హుటాహుటిన అక్కడకు వెళ్లారు. తేలికపాటి అధునిక హెలికాప్టర్ ధృవ్ ముగ్గురు ట్రైనీ పైలట్‌లను తీసుకువెళుతూ రన్‌వే చివరి ప్రాంతంలో కూలిపోయిందని ప్రాథమిక సమాచారం. ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరు పైలట్లు ఎలాంటి గాయాలు లేకుండా తప్పించుకోగలిగారు. మధ్యాహ్నం 12.24 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని దీనితో కార్యకలాపాలను రెండు గంటలపాటు నిలిపివేశారు. రన్‌వే నుంచి కూలిన హెలికాప్టర్‌ను తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. విమానాల కోసం రన్‌వేను తిరిగి ప్రారంభించే ముందు సమగ్ర తనిఖీ చేయాల్సి ఉందని ఎయిర్‌పోర్టు అధికారులు చెప్పారు. ముగ్గురు పైలట్లలో ఒకరికి వేలు విరిగినట్లు తెలుస్తోంది. వెంటనే సమీపం లోని ఎయిర్‌పోర్ట్ ఆసుపత్రికి తరలించారు. ఎయిర్‌పోర్టు మిగిలిన ఇద్దరికీ ఎలాంటి గాయా లు కాలేదు. కాగా హెలికాప్టర్ ప్రమాదంలో



ఎలాంటి మంటలు కూడా రాలేదని కోస్ట్ గార్డ్ ప్రకటించింది. రెండు గంటల తర్వాత మళ్లీ మామూలుగా కార్యకలాపాలన్నీ ప్రారంభం అవుతాయని వివరించారు.



# భోజ్‌పురి నటి ఆకాంక్ష ఆత్మహత్య

**వారణాసి, మార్చి 26:** భోజ్‌పురి భాషలో పలు యాడ్‌లకు మోడల్‌గాను నటించి తర్వాత నటిగా పలు చిత్రాల్లో నటించిన ఆకాంక్ష దూబే వారణాసిలోని ఒక హోటల్‌లో మృతిచెంది ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. 25 ఏళ్ల ఈ నటి ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమికంగా పోలీసులు గుర్తించారు. ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం తరలించామని తెలిపారు. నివేదిక అందిన తర్వాత మరింత సమగ్ర సమాచారం తెలుస్తుందని, ఆమె మరణానికి మూలకారణం తెలుస్తుందని సీనియర్‌పోలీస్ అధికారి తెలిపారు. హోటల్ గదిలో వేలాడుతూ కనిపించిందని దీనితో హోటల్ సిబ్బందిపోలీసులకు సమాచారం అందించారు. భోజ్‌పురి సినిమా, మ్యూజిక్ ఆల్బమ్స్, అనేక చిత్రాల్లో నటించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆకాంక్షకు మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమె రూపొందించిన వీడియోలు కూడా మంచి ప్రాముఖ్యం పొందాయి.

# ప్రపంచదేశాల్లో 68.33 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.26 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 26:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. వివిధరకాల వేరియంట్లతో ప్రజలు మరింతగా భయపడుతున్నారు. వీటికితోడు ఇన్‌ఫ్లుయెంజా కేసులు కూడా భారీగా నమోదవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 68.33 కోట్లమందికి వైరస్‌సోకి 68.26 లక్షలమందిచనిపోయారు. మరో 40,090 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.62కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమందివరకు ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.76 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.28 లక్షలమందిచనిపోయారు. మరో 6444 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.80 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.55 కోట్లకుపైగా కేసులుంటే వాటిలో 16.20 లక్షల మరణాలు నమోదయ్యాయి. మరో 7314 కేసులపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 12.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 28.77లక్షలమందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. ఆసియా దేశాల్లో మొత్తం 21.51 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 15.40 లక్షలమరణాలునంభవించాయి. మరో 15,549 కేసుల్లో పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.97 కోట్లకుపైగానమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.82 కోట్లకుపైగా కేసులుంటే వాటిలో 13.52 లక్షల మరణాలు నమోదయ్యాయి. మరో 10,172 కేసులు ఆసుపత్రుల్లో విషమపరిస్థితుల్లో ఉన్నట్లు తేలింది. రికవరీలు 6.63కోట్లకుపైగా ఉంటే మరో 5,22,617 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కేసులునమోదుకాగా వారిలో 2,58,645 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,69,781మందిపరిస్థితి విషమంగా ఉంది.

# బిఎంసి ఎన్నికల్లో థాకరేను చిక్కుల్లోకి నెట్టాలని బిజెపి

## బిఎంసి కాగ్ నివేదికను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి ఫడ్నవిస్


**ముంబయి: మార్చి 26:** బృహన్‌ముంబయి ఎన్నికలు సమీపిస్తుండటంతో శివసేన థాకరే వర్గాన్ని ఇరుకునపెట్టేందుకు మహారాష్ట్ర మున్సిపాలిటీ కార్పొరేషన్‌కు అసెంబ్లీలోపెట్టారు. బిఎంసిలో తొమ్మిది విభాగాలు 12,023 కోట్ల రూపాయలపనులకు సంబంధించిన టెండర్లలో అవకతవకలు జరిగాయన్న నివేదికను ఇప్పుడు అసెంబ్లీలో డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ ప్రవేశపెట్టారు. ఆర్థికమంత్రి కూడా అయిన ఫడ్నవిస్ కాగ్‌నివేదిక కేవలం ట్రైలర్‌మాత్రమేనని, ఈ నివేదికల్లోని అంశాలనుచూస్తే అవినీతి భారీ ఎత్తున



కొనసాగిందని తెలుస్తున్నట్లు పేర్కొన్నారు. బిఎంసిలో స్వార్థపూరిత ఉద్దేశ్యంతోనే వీటిని కొనసాగించారన్నారు. కరోనాకు ముందున్న వర్ష ఆర్థిక, ప్రాజెక్టులలో కాగ్ ఆడిట్‌నిర్వహించింది. 2019 నవంబరునుంచి 2022 జూన్‌వరకూ ఆడిట్‌నిర్వహించిందని తెలిపారు. శాసనసభలో వీటిని ప్రవేశపెట్టినసభ్యుల డిమాండ్‌మేరకు ఈ ఆడిట్‌లో ప్రస్తావించిన కొన్ని అవినీతి అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఆ తర్వాతనే ఈ నివేదికను పరిశీలన కమిటీకి పంపిస్తామని, ఆ తర్వాతమళ్లీ సభకు వస్తుందన్నారు. బిఎంసి అనుభూతంగా 20 పనులను 214.48 కోట్లవిలువైనవాటిని ఎలాంటి టెండర్లు లేకుండానే కేటాయించినట్లు తెలుస్తోందని, రెండు శాఖలకు చెందిన ఈపనులకు టెండర్లే లేవని వెల్లడించారు. విజిలెన్స్ మార్గదర్శకాలను కూడా ఉల్లంఘించి కొనుగోళ్లు జరిగాయని ఆయన అన్నారు. 64 పనుల్లో కాంట్రాక్టర్లు ఒప్పందాలుకూడా లేవని వీటి విలువ 4755.94 కోట్లవరకూ ఉన్నట్లు తెలిపారు. బిఎంసిలోని ఐదు శాఖల్లో ఈ అవకతవకలు జరిగాయన్నారు. బిఎంసి టెండరింగ్ విధానంలో పారదర్శకత లోపించిందని, అన్నిశాఖల్లోను ఇదే తంతుగా సాగిందని కాగ్ ఎత్తిచూపించిందని ఫడ్నవిస్ వెల్లడించారు. అవకతవకలు జరిగినా బిఎంసి ఈ కాంట్రాక్టర్లపై ఎలాంటిచర్యలు తీసుకోలేదని 13 పనుల్లో 3355.57 కోట్ల విలువైన పనులు థర్డ్‌పార్టీ ఆడిటర్లు లేకుండానే పనులు పూర్తిచేశారని, క్వాలిటీ, క్వాంటిటీ తనిఖీలు లేవని అన్నారు. ఈపనులపై దర్యాప్తు విచారణ జరిపించాలా వద్దా ఏ సంస్థద్వారా దర్యాప్తుజరిపించాలన్న అంశంపై ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేతో చర్చిస్తామని అన్నారు. బిఎంసికి ఎన్నికలు ఏసమయంలోనైనా ప్రకటిస్తారని అందుకే ముందుగా బిజెపి ఉద్ధవ్‌థాకరేను చిక్కుల్లోపెట్టేందుకు కార్పొరేషన్ అస్త్రాన్ని వినియోగించిందని రాజకీయ పరిశీలకులు చెపుతున్నారు. ఇది పంటికెక్కెంద్ర సంస్థలతో దర్యాప్తుజరిపిస్తామని ఇప్పటినుంచే బెదిరిస్తోందని థాకరే వర్గీయులు చెపుతున్నారు. అయితే అసాధ్యా స్థాయీసంఘంలో ఉన్న సభ్యులు, స్థాయీ సంఘం కమిటీ ఛైర్మన్, కీలక కార్పొరేటర్లు మొత్తంగా ఇప్పుడు మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని శివసేన శిబిరంలో ఉన్నారు. దీనితో ఇప్పుడు బిఎంసి ఆడిట్‌నివేదికపై ఫడ్నవిస్ ఏవిధంగా ముందుకువెళతారన్నది వేచి చూడాలి.

# ముస్లిం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తాం

## కర్ణాటకలో కాంగ్రెస్ హామీ



**బెంగళూరు, మార్చి 26:** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కర్నాటకలో ముస్లిం రిజర్వేషన్లపై అధికార బిజెపి, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది. కర్నాటకలో ఒబిసి కోటా కింద కల్పించిన 4 శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తున్నట్లు జబీవలే అక్కడి బిజెపి ప్రభుత్వం ప్రకటించింది. కాగా, వచ్చే ఎన్నికల్లో తాము అధికారం చేపట్టిన వెంటనే ముస్లిం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కర్నాటక పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడా ముస్లింలకు కల్పిస్తున్న 4 శాతం రిజర్వేషన్లను రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఆస్తిని పంచినట్లు రిజర్వేషన్లను పంచవచ్చునని బిజెపి ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన విమర్శించారు. రిజర్వేషన్లు పొందడం మైనార్టీల హక్కు అని ఆయన అన్నారు. ముస్లింలకు తొలగించిన రిజర్వేషన్లను వొక్కలిగలు, వీరశైవ లింగాయత్‌లకు ఇస్తామని బిజెపి చెబుతుండగా, వాటిని ఆ వర్గాల వారు తిరస్కరిస్తున్నారని శివకుమార్ అన్నారు.

# అవయవ దానంపై పెరుగుతున్న అవగాహన



ఐదువేలనుంచి 15వేలకుపైగా అవయవదానం రిజిస్ట్రేషన్లు

అన్ని ప్రభుత్వరంగాల్లో నారీశక్తికి ప్రోత్సాహం

శాంతిపరిరక్షక దళంలోను మహిళా బెటాలియన్

మన్‌కీబాత్‌లో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, మార్చి 26:** దేశంలో అవయవ దానం పై అవగాహన పెరుగు తున్నదని, మరింతగా దాతలు ముందుకు వస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఒక వ్యక్తి అవయవాలను దానంచేయడంద్వారా ఎనిమిది మందికిప్రాణదానంచేసినట్లవుతుందని ఆయన అన్నారు. మన్‌కీబాత్ 99వ ఎపిసోడ్ సందర్భంగా ఆదివారం ఆయన రేడియోలో మాట్లాడుతూ అవయవదానానికి సంబంధించిన పరిమితులను కూడా సడలించి కొన్ని నిబంధనలను కూడా తొలగించినట్లు మోడీ చెప్పారు. అవయవదానానికి ఉన్న వయోపరిమితి 65 ఏళ్లను కూడా తొలగించామని, అలాగే దేశంలో ఎక్కడినుంచి అయినా సరే అవయవదానంకోసం రిజిష్టరుచేసుకోవచ్చని మోడీ వివరించారు. 2013 నాటికికేవలం ఐదువేల కేసులు మాత్రమే అవయవదానంకోసం రిజిస్టరు అయ్యాయని, అదే 2022 చివరినాటికి 15వేలకుపైగా రిజిస్ట్రేషన్లుజరిగాయని అన్నారు అవయవదానం ద్వారా ఎనిమిది తొమ్మిదిమందికి ప్రాణదానం చేసినట్లవుతుందని మోడీ గుర్తుచేశారు. మరణించిన తర్వాత అవయవాలను దానంచేసిన కుటుంబాలను ఈసందర్భంగా ప్రధాని గుర్తుచేశారు. అమృత్‌సర్ కేంద్రంగా ఉన్న దంపతులు 39 రోజులక్రితం చనిపోయిన తమ కుమార్తె అవయవాలను దానంచేసేందుకు ముందుకువచ్చి పలువురికి స్ఫూర్తినిచ్చారన్నారు. ఇలాంటి దాతలవల్లనే జీవిత ప్రాధాన్యత అర్థం అవుతుందని, ఇప్పటికీ దేశంలో అనేకమంది అవయవదానాలకోసం వేచిచూస్తున్నారని, ఆరోగ్యకర జీవితానికి ఇదొక మంచి కార్యాచరణ అని అన్నారు. ఇందుకోసం ఒకే విధమైన పాలసీని కూడా తీసుకు వస్తున్నట్లు తెలిపారు. కొవిడ్ కేసులు పెరుగు తున్నాయని, ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని కోరారు. స్వచ్ఛ ఇంధనరంగంలో భారత ప్రభావ వ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యతను సాధించిందని అన్నారు. సౌర ఇంధన వ్యవస్థలో లక్ష్యాలను సాధించామని దేశంలో సౌర విద్యుత్ జిల్లాగా ఏర్పడిన మొట్టమొదటి జిల్లాగా దయ్యూ నమోదయిందని మోడీ పేర్కొన్నారు. సోలార్ ప్యానెళ్లద్వారా మరింతగా విద్యుత్‌ను దయ్యూలో ఉత్పత్తిచేస్తున్నారని, అవసరానికి మించి ఉత్పత్తి అవుతున్నదని, ఈ సోలార్‌ప్రాజెక్టు వల్ల 52 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని, పర్యావరణానికి కూడా మేలుజరిగిందనిఅన్నారు. ప్రభుత్వం నారీశక్తిని మరింతప్రోత్సహిస్తోందని, భారత అభివృద్ధి బాటలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. తెలిమహిళా లోకోపైలెట్ సురేఖా యాదవ్ ఇప్పుడు వందేభారత్ నడిపిన తొలి మహిళా పైలట్‌గా నిలిచారని ఆసియాలోనే ప్రథమ మహిళగా గుర్తింపుపొందారన్నారు. ది ఎలిఫెంట్ విస్పరర్స్ డాక్యుమెంటరీని నిర్మించి ఆస్కార్ అవార్డుసాధించిన నిర్మాత గునీత్ మోంగా, దర్శకురాలు కార్తికి గోన్సాల్వెజ్ దేశప్రతిష్టను అంతర్జాతీయస్థాయికి తీసుకెళ్లారని కొనియాడారు. అలాగే ఎన్‌డిఆర్ఎఫ్ బృందాల్లో మహిళలు తుర్కియే భూకంపంలో విస్తృత సేవలు అందించారన్నారు. ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షక దళాల్లో మహిళా ప్లాటూన్‌ను కూడా భారత్ ఏర్పాటుచేసిందన్నారు. కాశీ తమిళ్ సంగమమం ద్వారా వారణాసి తమిళనాడులమధ్య అనుబంధాలు పెంపొందాయని గుర్తుచేశారు. అలాగే రానున్న ఏప్రిల్‌నెల 17 నుంచి 30 తేదీలమధ్య సౌరాష్ట్ర తమిళ్ సంగమం నిర్వహిస్తామని మోడీ చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలే ఏక్‌భారత్ శ్రేష్టభారత్‌కు స్ఫూర్తినిచ్చేవిధంగా ఉంటాయన్నారు. మొఘల్ చక్రవర్తులను తిప్పికొట్టిన అస్సామీస్ జనరల్ లచిత్ బోర్ఫుఖాన్‌పై నిర్వహించిన వ్యాసరచనపోటీల్లో 45 లక్షలమంది వ్యాసాలను పంపించారని, గిన్నిస్‌బుక్‌ల్లో రికార్డు అయిందని అన్నారు. 23 భాషలనుంచి వ్యాసాలు వచ్చాయని ప్రధాని పేర్కొన్నారు. కాశ్మీర్‌లో సాగుచేస్తున్న కుంకుమ పువ్వుకు ఇప్పుడు దేశంలోనే కాకుండా విదేశాల్లోకూడా భారీ డిమాండ్ ఉందని, దీనివల్ల జమ్మూకాశ్మీర్‌లోని భద్రావత్ ప్రాంతాలరైతులకు ఎంతో గిట్టుబాటు అవుతుందన్నారు. అలాగే కుప్వారాలో మహాశ్వ ప్రాచీన ఆలయాన్ని ఇటీవలే ప్రారంభించారన్నారు. శారదాపీఠను సందర్శించే మార్గంలోనే ఈ దేవాలయం నిర్మితమయిందని స్థానిక ప్రజలే ఈ దేవాలయ నిర్మాణానికి సహకరించారన్నారు. వచ్చేనెలలో జరిగే మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్‌కు ప్రజలు సలహాలు సూచనలు ఇవ్వాలని మోడీ సూచించారు.

# సునామీలను పుట్టించే ఆయుధం తయారీ

## ఉత్తర కొరియా కిమ్ జాంగ్ హెచ్చరిక



**ప్యాంగాంగ్, మార్చి 26:** కొత్త ఆయుధాలను ఎప్పటికప్పుడు తయారుచేస్తూ ప్రపంచంలో ఉత్తర కొరియా ప్రకంపనలు సృష్టించడం మామూలే. ఇప్పుడు తాజాగా మరో అణు ఆయుధంతో ముందుకొచ్చింది. ఏకంగా సునామీనే పుట్టించగల అండర్ వాటర్ డ్రోన్‌ను తయారు చేశారు. కొత్త ఆయుధాలను ఎప్పటికప్పుడు తయారుచేస్తూ ప్రపంచంలో ఉత్తర కొరియా ప్రకంపనలు సృష్టించడం మామూలే. ఇప్పుడు తాజాగా మరో న్యూక్లియర్ ఆయుధంతో ముందుకొచ్చింది. ఏకంగా సునామీనే పుట్టించగల అండర్ వాటర్ డ్రోన్‌ను తయారు చేశారు. అయినా ఈ ఆయుధాన్ని విజయవంతంగా పరీక్షించామని ఉత్తర కొరియా ప్రకటించింది. ఈ ఆయుధం వల్ల భారీ సునామీలు పుట్టించి తీరంలో నౌకాశ్రయాలను, సముద్రం మధ్యలో శత్రు నౌకలను నాశనం చేయగల సామర్థ్యం దీనికి ఉందని తెలిపింది. తమ దేశం రేడియోయాక్టివ్ సునామీని సృష్టిస్తుందని ఆ దేశ అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్ హెచ్చరిక సందేశం పంపించాడు. ఒకవేళ అదే నిజమైతే రష్యా తర్వాత అత్యధిక అణు సామర్థ్యమున్న రెండో దేశంగా ఉత్తర కొరియా మారుతుంది. ఇలాంటి డ్రోన్‌ను ప్రయోగిస్తే సముద్ర మట్టం అమాంతంగా పెరిగి పరిసర ప్రాంతాలను పూర్తిగా ముంచెత్తే అవకాశం ఉంటుంది. అమెరికాపై అణుదాడి సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఉత్తరకొరియా ప్రయత్నిస్తుందనేది ఆ దేశం చేసే కసరత్తులు చూస్తే తెలుస్తోంది. వరల్డ్ న్యూక్లియర్ వారహెడ్‌లతో ఆతికించిన క్రూయిజ్ క్షిపణులు కూడా ఉన్నాయని అధికారిక కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. సముద్రం నీటి అడుగున డ్రోన్ పేలడానికి ముందు దాని తూర్పు తీరంలో దాదాపు 60 గంటలపాటు ప్రయాణించిందని నార్త్ కొరియా పేర్కొంది. దక్షిణ కొరియాతో సంయుక్తంగా సైనిక విన్యాసాలు ప్రాల్పడితే తాము పసిఫిక్ మహాసముద్రాన్ని ఫైరింగ్‌రేంజ్‌గా మారుస్తామని ఉత్తరకొరియా హెచ్చరించింది. అయితే ఆ డ్రోన్‌కు అంత సామర్థ్యం లేదని కొంత మంది నిపుణులు చెబుతున్నారు. అమెరికాతో సంయుక్త సైనిక విన్యాసాలు చేస్తున్న దక్షిణ కొరియాను బెదిరించేందుకే ఇలాంటి ప్రకటన చేసి ఉంటారని భావిస్తున్నారు.

# జైలునుంచి వస్తే నాప్రాణాలకు ముప్పు

## సబర్మతిజైలులో భీష్మించుకున్న గ్యాంగ్‌స్టర్ ఆతిక్ అహ్మద్

**సబర్మతి: మార్చి 26:** గ్యాంగ్‌స్టర్‌గా చెలామణి అయి రాజకీయాల్లోకివచ్చిన మాజీ ఎంపి మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు తనకు ప్రాణభయం ఉందని భయపడుతున్నాడు. గుజరాత్‌లోని సబర్మతిజైలులో ఉన్న ఆతిక్ అహ్మద్‌ను ట్రాన్సిట్ వారంటుపై ఉత్తరప్రదేశ్ కోర్టులో హాజరుపరిచేందుకు యుపి పోలీసులు జైలు అధికారులవద్దకు వచ్చారు. అయితే యుపి పోలీసులు తనను తీసుకెళ్లడంద్వారా రోడ్డుప్రమాదం తరహాలో కానీ లేదా ఎన్‌కౌంటర్ అయినాచేస్తారని ఆతిక్ అహ్మద్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేసి తాను జైలు దాటి బయటకు వెళ్లనని తనకు మినహాయింపు ఇవ్వాలని, విడియోకాన్ఫరెన్స్‌ద్వారా విచారణ జరిపించాలని అభ్యర్థించాడు. ఉమేష్‌పాల్ కిడ్నాప్ హత్యకు సంబంధించి ఆతిక్ అహ్మద్‌పై నమోదయిన కేసులో విచారణజరుగుతోంది. ఈనెల 28వ తేదీ కోర్టుకు హాజరుకావాల్సి ఉంది. ఈకేసులో కీలక



నిందితుడు ఈనెల్లోనే ఎన్‌కౌంటర్‌లో హతుడయ్యాడు. 60 ఏళ్ల మాజీ ఎంపి సుప్రీంకోర్టు ఉత్తర్వులమేరకే యూపినుంచి గుజరాత్ సాబర్మతి జైలుకు తరలించారు. ఇపుడు జైలునుంచి బయటకు రావని మొండికేసి కూర్చున్నాడు. బిఎస్‌పి ఎమ్మెల్యే రాజుపాల్ హత్యకేసులో ఆతిక్ అహ్మద్‌పై విచారణ సాగింది. 2005లో ఈ హత్యజరిగింది. అయితే ఈకేసులో కీలక సాక్షి ఉమేష్‌పాల్ హత్యకేసులో కూడా ఆతిక్ అహ్మద్ నిందితుడే. ఉమేష్ కిడ్నాప్‌కేసు ఆ తర్వాతవిడిచిపెట్టారు. విచారణ చివరిదశకు వచ్చిన అంటే ఫిబ్రవరి 24 వతేదీ ఉమేష్‌ను హత్యచేశారు. ఈ సంఘటనపై యుపి ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించి రాష్ట్రంలో క్రైమ్ సిండికేట్లను ధ్వంసంచేస్తామని కార్యాచరణ ప్రారంభించారు. ఈనెల 14వ తేదీ ఉమేష్‌పాల్‌పై మొదటి బుల్లెట్‌ప్రయోగించిన చెప్పుకున్న విజయ్‌చౌదరి అలియాస్ ఉస్మాన్‌ను ప్రయాగ్‌రాజ్‌పోలీసులు ఎన్‌కౌంటర్‌చేశారు. మాజీ ఎంపి, ఐదుసార్లు ఎమ్మెల్యేగాపనిచేసిన ఆతిక్ అహ్మద్‌పై ఉత్తరప్రదేశ్‌లో సుమారు 100కుపైగా కేసులు నమోదయ్యాయి. ఇప్పుడు ఆతిక్‌ను రక్షించేందుకు ఆయన తరఫు లాయర్లు ఉత్తరప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేయనున్నారు. వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా విచారణజరిపించాలని అభ్యర్థించేందుకు పిటిషన్ దాఖలుచేస్తున్నారు. అంతేకాకుండా జైలునుంచి బయటికి తీసుకువస్తే సుమారు 30 గంటలపాటు ప్రయాణించాల్సి ఉంటుందని, మధ్యలోపోలీసులు ఎన్‌కౌంటర్ అయినా చేయవచ్చని, లేదా రోడ్డుప్రమాదం సృష్టించి అయినా తమ క్లయింట్‌ను ప్రాణహాని తలపెట్టవచ్చని ఆయన పిటిషన్ దాఖలుచేశారు. అందువల్ల జైలునుంచి విచారణకు హాజరయ్యేందుకు మినహాయింపునిచ్చి వీడియోకాన్ఫరెన్స్‌ద్వారా విచారించేందుకు అనుమతించాలని ఆయన పిటిషన్ దాఖలుచేశారు. అలాగే కోర్టు నిర్ణయాన్ని కూడా వీడియోకాన్ఫరెన్స్ విచారణలోనేప్రకటించాలని న్యాయవాది విజ్ఞప్తిచేశారు.

# నిన్న రాహుల్..ఇక సంజయ్‌రౌత్ వంతు

## సభా హక్కుల ఉల్లంఘన కింద అనర్హతవేటుకు కసరత్తు

**ముంబయి, మార్చి 26:** దొంగలందరికీ మోడీపేర్లే ఎందుకుంటాయా అన్న ఎన్నికలప్రచారం వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ అనర్హత వేటు పొందిన తర్వాత ఇప్పుడు శివసేన థాకరే వర్గం రాజ్యసభ సభ్యుడు సంజయ్‌రౌత్‌పైనా అనర్హత వేటు సిద్ధం అవుతోంది. రాష్ట్ర అసెంబ్లీ సభ్యులందరినీ దొంగల ముఠా అని చోర్ మండల్ అని వ్యాఖ్యలుచేసినందుకుగాను రౌత్‌పై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించారు. అయితే రౌత్ రాజ్యసభ సభ్యులు కావడంతో ఈ తీర్మానాన్ని రాజ్యసభ ఛైర్మన్‌కు పంపించి తదుపరి చర్యలు తీసుకోవాలని అసెంబ్లీస్పీకర్ నర్వేకర్ రాజ్యసభ ఛైర్మన్‌ను కోరారు. అయితే సంజయ్‌రౌత్ మాత్రం తన వ్యాఖ్యలు తప్పుగా ప్రచారంలోకి వచ్చాయని, బాలాసాహెబ్ స్థాపించిన శివసేననుంచి 40 మంది ఎమ్మెల్యేలు షిండేవర్గంలోకి వెళ్లి థాకరేను వెన్నుపోటు పొడిచారని, వారిని మాత్రమే తాను దొంగలముఠా అని పేర్కొన్నట్లు తెలిపారు. అసెంబ్లీలో అందరినీ తాను దొంగల ముఠా అని ఎప్పుడూ అనలేదని అన్నారు. అయినప్పటికీ బిజెపి కూడా ఎమ్మెల్యేల డిమాండ్‌తో సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించారు. ఇందుకోసం ముందు రౌత్ వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాలని కోరినట్లు నర్వేకర్ తెలిపారు. వదేపదే వ్యవధి కావాలనికోరారని, తర్వాత సంజయ్‌రౌత్ ఇచ్చిన వివరణ కూడా సంతృప్తికరంగా లేదని అందువల్లనే సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ఆమోదించి ఈ తీర్మానాన్ని చర్యలనిమిత్తం రాజ్యసభ ఛైర్మన్‌కు పంపించినట్లు తెలిపారు.

# అనర్హత వేటుతో ట్విటర్ బయోను మార్చిన రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, మార్చి26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పార్లమెంటు సభ్యునిగా అనర్హత వేటు పడిన అనంతరం రాహుల్ తన ట్విటర్ బయోలో మార్పులు చేశారు. గతంలో మెంబర్ ఆఫ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఎంపి అని ఉండగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై పార్లమెంటు సభ్యునిగా అనర్హత వేటు పడిన అనంతరం రాహుల్ తన ట్విటర్ బయోలో మార్పులు చేశారు. గతంలో మెంబర్ ఆఫ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఎంపి అని ఉండగా ఇప్పుడు దానిని మెంబర్ ఆఫ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, డిస్‌క్వాలిఫైడ్ ఎంపిగా మార్చుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీని ఇంటిపేరుతో దూషించిన కేసులో మార్చి 23న సూరత్ కోర్టు రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించిన క్రమంలో ఆయనపై అనర్హత వేటు పడింది. అయితే రాహుల్ సుప్రీంకోర్టులో ఈ తీర్పును సవాలు చేస్తూ ఇంకా ఎటువంటి పిటిషన్ దాఖలు చేయలేదు. మరోవైపు రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ ఈ రోజు కాంగ్రెస్ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతోంది. ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద సత్యాగ్రహ దీక్షను ప్రారంభించింది. పోలీసుల అనుమతి లేనప్పటికీ దీక్షలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జునఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ, సీనియర్ నేత జైరాంరమేష్, కెసి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. దీంతో ఆ ప్రాంతంలో పోలీసులు భారీగా మోహరించారు. రాజ్‌ఘాట్ వద్దనూ 144 సెక్షన్ అమల్లో ఉందని ఇప్పటికే పోలీసులు తెలిపారు. కాగా రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు సంఘీభావంగా దేశవ్యాప్తంగా గాంధీ విగ్రహాల ఎదుట నిరసన చేపట్టాలని కాంగ్రెస్ పిలుపునిచ్చింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1890, మృతి ఏడుగురు


## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,04,147

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చి26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1890 కేసులు నమోదయ్యాయి. మృతి ఏడుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,04,147కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,63,883 మంది కోలుకోగా 9433 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,831కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,41,457కి చేరగా, 79,91,066 మంది వరకు కోలుకున్నారు. 1,48,435మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,33,605కి చేరింది. అందులో 67,59,694మంది కోలుకున్నారు. 71,600మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,76,139కి చేరింది. అందులో 40,35,135 మంది కోలుకున్నారు. 40,321మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,96,110కి చేరింది. అందులో 35,57,478 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# ప్యారిస్ కొంగను సాకిన యువకునికి అటవీశాఖ సమన్లు

## కొంగను స్వాధీనంచేసుకుని పక్షుల కేంద్రంలో వదిలిన అధికారులు

**అమేథి, మార్చి 26:** ఫిలిప్పీన్స్‌కు చెందిన అరుదైన కొంగ ఒకటి తీవ్ర గాయాలపాలయి తన వ్యవసాయ క్షేత్రంలో పడి ఉంటే సపర్యలుచేసి ఏడాదిగా కుటుంబసభ్యునిగా చూసుకుంటున్న యువకునికి అటవీశాఖ నోటీసులు జారీచేసింది. అంతేకాకుండా ఆతనిపై కేసునమోదుచేసి ఏప్రిల్ 4వ తేదీ హాజరుకావాలని సమన్లు జారీచేశారు. ఈనెల 21వ తేదీ ఉత్తరప్రదేశ్‌లోని అమేథి జిల్లాలోని మండఖా గ్రామస్థుడు ఆరిఫ్‌ఖాన్ గుర్జార్ ఈ కొంగను చేరదీసి బతికించాడు. ఇప్పుడు దానికాను కొంగ ఆతనితోపాటే ఆతని పొలాలకు కూడా వెళుతోంది. ఒక కుటుంబ సభ్యురాలిగా మారిపోయింది. ఈ సమాచారం



ఆనోటా ఈనోటా విన్న రాయ్‌బరేలీ డివిజన్ అటవీశాఖ అధికారులు వెంటనే గ్రామానికి వచ్చి సారసకొంగను తమ వెంట తీసుకునిపోయి సమస్‌పూర్ శాంక్చురీలో వదిలిపెట్టారు. దీనివల్ల ఆ కొంగ ఇపుడు స్వేచ్ఛావాతావరణంలో జీవిస్తుందని వారంటున్నారు. వన్యమృగసంరక్షణ చట్టంలోని సరైన సెక్షన్లప్రకారం ఆతనిపై కేసునమోదుచేస్తామన్నారు. ఈ కొంగను తీసుకెళ్లిన మరుసటిరోజే సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ అటవీశాఖ అధికారుల చర్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రధాని నివాసంలో ఉన్న నెమళ్లను తీసుకెళ్లే ధైర్యం ఏ అధికారికి అయినా ఉందా అని ప్రశ్నించారు. మీడియాతో మాట్లాడుతున్న సమయంలో అఖిలేష్ వెంట గుర్జార్‌కూడా ఉన్నాడు. ఎర్రటి తలతో ఉన్న ఈ అరుదైన కొంగతో గుర్జార్‌స్నేహాన్ని తాను సమర్థించానని, ఎలాంటి హాని తలపెట్టకుండా కుటుంబసభ్యురాలిగానూ చూసుకున్నారని ఇప్పుడు వారిని విడదీశారని దుయ్యబట్టారు.

# సంతకంలేని హాల్‌టిక్కెట్లతో అవకతవకలకు అవకాశం



ఆమనగల్లులో మీడియాతో మాట్లాడుతున్న ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు

- ఆన్‌లైన్ డౌన్‌లోడ్ విధానాన్ని తప్పుబట్టిన రాష్ట్ర ట్రస్మా
- ప్రభుత్వ నిర్ణయం ఉపసంహరించుకోవాలి : రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు

**ఆమనగల్లు, మార్చి 26, ప్రభాతవార్త:** పదవతరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ఆన్‌లైన్ విధానంలో హాల్‌టిక్కెట్‌లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించడం వంటి ప్రభుత్వ నిర్ణయం సరైంది కాదని తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల యాజమాన్య అసోషియేషన్ (ట్రస్మా) యాదగిరి శేఖర్‌రావు అన్నారు. ప్రభుత్వ తీసుకున్న అనాలోచిత నిర్ణయంతో పరీక్ష కేంద్రంలో ఎన్నో అవకతవకలకు ఆస్కారం కల్పించినట్లు అయిపోయిందని, డౌన్‌లోడ్ హాల్‌టికెట్‌పై ఫోటో మార్ఫింగ్ చేసుకుని ఒకరు బదులు మరొకరు పరీక్షలు రాసే అక్రమాలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాదుల మధుసూధన్, కోశాధికారి ఐవి రమణరావులతో కలిసి ఆదివారం ఆమనగల్లు పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఏప్రిల్ 3 నుండి 11వరకు జరిగే పదవతరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో ప్రభుత్వం ప్రధానోపాధ్యాయుని సంతకం లేకుండానే హాల్‌టికెట్‌లను ఆన్‌లైన్ ద్వారా జారీ చేయడాన్ని ట్రస్మా రాష్ట్రశాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. హెచ్‌ఎం సంతకం లేకుండా విద్యార్థినిని ఎలా గుర్తించగలమని ప్రశ్నించారు. కొత్తగా తీసుకువచ్చిన విధానంతో అనేక అక్రమాలకు చోటు కల్పించినట్లు అయిందని, దీని మూలంగా ఫలితాలు, గ్రేడింగ్‌లపై ప్రభావం చూపే అవకాశాలతోపాటు భవిషత్తులో అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానంతో ప్రధానోపాధ్యాయులపై మరింత పనిభారం మోయవలసి వస్తుందని వారు వివరించారు. ఆన్‌లైన్‌లో హాల్ టికెట్లు జారీ చేయడంతో విద్యార్థుల హాజరు శాతంపై ప్రభావం ఏర్పడిందని, చాలా వరకు విద్యార్థులు పాఠశాలలకు డుమ్మాలు కొడుతూ గైర్హాజరవుతున్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయం మూలంగా అక్రమాలకు చోటు కల్పిండమే కాకుండా బడ్జెట్ పాఠశాలపై తీవ్ర ప్రభావం ఏర్పడిందన్నారు. తల్లిదండ్రులు, పాఠశాలల మధ్య ఉన్న సఖ్యతను దెబ్బతిసే విధంగా ప్రభుత్వ నిర్ణయం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజుల కోసం ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులపై ఇబ్బందులు తీసుకురాలేదన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలని, భవిష్యత్తులో కూడా అలాంటి చర్యలకు పాల్పడవని వారు తెలిపారు. బడ్జెట్ పాఠశాలలు ఎప్పుడూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే పనిచేస్తూ ప్రైవేటు యాజమాన్యాలు సహకరిస్తున్నాయన్న విషయాన్ని గుర్తు చేశారు. అలాగే చైల్డ్ ఇన్‌ఫోలో విద్యార్థి తల్లిదండ్రుల ఫోన్ నెంబర్‌లను నమోదు చేయించడం సరికాదని, దీని మూలంగా తల్లిదండ్రుల గోప్యతకు భంగం ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్‌ఫోలో నమోదును ఆధార్ ఆధారంగానే చేశామని, తిరిగి ఫోన్ నెంబర్‌లు చేర్చడం సరైంది కాద న్నారు. ఫోన్ నెంబర్ల ఆధారంగా డాటా దుర్విని యోగం అవకా శాలు మెండుగా ఉన్నాయ న్నారు. కాగా 2003లో ఏర్పడిన ట్రస్మా ప్రస్తుతం రాష్ట్రంలో శక్తివంతమైన సంస్థగా ఎదిగిందని, దాదాపు 9వేల వరకు బడ్జెట్ పాఠశాలలు సభ్యత్వం కల్గి ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం సహకరిస్తే ట్రస్మా ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి తోడ్పడుతామని వారు కోరారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర, జిల్లాల ప్రతినిధులు చుక్క అల్లాజీగౌడ్, తల్లోజు వెంకటయ్య, పరంజ్యోతి, నారాయణరెడ్డి, కార్యక్రమంలో వివిధ జిల్లాల ట్రస్మా అధ్యక్షులు, ప్రతినిధులు భీరప్ప, జోసఫ్, లక్ష్మణ్, ఉమామహేశ్, యు. శ్రీనివాస్, గోలి శ్రీనివాస్, అవ్వారి శివలింగం, అవ్వారి నిరంజన్, సువర్ణ గోవర్ధన్‌రెడ్డి, కోట్ల వెంకటేశ్, సంజీవ్‌కుమార్, ఆంజనేయులు శ్రీరాములు, మహమూద్, సుజాత సుదర్శన్‌రెడ్డి, కమటం శేఖర్, శ్రీనివాస్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## నేడు ఆర్టీసి ఏసి స్లీపర్ బస్సులు ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** లహరి అమ్మఒడి అనుభూతి పేరుతో ఆర్టీసీ ఏసీ స్లీపర్ బస్సులను సంస్థ యాజమాన్యం రోడ్డుపైకి తీసుకొస్తోంది. సోమవారం 16 బస్సులను ప్రారంభించనున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో యాజమాన్యం వెల్లడించింది. వీటిని బెంగళూరు, హుబ్లీ, చెన్నై, తిరుపతి, విశాఖపటాకపపిరి నడపనున్నారు. 12 మీటర్ల పొడవు కలిగిన లోయర్, అప్పర్‌తో 30 బెర్తుల సమార్థ్యం ఉందని తెలిపింది. ఉచిత వైఫై, రీడింగ్ ల్యాంప్, మొబైల్ చార్జింగ్ సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించింది. ఈ బస్సుల్లో ప్రయాణీకుల భద్రత దృష్ట్యా ట్రాకింగ్ సిస్టంతో పాటు, పానిక్ బటన్ సదుపాయాన్ని కల్పించారు. వాటిని ఆర్టీసీ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేస్తారు. ప్రయాణీకులకు ఇబ్బంది కలిగితే పానిక్ బటన్ నొక్కగానే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందుతుంది. అలాగే సెక్యూరిటీ కెమెరాలు, రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమరా, ఫైర్ డిటెక్షన్ అలారం సిస్ధం ఏర్పాటు చేసినట్లు పేర్కొంది.

## రైతుల దాడిలో దొంగ మృతి

**పటాన్‌చెరు, మార్చి 26, ప్రభాతవార్త:** గుమ్మడిదల గ్రామ శివారులో గల పొలాల్లో మద్యల మల్లేష్ (30) అనే యువకుడు శనివారం మధ్య రాత్రి సమయంలో బోరు మోటార్‌కు సంబం ధించిన కేబుల్ వైర్లను, స్టార్టర్ బోర్డులను దొంగలిస్తుండగా గుర్తించిన చుట్టుపక్కల భూముల రైతులు అతడిని పట్టుకొని కర్రలతో దాడి చేశారు. అనంతరం గ్రామంలోని రైతు సంఘం వద్దకు తీసుకొచ్చి ఆదివారం తెల్లవారుజామున మళ్లీ కొట్టడంతో అతడు అక్కడిక్కడే మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబసభ్యులు రైతు సంఘం వద్ద ఆందోళన చేశారు. మృతుడి కి భార్య, ఇద్దరు కూతుర్లు, కొడుకు ఉన్నారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఘటనస్థలానికి పటాన్‌చెరు డీఎస్పీ భీమ్‌రెడ్డి, విచ్చేసి ఘటన జరిగిన వివరాలను ఆరా తీశారు. మృతుడి భార్య మద్యల మీనా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గుమ్మడిదల ఎస్ఐ విజయ్‌కృష్ణ తెలిపారు.

## రజకులకు రాజకీయంగా తీవ్ర అన్యాయం

### ఎన్నికల్లో 5 అసెంబ్లీ, 2 ఎంపి టిక్కెట్లు కేటాయించాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రజకులకు రాజకీయంగా అన్యాయం జరుగుతున్నదని వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలు రజకులకు 5 అసెంబ్లీ, 2 ఎంపీ టికెట్లు కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. ఆదివారం విద్యా నగర్‌లో తెలంగాణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్ కృష్ణయ్య

గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పెద్దపూర బ్రహ్మయ్యకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు గడుస్తున్నా రజకులకు పూర్తిగా న్యాయం జరుగలేదని రజకుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ తెలంగాణ ఏర్పడిన తరువాత ఎంతో కొంత మేలు జరిగింది గాని పూర్తిగా న్యాయం జరుగలేదని త్వరలో కార్యాచరణ రూపొందించుకొని ఉద్యమాల బాట చేపడితే గాని సమస్యలు పరిష్కారం కావన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గాడ్గే రజక సంగం ఉపాధ్యక్షులుగా గుండ్ర నరం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా వడినాల మడివేలు, కోషాధికారిగా నిరంజన్, జాయింట్ సెక్రటరీగా మహేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాములు, సలహాదారుగా ఆంజనేయులు, స్టేట్ యూత్ ప్రసిడెంట్‌గా నాగిళ్ల యాదగిరి, వైస్ ప్రసిడెంట్‌గా నాగిళ్ల జగన్, యూత్ ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి శంకర్, యూత్ సలహాదారులుగా బొడ్డుపల్లి మధు తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

## ఎఎన్‌ఎంల సర్వీస్‌ల క్రమబద్ధీకరణకై 3న కమిషనరేట్ ముందు ధర్నా

### రాష్ట్ర జనరల్ బాడీ సమావేశంలో తీర్మానం

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూరోపియన్ కాంట్రాక్ట్ పేరుతో పిలువబడుతున్న ఏఎన్‌ఎంల సర్వీసులను క్రమబద్ధీకరించాలని యూరోపియన్ కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంల రాష్ట్రస్థాయి జనరల్ బాడీ సమావేశంలో తీర్మానం చేసినట్టు ఏఐటీయూసీ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి ఎం నరసింహ తెలిపారు. యూరోపియన్ కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 3న కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా చేయాలని నిర్ణయించినట్టు నరసింహ తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2003, 2009 సంవత్సరాలలో దాదాపు 700 మంది ఏఎన్‌ఎంలను కాంట్రాక్ట్ పద్ధతిన అప్పటి ప్రభుత్వాలు రాతపరీక్ష.. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీల ద్వారా ఎంపిక చేసి తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు వీరు రాష్ట్ర ప్రభుత్వ ట్రెజరీ ద్వారా జీతాలు పొందుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్ట్ సిబ్బందిని పర్మినెంట్ చేస్తామని అందులోనూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జీతాలు పొందుతున్న సిబ్బందిని మాత్రమే పర్మినెంట్ చేస్తామన్నారు.

# తెలంగాణలో పెరిగిన ఎరువుల వినియోగం

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** తెలంగాణలో రసాయనిక ఎరువుల వినియోగం పెరుగుగుతోంది. వ్యవసాయ పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకం ఏటా భారీగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పైర్లు పచ్చగా, ఏపుగా పెరిగి అధిక దిగుబడులు సాధించాలన్న ఉద్దేశ్యంతో రైతులు అధిక శాతం విష రసాయనాలను విచ్చలవిడిగా వాడుతున్నారు. దీంతో పంట పొలాల్లో భాస్వరం నిల్వలు భారీగా పేరుకుపోయినట్లు అధికారులు గుర్తించారు.

తెలంగాణలో ప్రతీ ఏటా వానాకాలం, యాసంగి వ్యవసాయ సీజన్లలో ఒక్క యూరియానే 20 లక్షల టన్నులకు పైగా వినియోగిస్తున్నారని అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రసాయనిక ఎరువులు, క్రిమి సంహారిక పురుగు మందుల వినియోగం అధికంగా ఉంది. రాష్ట్రంలో మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వాడుతున్నట్లు ఒక అధ్యయనంలో వెల్లడైంది. కొన్ని జిల్లాల్లో భాస్వరం, నత్రజని, పొటాష్ ఎక్కువగా ఉన్నా మళ్లీ రసాయనిక ఎరువులు వినియోగిస్తున్నారు. ఏడేళ్ల కాలంలో తెలంగాణలో ఏకంగా 38 శాతం డై అమ్మోనియం ఫాస్ఫేట్ వినియోగం పెరిగింది. ప్రధాన వాణిజ్య పంట పత్తితో సహా పసుపు, వేరుశెనగ తదితర పంటలు, కూరగాయలు, పండ్ల తోటలు అధికంగా సాగు చేసే ప్రాంతాల్లో భూసార పరీక్షలు నిర్వహిస్తే అందులో అవసరానికి మించి భాస్వరం ఉన్నట్లు తేలింది. అయినా రాష్ట్రంలో వానాకాలం, యాసంగి సీజన్లలో ప్రతీ ఏటా 5 లక్షల టన్నులకు పైగా డై అమ్మోనియం ఫాస్ఫేట్‌ను పొలాల్లో చల్లుతున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో సాగునీరు, నేల మాత్రమే కాకుండా పర్యావరణంలోకి సైతం కాలుష్యం విడుదలై పలు సమస్యలు ఉత్పత్తన్నమవుతున్నాయని అధికారులు గుర్తించారు.

# సిద్ధాంతాలు నచ్చే బిజెపిపై పార్టీల చూపు

### పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి



**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), మార్చి 26, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ విధివిధా నాలు, సిద్ధాంతాలు నచ్చడం వల్లే ప్రతి ఒక్కరూ నేడు పార్టీవైపు మొగ్గు చూపుతున్నారని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు సినీనటి విజయశాంతి పేర్కొన్నారు. ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గం లో ఫతేనగర్‌లో గల తెలంగాణ గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో టిటిడి బోర్డు అడ్వైజరీ కమిటీ సభ్యులు, బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలో వివిధ పార్టీల నుంచి భారీగా సుమారు 500మంది యువకులు బిజెపిలో చేరారు.

ఈ సందర్భంగా వడ్డేపల్లి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వా నించారు. అనంతరం విజయశాంతి మాట్లాడుతూ క్రమశిక్షణ గల పార్టీగా ప్రజల్లో అపారమైన నమ్మకాన్ని కలిగిఉన్న బిజెపి పార్టీ పట్ల వివిధ పార్టీల వారు మొగ్గు చూపు తున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా కేంద్రంలో మోడీ చేపట్టిన అభివృద్ధి పాలన విధివిధానాలు నచ్చడం వల్లే ప్రజలు దేశవ్యాప్తంగా ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారన్నారు. కూకట్‌పల్లిలో సుమారు 500 మంది యువత బిజెపిలో చేరడం సంతోషంగా ఉందన్నారు. బిజెపిలో చేరిన వారందరికీ పార్టీ సముచితస్థానం లభి స్తుందని హామి ఇచ్చారు. వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు బిజెపి ఎల్లవేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షే మ పథకాలు, ప్రధాని నరేంద్రమోడీ విధానాలు యువతను ఆలోచింప జేస్తున్నాయని తెలిపారు. దీంతో తెలంగాణాలో కూడా మెజారిటీ యువత బిజెపివైపు మొగ్గు చూపుతున్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అరవింద్‌కిషోర్ నాయుడు, నరేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో భారీగా యువకులు పార్టీలో చేరారు. మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు, మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, సీనియర్ నాయకులు అద్వానీ సూర్యారావు, శ్రీకర్‌రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఒపిఎస్‌ను అడిగితే ఉద్యోగులను బెదిరిస్తారా?

- కేంద్రంపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని ధ్వజం

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** నిరసన హక్కులను కాలరాస్తే ప్రభుత్వాలకు పుట్టగతులుండవని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. పాత పెన్షన్ పద్ధతి(ఓపీఎస్)ని పునరుద్ధరించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు నిరసన కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని బెదిరిస్తారా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది అప్రకటిత ఎమర్జెన్సీ, నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ఓపీఎస్ కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాలని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ నిర్ణయించిన నేపథ్యంలో కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం అందులో పాల్గొనే వారిపై చర్యలు జీత భత్యాల కోత, క్రమ శిక్షణ చర్యలు తప్పవని హుకూం జారీ చేయడం అప్రజ్వామికమన్నారు. నిరసన తెలియజేయడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని దానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహారించడం దుర్మార్గమన్నారు.


తమ వంది మాగధులైన శత కోటీశ్వరుల కోసం విధానాలను అనుకూలంగా మారుస్తున్న కేంద్రం, మరోవైపు ఉద్యోగుల పోరాడి సాధించుకున్న పెన్షన్ హక్కును పునరుద్ధరించుకునేందుకు ఉద్యమించాలని నిర్ణయిస్తే అణచివేసేందుకు సిద్ధపడటం ధమన నీతికి నిదర్శనమన్నారు. 2004 నుంచి ఓపీఎస్ స్థానంలో కాంట్రీ బ్యూటరీ పెన్షన్ పథకం(సీపీఎస్) వచ్చిందని.. దాని ప్రకారం పెన్షన్ బాధ్యత నుంచి ప్రభుత్వాలు తప్పుకున్నాయని విమర్శించారు.

### కేంద్రప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై

# ప్రతిపక్షాలు ఏకం కావాల్సిందే

### రాహుల్‌పై వేటు సరికాదు : సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకటరెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రంలోని మోడీ సర్కారు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడం తప్ప పేదలకు ఒరగబెట్టిందేమిలేదని సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రతిపక్షాలు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై బిజెపి హటావో దేశ్ కో బచావో పేరిట ఏప్రిల్ 14న నుంచి మే 15 వరకు దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి సర్కారు అర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో నిరంకుశపాలన సాగిస్తున్నదన్నారు. కార్పొ రేట్ల బకాయిలు మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం రైతుల రుణాలు ఎందుకు మాఫీ చేయడం లేదని





మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

ప్రశ్నించారు. దేశంలోని 9 రాష్ట్రాల ప్రభుత్వాలను బిజెపి సర్కారు పడగొట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం సిబిఐ, ఇడిల పేరిట ప్రతిపక్షాలను తీవ్ర ఇబ్బందులకు, భయభ్రాంతులకు గురి చేస్తున్నదన్నారు. టిఎస్‌పిఎస్‌సీ పేపర్ లీకేజీ సంఘటనలో పారదర్శకత లోపించిందని సంఘటనపై సిఎం కెసిఆర్ చొరవ తీసుకొని నిరుద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో గ్రామగ్రామన సిపిఐ పోరుబాట చేస్తుందన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, నాయకులు లక్ష్మణ్, మల్లేశం, చంద్రం, జనార్ధన్, బన్సీలాల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిపిఐ నాయకుడు ధర్మభిక్షం 12వ వర్ధంతి వేడుకల్లో పాల్గొని అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



సంకల్ప దీక్ష చేస్తున్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

## రాహుల్‌పై అనర్హత వేటును నిరసిస్తూ సిఎల్పీ నేత భట్టి విక్రమార్క సత్యాగ్రహ దీక్ష

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీపై పార్లమెంట్‌లో అనర్హతవేటు వేయడాన్ని నిరసిస్తూ ఆసిఫాబాద్ మండలం బూరిగూడ గ్రామంలోని పాదయాత్ర క్యాంపు వద్ద సీఎల్పీ నేత సంకల్ప దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జాతిపిత మహాత్మగాంధీ, స్వర్గీయ ఇందిరాగాంధీల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన సంకల్ప దీక్షకు ఉమ్మడి జిల్లా నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చాయి. భట్టి మాట్లాడుతూ అక్రమ కేసులు బనాయించి రాహుల్ గాంధీని జైలు పాలు చేయాలని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రను నిరసిస్తూ సత్యాగ్రహ దీక్షను చేపట్టారు. భారతదేశ ప్రజాస్వామ్యం ప్రమాదకర స్థితిలో ఉందని, అధాని, లలిత మోడి, నీరవ్ మోడీలు ఈ దేశ సంపదను దోపిడి చేస్తుంటే సహకరిస్తున్న మోడీ సర్కారును ప్రశ్నిస్తే, రాహుల్ గాంధీ గొంతు నులిమేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమే అనర్హత వేటు అని ఆయన అన్నారు. బిజెపి పాలిత ప్రాంతమైన సూరత్‌లో రాహుల్ గాంధీపై అక్రమంగా కేసు పెట్టి శిక్ష పడేలా చేసి పార్లమెంట్ నుంచి అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని అన్నారు. ఈ దేశ సంపద అయిన ఎయిర్ పోర్టులు, సీ పోర్టులు, బొగుగన గనులు, ప్రభుత్వ రంగ సంస్థలను ఆధాని గ్రూపులకు ధారా దత్తం చేస్తున్న మోడి విధానం కరెక్ట్ కాదని ప్రశ్నించడం రాహుల్ గాంధీ చేసిన నేరమా అని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఈ దేశంలో ఉన్న సంపద దేశ ప్రజలకే చెందాలని, పాదయాత్ర చేసిన రాహుల్ వచ్చే ఎన్నికల్లో ప్రధాని అవుతాడమో అన్న భయంతో మోడి, అమిత్‌షాలు కుట్రపన్ని ఇలా ఇరికించారని భట్టి విక్రమార్క అన్నారు. రాహుల్ గాంధీ కోసం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాస్వామికవాదులు, లౌకికవాదులు రాజ్యాంగ ప్రేమికులు దృఢసంకల్పంతో పోరాటానికి కదం తొక్కాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ యొక్క సంకల్ప దీక్షలను నిర్వహించడం జరిగింది. సంకల్ప దీక్షలో ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు, మంచిర్యాల డిసిసి అధ్యక్షులు కొక్కిరాల సురేఖ, పిసిసి జనరలన సెక్రటరీ సరస్వతి, ఆసిఫాబాద్ జిల్లా బ్లాక్ కాంగ్రెసన అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

### మంత్రి హరీశ్‌రావుకు ఆర్‌జెడి కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం వినతి

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు, అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌జేడీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు విజ్ఞప్తి చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకన్న, రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు, లవ్‌కుమార్, సంపత్, సంతోష్‌రెడ్డి, పున్నారావులు ఆదివారం మంత్రి నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగానే అతి త్వరలోనే కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణను పూర్తి చేస్తామని మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారని సంఘం నేతలు తెలిపారు. రాష్ట్ర సర్కార్ ఇచ్చిన మాటకు కట్టుబడికాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణను పూర్తి చేస్తామని చెప్పడం తెలంగాణ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని గాదె వెంకన్న తెలిపారు.



ఆదివారం బాగ్‌లింగంపల్లిలో జరిగిన సిఎల్‌సి రాష్ట్ర కమిటీ బహిరంగ సభలో పాల్గొన్న సామాజికవేత్త హిమాన్షుకుమార్, రచయిత చిలుకా చంద్రశేఖర్, సిఎల్‌సి నేతలు ప్రొఫెసర్ లక్ష్మణ్, ఎన్.నారాయణరావు

## ఆదివాసి గ్రామాలపై వైమానిక దాడులను ఆపివేయాలి

### పౌర హక్కుల సంఘం బహిరంగ సభ డిమాండ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 26, ప్రభాతవార్త:** దండకారణ్యంలోని ఆదివాసి గ్రామాలపై వైమానిక దాడులను వెంటనే ఆపివేయాలని వక్తలు డిమాండ్‌చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పౌరహక్కుల సంఘం తెలంగాణ శాఖ, ప్రజాస్వామిక హక్కుల సంఘాల సమన్వయ సంస్థ(సీడీఆర్‌ఓ) సంయుక్త ఆధ్వర్యంలో 'దండకారణ్య ఆదివాసీలపై గగనతల దాడుల్ని ఆపివేయాలి' అంశంపై బహిరంగ సభ సిఎల్‌సి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డంలక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో సామాజికవేత్త హిమాన్షుకుమార్, రచయిత చిలుకా చంద్రశేఖర్, పౌరహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యభారతంలో మోహరించి ఉన్న 7లక్షల భారత సాయుధ బలగాలను ఉపసంహరించాలని, భారత ప్రభుత్వ రాజ్యాంగంలోని 5,6 షెడ్యూళ్ళను, 1996 పెసా చట్టాన్ని, గ్రామ సభ తీర్మాణాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగాన్ని అమలుచేయాల్సిన పాలకులు ప్రాథమిక హక్కుల అణచివేతలో పోటీపడుతూ మధ్యభారతంలో ఆదివాసీల హత్యాకాండకు యుద్ధస్థితిని కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బహుళజాతి కంపెనీల గుప్పెట్లో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం,పాలకుల బంధీలుగా మారిపోయారని, అణచివేతకు అభివృద్ధి సూత్రాన్ని వల్లిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య సఫలతలో నుంచి జరుగుతున్న పరిణామాల పట్లప్రజాస్వామిక వాదులందరు బాధ్యతకు స్పందించాల్సిందేనని కోరారు. నక్సల్ సమస్యను వామపక్ష ఉగ్రవాదంగా చూడటమే సరైంది కాదని, సామాజిక, ఆర్థిక, అసమానతల సమస్యగా గుర్తించకుండా, పరిష్కరించే ప్రయత్నం చేయకుండా అనేక అర్ధ సైనిక, సైనిక, వాయుసేన బలగాలను ఉపయోగించి ఆదివాసీల ఉద్యమాలను అణచివేయాలని అనుకోవడం పూర్తి అప్రజాస్వామిక పరిపాలనగా మనం చూడాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో నిజంగా అంతర్‌యుద్ధంగా ఆదివాసీలపై దాడులను మార్చినట్లయితే దానికి స్పష్టంగా పర్యవేక్షణ కమిటీ అనేది ఒకటి ఉండాలి లేదా అంతర్‌యుద్ధం కానట్లయితే ఆ ప్రాంతంలో ఉన్న 70 క్యాంపుల్లో ఉన్న లక్షలాది సైనిక అర్ధ సైనిక బలగాలను వెంటనే వెనక్కు రప్పించాలని, ఆదివాసీలకు అడవిపై హక్కు ఉందని గుర్తిస్తూ ఉద్యమాలు సాగుతున్నాయని, ఇలా ఆదివాసీల కోసం ఏర్పాటైన పేసా చట్టం, గ్రామ సభ తీర్మాణం, 5వ షెడ్యూల్ అన్ని అమలు కావాల్సిన అవసరం ఉందని, ఆదివాసులపై జరుగుతున్న యుద్ధాన్ని భారత పౌరులుగా ప్రతి ఒక్కరు ఎదురించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# నాటకానికి పూర్వవైభవం తేవాల్సిన బాధ్యత సంస్థలదే

- విశ్రాంత డిజిపి, రసరంజని వ్యవస్థాపక అధ్యక్షుడు హెచ్.జె.దొర
- వైభవంగా ప్రారంభమైన రసరంజని వార్షిక నాటకోత్సవాలు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మార్చి 26, ప్రభాతవార్త :** అలనాడు సమాజానికి మంచిని, ఆలోచనలను, సందేశాలను, ఆహ్లాదాన్ని, ఆనందాన్ని అందించడంలో అందెవేసిన చేయిగా నిలిచిన రంగస్థల నాటకరంగాన్ని కాపాడుకోవాల్సిన, నాటకానికి పూర్వ వైభవాన్ని తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వాలతోపాటు సాంస్కృతిక సంస్థలపై ఉందని, ప్రోత్సహించి ఆదరించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతీఒక్కరిపైనా ఉందన్న విశ్రాంత డిజిపి హెచ్.జె.దొర గత 30 సంవత్సరాలు రసరంజని సంస్థ అందుకు తనవంతు సహాయసహకారాలు అందిస్తూ బాధ్యతను నెరవేర్చుతూ వస్తోందని, మరింతగా ముందుకు పోవాల్సిన అవసరం రసరంజని భుజస్కంధాలపై ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ప్రఖ్యాత సాంస్కృతిక సంస్థ రసరంజని 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నేటి నుండి 28వరకు 3రోజులపాటు రసరంజని నాటకోత్సవం పేరిట నిర్వహిస్తున్న నాటక ప్రదర్శనల ప్రారంభోత్సవ సభకు సాంస్కృతికబంధు సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన ముఖ్యఅతిథిగా విచ్చేసిన హెచ్.జె.దొర విశిష్ట అతిథులుగా డా. దీర్ఘాసి విజయభాస్కర్, రంగస్థల ప్రయోక్త, దర్శకులు డిఎస్ఎన్.మూర్తి, బి.ఎం.రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, రసరంజని అధ్యక్షులు డా. కె.వి.రమణాచారి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. రసరంజని 3రోజుల నాటకోత్సవాల్లో భాగంగా నేటి మొదటిరోజు శ్రీశైలమూర్తి రచన, మోహన్‌సేనాపతి దర్శకత్వంలో రసరంజని రిపర్టరీ సమర్పణలో స్వతంత్రం వచ్చినందుకు దేశంలో ఎవడు బాగుపడ్డాడో చెప్పే రాజకీయవేత్త, డబ్బు ఆశతో అతను చెప్పినట్లు నడుచుకుని జైలుపాలైన ప్రభుత్వాధికారి, రాజకీయవేత్తతో కలిసి డీల్స్‌చేసినందుకు జైలుకొచ్చిన వ్యాపారి, ముందే భవిష్యత్తు ఊహించి భారతీయులకి స్వతంత్రం అక్కరలేదని చెప్పేసిన చర్చిల్, ఈ పద్మవ్యూహంలోకి నడిచి బయటపడలేకపోయిన ఓ పోలీసాధికారి, జైలు వాతావరణానికి ఇమిడిపోయిన అధికారి, ఇమడలేని ఒక ఉద్యోగి... ప్రధాన పాత్రలుగా కె.కె.రెడ్డి, ఎ.రమణమూర్తి, డా. శ్రీజ, డి.బాచి, వినోద్‌కుమార్, నటరాజ్, సంజయ్ ఆచార్య తదితరులు నటించిన ఒక సరికొత్త రాజకీయ వ్యంగ్య నాటకం సిరిమింగిన వెలగపండు నాటకం అద్భుతంగా ప్రదర్శింపబడి ప్రతీఒక్కరినీ ఆలోచింపజేసింది. రెండవరోజు 27న రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రాత్రి 7గంటల నుండి జె.బి.ప్రీస్ట్‌లి రచన, ఎస్.ఎం.బాషా దర్శకత్వంలో మనిషి ఎంత ధనవంతుడైనా, బలవంతుడైనా, అహంకారైనా ఆత్మసాక్షికి సమాధానం చెప్పలేడని, తన అధికారంతో అందరి తలలు తన పాదాలవద్దకు తెచ్చుకొంటాడేమోగానీ తనుమాత్రం ఆత్మసాక్షిముందు తల వంచవలసిందేనన్న కథాంశంగా ద ఇంపోస్టర్స్ (అంతా నిజమే చెబుతారు) నాటక ప్రదర్శన; ఆఖరిరోజు 28న ఫణీశ్వర్నాథ్ రేణు' కథామూలం, డా. వెంకట్ గోవాడ నాటకీకరణ, సంతోష్ సురభి దర్శకత్వంలో కర్టెన్‌కాల్ థియేటర్ వారి సందేశాత్మక నాటకం పెట్రోమాక్స్ పంచాయతీ ప్రదర్శింపబడతాయని నిర్వాహకులు తెలిపారు.



జ్యోతిప్రకాసనంచేసి 30వ వార్షికోత్సవ రసరంజని నాటకోత్సవాలను ప్రారంభిస్తున్న హెచ్.జె.దొర, సారిపల్లి, డా. కె.వి.రమణాచారి, విజయభాస్కర్, మూర్తి, బిఎం.రెడ్డి తదితరులు



విజేత తెలంగాణ జట్టుతో ఎఐసిసి నేతలు

## డే అండ్ నైట్ క్రికెట్ మ్యాచ్ తెలంగాణ జట్టు విజేత

### ఉత్కంఠభరితంగా జరిగిన క్రికెట్ మ్యాచ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 26, ప్రభాతవార్త:** క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బారత్ జోడో అండర్-19 ఆల్ ఇండియా క్రికెట్ డే/నైట్ చాంపియన్‌షిప్‌ను తెలంగాణ జట్టు కైవసం చెసుకుంది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎఐసిసి నేత, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావుఠాక్రే, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, కే ంద్ర మాజీ సహాయ శాఖ మంత్రి తారీక్‌అన్వర్, ఎఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు తదితరులతో కలిసి బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఠాక్రే మాట్లాడుతూ భారత్ జోడో సఫరత్ చోడో అనే నినాదంతో ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ ప్రజల మనసులను దోచుకుంటున్నారని చెప్పారు. ఎల్‌బి స్టేడియంలో జరిగిన డే అండ్ నైట్ ఫైనల్ మ్యాచ్‌లో తమిళనాడు వర్సెస్ తెలంగాణ ఉత్కంఠ భరితంగా సాగింది. చివరికి తెలంగాణ జట్టు నాలుగు వికెట్ల తేడాతో నిలిచింది. తమిళనాడు జట్టు 15 ఓవర్లతో 100/8 సాధించింది. తెలంగాణ జట్టు 101/6 14.4 విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు సయ్యద్ సాదిక్‌పాషా, జనరల్ సెక్రటరీ అమర్‌జీత్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ షంబుల శ్రీకాంత్‌గౌడ్, ఆది అవినాష్, రజినీకాంత్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్ సక్సెస్

అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో పాటు స్వదేశీ, విదేశీ శాస్త్రవేత్తలు, ప్రముఖులు శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ ప్రయోగాన్ని వీక్షించారు. పూర్తి కమర్షియల్ ప్రయోగం కావడంతో భారత్‌కు భారీగా డాలర్ల పంట పండినట్లయింది. ఇదే తరహా ప్రయోగం గత ఏడాది అక్టోబర్ 23న శ్రీహరికోట నుంచే చేపట్టారు. అప్పుడు వన్‌వెబ్ కంపెనీకే చెందిన 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చారు. ఆదివారం నాటి ప్రయోగంలో మరో 72 ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించడంతో న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్‌తో వన్‌వెబ్ మొదటి ఒప్పందం రెండు దఫాలుగా విజయవంతం అయ్యింది. తద్వారా వన్‌వెబ్ కంపెనీ రూ.వెయ్యి కోట్లను చెల్లించినట్లుగా చెప్తున్నారు. ఇప్పటికి వన్‌వెబ్ సంస్థ ప్రపంచంలోని వివిధ అంతరిక్ష కేంద్రాల నుంచి 18 సార్లు తమ కమ్యూనికేషన్ శాటిలైట్లను ప్రయోగించి ఉన్నారు. అందులో భారత్ భాగం కూడా ఉంది. ఈ వన్‌వెబ్‌తో మన దేశానికి చెందిన ఒక సంస్థ కూడా భాగస్వామిగా ఉండటం విశేషం.

**అలవోకగా అంతరిక్ష యానం**

తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఆదివారం ఉదయం ప్రయోగించిన ఎల్‌విఎం3-ఎం3 రాకెట్ అలవోకగా అంతరిక్ష కక్ష్యకు చేరుకుంది. శాస్త్రవేత్తలు ముందుగా నిర్దేశించినట్లే ఈ రాకెట్ ప్రయాణం సాగింది. మొదట రాకెట్‌లోని ఒక్కొక్కటి 200 టన్నుల బరువు ఉన్న ఘన ఇంధన బూస్టర్లు మండుకున్నాయి. ఆ వెంటనే రాకెట్ నిటారుగా ఎగిరింది. అనంతరం ఎల్110గా పిలిచే మధ్య ద్రవ ఇంధన దశ అంటుకోవడంతో రాకెట్ వేగం పెరిగింది. ముందుగా ద్రవ ఇంధన మోటార్లు విడిపోగా, అనంతరం ద్రవ ఇంధన దశ కూడా ముగిసింది. అయితే కీలకమైన 25 టన్నుల క్రయోజనిక్ ఇంధనం ఉన్న మూడవ దశ సుదీర్ఘంగా సాగింది. ఈ దశఅంతరిక్షంలో చేరిన తర్వాత 36 ఉపగ్రహాలను ఒక్కోసారి నాలుగేసి చొప్పున తొమ్మిది భాగాలుగా విడిచిపెట్టడం విశేషం. ఈ దశ మీదనే శాస్త్రవేత్తలు ఊపిరిబిగబట్టి వీక్షించారు.

**సమాచారం ఆలస్యంగా..**

అంతరిక్షంలోని 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న సర్క్యులర్ లోఎర్త్ ఆర్బిట్‌లో రాకెట్ మూడవ దశతో కూడిన 36 ఉపగ్రహాలు ప్రవేశించడానికి 20 నిమిషాల సమయం పట్టింది. ఆ సమయంలో మొదటగా అందులోని నాలుగు ఉపగ్రహాలను క్షేమంగా జారవిడిచిన దృశ్యాలు ఆన్‌బోర్డు కెమెరాల ద్వారా శాస్త్రవేత్తలకు సమాచారం అందింది. ఆ వెంటనే మరో నాలుగు ఉపగ్రహాలు కూడా అదేవిధంగా ప్రవేశించాయి. ఆ సమయాన ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌తో పాటు పలువురు శాస్త్రవేత్తలు ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. అయితే అనంతరం మళ్లీ మళ్లీ నాలుగు ఉపగ్రహాలు చొప్పున ఖచ్చితమైన ఆర్బిట్‌లో ప్రవేశించే దృశ్యాలు చూడటం ఆలస్యమైంది. ఇది గతంలో జరిగిన ఇదే తరహా ప్రయోగంలోనూ చోటుచేసుకుంది. భూకేంద్రాలు కాకుండా ఈ అంతరిక్ష కక్ష్యకు దగ్గరగా ఉండే సముద్రంలో ఏర్పాటు చేసిన గ్రౌండ్ స్టేషన్లకు సిగ్నల్స్ అందిన తర్వాత ఉపగ్రహాలన్నీ విజయవంతమైనట్లు లెక్కిస్తారు. ఆదివారం రాకెట్ ప్రయోగించిన అనంతరం మొదట 16 ఉపగ్రహాలు క్షేమంగా కక్ష్యకు చేరిన తర్వాత మిగిలినవి అదే తరహాలో కక్ష్యలో ప్రవేశించి ఉంటాయన్న నమ్మకంతో శాస్త్రవేత్తలు ప్రయోగం విజయవంతమైనట్లు ప్రకటించారు. అనంతరం 10 గంటల 20 నిమిషాల సవయానికి మిగిలిన 20 ఉపగ్రహాలు కూడా ఐదు దశల్లో కక్ష్యలోకి చేరి ఈ ప్రయోగం సంపూర్ణంగా సక్సెస్ అయినట్లు గుర్తించారు. అప్పుడే ఇస్రో కూడా దీన్ని అధికారికంగా ప్రకటించింది.

**క్రయోజనిక్ దశతో చంద్రయాన్‌కు ఊపు: సోమనాథ్**

ఆదివారం జరిగిన రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో పాటు క్రయోజనిక్ దశ కక్ష్య పెంపును ప్రత్యేకంగా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ కొనియాడారు. ఈ క్రయోజనిక్ దశ పనితీరు మరింత మెరుగుపడటం వల్ల త్వరలో జరగనున్న చంద్రయాన్ ప్రయోగానికి ఇది తమకు సరికొత్త బలాన్ని తీసుకొచ్చిందని చెప్పారు. అతి త్వరలోనే షార్ నుంచి జరపనున్న చంద్రయాన్-3 ప్రయోగంలోనూ క్రయోజనిక్ దశ కీలకం కానుందని ఛైర్మన్ పేర్కొన్నారు. ప్రభుత్వం, ప్రత్యేకంగా ప్రధాని మోడీ సహకారంతో ఇటువంటి భారీ ప్రయోగాలు, కమర్షియల్ ప్రయోగాలు విజయవంతంగా జరుపుతున్నామని ఆయన చెప్పారు. ఎస్200 మోటార్ల అభివృద్ధి, పదేపదే ప్రయోగించుకోవడానికి అవకాశం కలిగిందన్నారు. ఎన్ఎస్ఐఎల్, వన్‌వెబ్ వారు తమ మీద పెట్టిన నమ్మకం ఫలించిందని ఆనందం వ్యక్తం చేశారు.

ఎన్ఎస్ఐఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.రాధాకృష్ణన్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న పలు ప్రయోగాలకు కూడా ఇస్రో ముందుకు వస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రయోగాలు కొన్ని క్లిష్టమైనవిగా ఉండటంతో ఎన్నో సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. మిషన్ డైరెక్టర్ మోహన్‌కుమార్ మాట్లాడుతూ 72 రోజుల వ్యవధిలోనే తాము ఎల్‌విఎం3- ఎం3 రాకెట్‌ను రూపొందించి ప్రయోగించామని, ఇందుకు ఇస్రో ఛైర్మన్‌తో పాటు దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల శాస్త్రవేత్తలు, ప్రత్యేకించి షార్ శాస్త్రవేత్తలు తమకెంతో సహకరించారని చెప్పారు.

## మహిళా ప్రీమియర్‌లీగ్ చాంపియన్ ముంబయి ఇండియన్స్

### ఏడు వికెట్ల తేడాతో పోరాడి ఓడిన ఢిల్లీ కేపిటల్స్



**ముంబయి, మార్చి 26:** మహిళాప్రీమియర్‌లీగ్ 2023 విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో ముంబయి బ్రబౌర్న్ స్టేడియంలో ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన ఢిల్లీ కేపిటల్స్ తొమ్మిది వికెట్ల నష్టానికి 131 పరుగులు చేయగా లక్ష్యాన్ని మరో మూడు బంతులు మిగిలి ఉండగానే మూడు వికెట్లనష్టానికి 134 పరుగులతో ఛేదించింది ఈ క్రమంలో మహిళాప్రీమియర్‌లీగ్ తొలి విజేతగా ముంబయి నిలిచింది. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన ఢిల్లీజట్టులో కెప్టెన్ లానింగ్ 35పరుగులు చేసింది. కానీ తర్వాత మిడిలార్డర్ బ్యాటర్లు తడబడ్డారు. లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కి వచ్చిన శిఖా పాండే 27 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. రాధ యాదవ్ 27 పరుగులుచేసి ఆమెకూడా నాటౌట్‌గానే నిలిచింది. చివరి రెండు ఓవర్లలో 36 పరుగులు రాబట్టిన ఈ జంట ఢిల్లీ కేపిటల్స్‌కి 131 పరుగుల స్కోరును అందించింది. ఒకానొక దశలో తొమ్మిది వికెట్లకు 79 పరుగులతోనిలిచిన ఢిల్లీ టీమ్ చివరకు 131పరుగులుచేసిందంటే దానికి శిఖ, రాధ చివరిలోచేసిన హిట్టింగే కారణం. ముంబయి బౌలర్లలో వాంగ్, మాథ్యూస్ తలా మూడు వికెట్లు తీసారు. కేర్ రెండు వికెట్లు పడగొట్టింది.

## త్వరలో ఐఏఎస్‌ల బదలీలు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** తెలంగాణలో త్వరలో ఐఏఎస్‌ల బదిలీలు జరగనున్నాయి. ఈ బదిలీలకు సంబంధించి ఇప్పటికే కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. ఒకే చోట మూడేళ్లకు పైబడి పనిచేస్తున్న వారికి బదిలీలు తప్పని పరిస్థితి కన్పిస్తోంది. దాదాపు 30 మంది ఐఏఎస్‌ల వరకూ బదిలీలు ఉండనున్నాయి. ఈ బదిలీల్లో ప్రధానంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో ఐఏఎస్‌ల బదిలీలను చేపట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ భావిస్తున్నారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న పలువురు ఐఏఎస్‌లకు అదనపు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. వీటన్నింటికి పూర్తిస్థాయిలో అధికారులను నియమించాలని ప్రభుత్వం భావిస్తోంది.

## నిఖత్‌జరీన్ పసిడి పంచ్

### వరుసగా రెండోసారి పసిడి సాధించిన ఛాంపియన్



**న్యూఢిల్లీ, మార్చి 26 :** ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్‌లో భారత్‌కు మరో పసిడిపతకం దక్కింది. మెగా టోర్నీలో 50 కిలోల విభాగంలోపోటీపడిన తెలంగాణ బాక్సర్ నిఖత్‌జరీన్ ఆదివారం జరిగిన ఫైనల్‌లో వియత్నాం బాక్సర్ న్యూయెన్‌పై 5:0 తేడాతో సులువుగా విజయం సాధించింది. ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో గత ఏడాద ఇకూడ ఆపసిడిని సాధించిన నిఖత్‌జరీన్ వరుసగా రెండోసారి భారత్‌కు పసిడిని అందించింది. అలాగే ఈ టోర్నీలో ఒకటికంటే ఎక్కువసార్లు మెడల్‌సాధించిన రెండో భారత బాక్సర్‌గా నిఖత్‌జరీన్ నిలిచింది.

వాస్తవానికి గత ఏడాది 52 కిలోల విభాగంలో నిఖత్‌జరీన్‌పోటీపడింది. కానీ ఈ ఏడాది 50 కిలోల కేటగిరీలోకి మారిన నిఖత్ అంచనాలకు మించి ప్రదర్శన ఇచ్చింది. తుదిపోరులో గట్టిఫైట్ ఇచ్చింది ఒక్క క్వార్టర్స్‌లోమాత్రమే నిఖత్ కొంత తడబడినా నిలదొక్కుకుంది. తొలిసారి ఫైనల్‌లో ఆడిన న్యూయెన్‌కి నిఖత్ ఈరోజు చుక్కలుచూపించింది. నిఖత్ పంచ్‌ల దెబ్బకి ఏదశలోనూ వియత్నాం బాక్సర్ కోలుకోలేకోయింది. ఇప్పటికే ఆసియా క్రీడలకు అర్హత సాధించిన నిఖత్‌ఝరీన్ 2024 పారిస్ ఒలింపిక్స్‌కి అర్హత సాధించేదిశగా అడుగులువేస్తోంది. కాగా ఈ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నీతు గంగాస్, స్వీటి బూరా శనివారంరెండు పసిడి పతకాలను సాధించారు. 48 కిలోల విభాగంలో పోటీపడిన నీతూ మంగోలియా బాక్సర్ పై 5:0 తేడాతో విజయం సాధించింది. అలాగే 84 కిలోల విభాగంలో పోటీపడిన స్వీటీ చైనా బాక్సర్ వాంగ్ లీనాపై 4:3 తేడాతో గెలుపొందింది. మహిళల వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్ ఇప్పటివరకూ భారత్ 13 స్వర్ణాలు సాధించింది. దిగ్గజ బాక్సర్ మేరీకోమ్ ఆరుసార్లు విజేతగా నిలిచింది.

ఆమె 2002, 2005, 2006, 2008, 2010, 2018లలో పసిడిపతకాలుసాధించింది. అలాగే 2006లో సరితాదేవి, జెన్నీఆర్ఎల్, లేఖ పసిడిపతాలు గెలిస్తే నిఖత్‌జరీన్ 2022, 2023ల్లో పసిడిపతకాలు సాధించింది. స్వీటీ, నీతూలు కూడా ఈఏడాది గోల్డ్‌సాధించారు.

ప్రపంచ ఛాంపియన్‌గా పసిడి పతకం సాధించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తనకెంతో సహకరించిన కోచ్ సపోర్టింగ్ సిబ్బందికి ఆమెప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 50 కిలోల విభాగంలోనూ ఛాంపియన్‌గా వచ్చానని ఆమె అన్నారు. తన ప్రత్యర్థి న్యూఎన్‌టాన్ ఆసియా ఛాంపియన్‌కూడా అయినందున తనకు ఇది అత్యంత కష్టమైన బౌట్‌గా ఉందనిభావించానని, ఇక తన తర్వాత లక్ష్యంఆసియన్‌గేమ్స్ అని నిఖత్ వెల్లడించింది. అక్కడ కూడా వియత్నాం న్యూయేన్‌నే ఎదుర్కొనాల్సి ఉంటుందని ఆసియా క్రీడల్లోను మరింతగా రాణిస్తానని ఆమె తెలిపింది.

## ముంబయి టీమ్‌లోకి ఇంగ్లండ్ పేసర్ ఎంట్రీ!



**ముంబయి, మార్చి 26:** ఐపిఎల్ 2023 ముంగిట ముంబయి ఇండియన్స్ టీమ్‌కి బూస్ట్ లభించింది. మార్చి 31నుంచి ప్రారంభం అవుతున్న ఐపిఎల్‌కు ముంబయి ఇండియన్స్ జట్టులోకి ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ ఎంట్రీ ఇచ్చాడు. గాయం కారణంగాకొన్నినెలలుగా దూరంగా ఉన్న ఆర్చర్ ఐపిఎల్ 2022లో కూడా ఆడలేదు. చివరకు ఈసారి ఎంట్రీ ఇచ్చాడు. గత వేలం సమయానికి ఆర్చర్‌సర్జరీచేయించుకోవడంతో గత ఏడాది టోర్నీలో ఆడలేదు. అయినా కూడా వేలంలో ఎనిమిది కోట్లకు ముంబయి ఇండియన్స్ కొనుగోలుచేసింది. ఆముందుచూపే ఇపుడు ముంబయి టీమ్‌ను ఆదుకున్నది. వెన్నుగాయంతో ఐపిఎల్‌కు పేసర్ బుమ్రాదూరం కావడంతో ఆర్చర్ టీమ్‌లోకి ఎంట్రీ ఇవ్వడంముంబయి ఇండియన్స్‌కు మంచి ఊతం ఇచ్చినట్లయింది. ముంబయి ఇండియన్స్ టీమ్ తన మొదటి మ్యాచ్‌ని రాయల్‌చాలెంజర్స్ బెంగళూరుతో ఏప్రిల్ 2న ఆడనుంది. దాంతో ఇప్పటికే వాంఖడేలో ముంబయి ఇండియన్స్ క్యాంప్ స్టార్ట్ అయింది. తాజాగా జోఫ్రా ఆర్చర్ ఈ శిబిరంలోచేరాడు. ఈమేరకు ఫోటోను ఫ్రాంచైజీ విడుదలచేసింది. ఐపిల్‌లో రాజస్థాన్‌రాయల్స్‌కి గతంలో ఆడిన ఆర్చర్ ఇప్పటివరకూ 35 మ్యాచ్‌లు ఆడి 46 వికెట్లు తీసాడు. గంటకు 140నుంచి 150 కిలోమీటర్ల వేగంతో బంతులు విసిరే జోఫ్రా ఆర్చర్ డెత్ ఓవర్లలో పొదుపుగా బౌలింగ్‌చేస్తాడు.

## స్విస్‌ఓపెన్ సూపర్‌సిరీస్‌లో భారత్‌జోడీకి టైటిల్



**బాసెల్(స్విట్జర్లాండ్), మార్చి 26 :** స్విస్ ఓపెన్ సూపర్‌సిరీస్ 300 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్‌కు డబుల్స్‌లో టైటిల్ దక్కింది. టోర్నీలో ఆరంభంనుంచి మంచి ప్రదర్శన ఇచ్చిన సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్‌శెట్టి జంట ఆదివారం జరిగిన డబుల్స్ ఫైనల్‌లో చైనా ద్వయాన్ని ఓడించి విజేతగా నిలిచింది. వరల్డ్ ఛాంపియన్స్‌లో కాంస్యపతకం గెలిచిన సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్‌శెట్టిజంట ఇటీవల ఆల్ ఇంగ్లండ్ చాంపియన్ షిప్స్‌లోసెకండ్‌రౌండ్‌లోనే ఓటమి పాలయ్యారు. అయితే స్విస్ ఓపెన్ సూపర్‌సిరీస్ 300 బ్యాడ్మింటన్‌టోర్నీలోమాత్రం ఈ జోడీ మంచి ప్రదర్శనతో భారత్‌కి టైటిల్‌ని అందించింది. సెకండ్ సీడెడ్‌గా ఉన్న సాత్విక్ సాయిరాజ్ చిరాగ్‌శెట్టి ఈరోజు ఫైనల్‌లో చైనాకు చెందినరెన్‌చియాంగ్ టాన్‌కియాంగ్‌జంటను 21:19, 24:22 రూపంలో వరుస సెట్లలో ఓడించేసింది. 54నిమిషాలపాటుజరిగిన ఈ ఫైనల్‌లో వరల్డ్‌నంబర్ 21 ర్యాంక్‌లో ఉన్న చైనా జంటని తొలిసెట్‌లో అలవోకగా ఓడించిన భారత్‌జంట రెండోసెట్‌లోమాత్రం కాస్త శ్రమించాల్సి వచ్చింది. ఈసీజన్‌లో భారత్‌కి ఇదే మొదటి టైటిల్‌కావడం విశేషం. సాత్విక్ సాయిరాజ్ చిరాగ్‌శెట్టి జంటకి ఓవరాల్‌గా ఇది ఐదో వరల్డ్‌టూర్ టైటిల్. గత ఏడాది ఇండియా ఓపెన్, ఫ్రెంచ్‌ఓపెన్ టైటిల్స్ గెలిచిన ఈభారత జోడి 2019లో థాయిలాండ్‌ఓపెన్, 2018లో హైదరాబాద్ ఓపెన్ టైటిల్స్ గెలిచింది. 2022లో ఈభారత్‌జంట కామన్వెల్త్‌గేమ్స్‌లో గోల్డ్‌మెడల్‌కూడా గెలిచింది.

## 74 కిలోల విభాగంలో లవ్లీనా బోర్గోహెయిన్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ, మార్చి 26 :** ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌పోటీల్లో భారత బాక్సర్లు పతకాలతో పరుగులు తీస్తున్నారు. ఇప్పటికే భారత్ ఖాతాలో



మూడు స్వర్ణాలు రాగా నాలుగోస్వర్ణం కూడా సాధించింది. 75 కిలోల విభాగంలో ఈశాన్యరాష్ట్రానికి చెందిన లవ్లీనా బోర్గోహెయిన్ స్వర్ణంచేజిక్కించుకుంది. ఆస్ట్రేలియాకు చెందిన కైట్లిన్ పార్కర్‌పై 5:2 తేడాతో విజయంసాధించింది. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య గెలిచిన లవ్లీనా ప్రపంచ ఛాంపియన్‌షిప్ సాధించడం ఇదే తొలిసారి. తాజా విజయంతో మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ నాలుగు స్వర్ణాలు గెలిచినట్లయింది. అంతకుముందే నీతూ ఘంగాస్ మంగోలియా లుత్సాయిఖాన్‌ను చిత్తుచేసింది.

81 కిలోలవిభాగం పోరులో స్వీటీ 4:3 తేడాతో చైనాకు చెందిన వాంగ్ లీనాపై గెలిచింది. ఆదివారం 50 కిలోల విబాగంలో తెలంగాణ సంచలనం నిఖత్‌ఝరీన్ పసిడి పతకం చేజిక్కించుకుంది. వియత్నాంకు చెందిన న్యూయెన్‌టాన్‌పై సులువుగా విజయంసాధించింది. కాగా జరీన్ వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచి అందరినీఆకట్టుకుంది. తెలంగాణప్రతిష్టను ఇనుమడింపచేసింది.



పురస్కార స్వీకర్తలతో పార్వతీశం, భారతి, దైవజ్ఞశర్మ, బ్నిం, రాము, అక్కిరాజు, సుబ్బరాజు తదితరులు

## సంకల్పం బలంగా ఉంటే అనుకున్నది నెరవేరుతుంది : ఓలేటి పార్వతీశం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మార్చి 26, ప్రభాతవార్త :** ఏదైనా పనిని నిర్వర్తించాలన్న సంకల్పం బలంగా ఉంటే అనుకున్నది నిశ్చయంగా నెరవేరుతుందని, ఆరుగురు అతిథులను ఆహ్వానించుకొని ఆరుగురిని పురస్కారాలతో సత్కరించుకోవాలన్నారో ఆహ్వానించిన వారు రాలేకపోయినా వేదిక అందే సంఖ్యలో ఆహ్వానితులుండడం, పురస్కారగ్రహీతలందరూ రావడం అందుకు తార్కాణమే నేటి సభని, సభ షణ్ముఖీన ప్రతిభతో వెలుగొందుతోందని, ఒక ప్రచురణ సంస్థ ఉగాది పర్వదినాన్న ప్రతిభావంతులు నిష్ణాతులైన మహిళామణులను శోభకృత్ ఉగాది పురస్కారాలతో సత్కరించుకోవాలని నిర్ణయం తీసుకోవడం విశేషమని, నిర్వాహక సంస్థ అక్షజు పబ్లికేషన్స్‌కు, విదుషీమణులైన పురస్కార గ్రహీతలను ప్రముఖవక్త, సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం అభినందన పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దాని కేంద్రబిందువు ప్రఖ్యాత కార్టూనిస్టు బ్నిం కావడం ముదావహమని ఆయన అన్నారు. ప్రముఖ రచయిత్రి, భాషాశాస్త్రవేత్త డా. ముక్తేవి భారతి పురస్కార స్వీకర్తల ప్రతిభాపాటవాలను వివరిస్తూ వారిని ఎంతగానో అభినందించారు. సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ మంగళశాసనాలు, శుభాభివందనాలు అందించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో అక్షజు పబ్లికేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరం ఆదివారం ఉదయం శోభకృత్‌నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేయబడిన ఉగాది పురస్కారోత్సవంలో ముఖ్యఅతిథులుగా విచ్చేసిన డా. ఓలేటి పార్వతీశం, డా. ముక్తేవిభారతి, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, అక్కిరాజు సుందర రామకృష్ణ, సుబ్బరాజు, సీనియర్ సంపాదకుడు రాము, బ్నిం తదితరులు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనవేత్త డా. అనంతలక్ష్మి, నృత్యగురువు డా. జొన్నలగడ్డ అనురాధ, హైకోర్టు న్యాయవాది విజయభారతి, కూచిపూడి నృత్యగాయని ముట్నూరి (పసుమర్తి) పావని, ప్రచురణకర్త జ్యోతి వలబోజు, కర్నాటక సంగీత గురువు ప్రఖ్యాజయశ్రీలను కిరీటం, శాలువా, జ్ఞాపిక, నూతన వస్త్రాలతో ఘనంగా సత్కరించి ఉగాది పురస్కారాన్ని ప్రదానం చేశారు. అనంతరం పురస్కారస్వీకర్తలను తమ స్పందనను తెలియజేశారు.

# 'భోళాశంకర్' లేటెస్ట్ అప్‌డేట్

టాలీవుడ్ లెజండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా తమన్నా హీరోయిన్‌గా నటిస్తున్నతాజా చిత్రం 'భోళాశంకర్'. ఈచిత్రంలో కీర్తి సురేష్ మెగాస్టార్‌కు సోదరిగా నటిస్తోంది.. ఈచిత్రం షూటింగ్ దర్శకుడు మోహర్ రమేష్ ఫుల్‌స్వింగ్‌లో కంటిన్యూ చేస్తున్నారు. తాజాగా కీలక సాంగ్స్ ను కూడ యూనిట్ కంప్లీట్ చేసింది. తాజాగా మేకర్స్ ఓ సాలిడ్ అప్‌డేట్‌ను అందించారు..




ప్రస్తుతం ఓ ఇంట్రెస్టింగ్ స్టైలిష్ యాక్షన్ సీక్వెన్స్‌ను తెరకెక్కిస్తున్నట్టు తెలిపారు. ఈ సీక్వెన్స్‌ను ప్రముఖ ఫైట్‌మాస్టర్స్ రామ్‌లక్ష్మణ్ మాస్టర్స్ సారధ్యంలో ప్లాన్ చేస్తున్నట్టు తెలిపారు. అంతేకాదు దీనికి సంబంధించి దర్శకుడు, ఫైట్ మాస్టర్స్ ఓ వీడియోను రిలీజ్ చేశారు. ఆగస్టు 11న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నారు.

## టాటా ఐపిఎల్ 2023 కోసం 'నటసింహా'తో స్టార్ స్పోర్ట్స్ అసోసియేట్

టాటా ఐపిఎల్2023ని టివిలో ప్రసారం చేసేందుకు హక్కులు కలిగిన స్టార్‌స్పోర్ట్స్ క్రికెట్ అభిమానులకు వినోదాన్ని అందించేందుకు స్టార్ హీరో నందమూరి బాలకృష్ణతో భాగస్వామ్యమైంది.. ఎపి, తెలంగాణ వంటి కీలక మార్కెట్లలో క్రికెట్‌ను మరింతగా జనాల్లోకి తీసుకెళ్లంతోపాటు




క్రీడలపట్ల ప్రజాదరణ పెంచుకోవటానికి స్టార్‌స్పోర్ట్స్ చేస్తున్న ప్రయత్నంలో ఈ అసోసియేషన్ ఒక భాగం.. దాదాపు 50 ఏళ్ల తన సినీ ప్రస్థానం ఉన్న బాలకృష్ణకు క్రికెట్ అంటే అభిమానం.. కాగా క్రీడలను, వినోదాన్ని మిక్స్ చేసి ఇన్‌క్రెడిబుల్ యాక్షన్, ఆట అన్‌స్టాపబుల్ ద్వారా స్టార్‌స్పోర్ట్స్ ప్రేక్షకులకు సరికొత్త స్థాయిలో వినోదాన్ని అందించనుంది.. ఇండియాలో అత్యధికంగా వీక్షిస్తున్న

## పదేళ్లకోసారి ఇలాంటి సినిమాలు వస్తాయి

నటుడు ఆదిత్య ఓం గురించి సినీ ప్రేక్షకులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు.. లాహిరి లాహిరి లాహిరి సినిమాతో సినీఎంట్రీ ఇచ్చిన ఆయన ఆ తర్వాత పలు తెలుగు,తమిళ, హిందీ చిత్రాల్లో నటించి హీరోగా, విలన్‌గా తనమార్క్ చూపించారు. 2018లో మాసాబ్ అనే హిందీ చిత్రానికి దర్శకత్వం కూడ వహించారు. తనలోని మరో టాలెంట్‌ను బయటపెట్టారు. తాజాగా రెండు ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నారు. ఇపుడు హీరోగా ఓపెన్ ఫీల్డ్ మీడియా పతాకంపై డాక్టర్ శ్రీపెతకంశెట్టి సతీష్‌కుమార్ నిర్మాతగా ఆడారి మూర్తి సాయి దర్శకత్వంలో తెరకెక్కిన 'దహనం' చిత్రం ఈనెల 31న విడుదలకానుంది. ఈసందర్భంగా టీజర్‌ను



విడుదల చేశారు.. ఆదిత్య ఓం చెప్పే డైలాగ్‌తో ట్రైలర్‌అద్భుతంగా ఉంది.. బైరాగి, పూజారి, ఊరి పెద్ద చుట్టూ జరిగే కథ ఈచిత్రం కథాంశమని ట్రైలర్ చెబుతోంది.. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు వైవిఎస్ చౌదరి మాట్లాడుతూ, ఆదిత్య ఓ నిర్మాతలకు అనుగుణంగా నటిస్తాడని, ఈ పోస్టర్‌ను చూస్తుంటే కళ్లు, కంటిబొమ్మల్లోనూ సంఘర్షణను చూపించారని అన్నారు.. ఎంతో అంకితభావంతో ఆయన పనిచేస్తారని అన్నారు. అందరూ అద్భుతంగా నటించారన్నారు. ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.. ఆదిత్య ఓం మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం సినిమాలు వస్తాయని, కానీ దహనం లాంటి సినిమాను ఏ పదేళ్లకోఒకసారి చూస్తుంటామని అన్నారు. దర్శక, నిర్మాతలకు థాంక్స్ అన్నారు.. ఇది కమర్షియల్ సినిమా కాదని, ప్యాషన్‌తో తీసిన ప్రాజెక్టు అని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు ఆడారి మూర్తి, నిర్మాత డాక్టర్ శ్రీపెతకంశెట్టి సతీష్‌కుమార్, ప్రసన్నకుమార్, డిస్ట్రిబ్యూటర్ ఆదినారాయణ,మాదాల రవి, తమ్మారెడ్డి భరద్వాజ, దామోదర ప్రసాద్, ఎఫ్‌డిసి ఛైర్మన్ అనిల్ కుర్మాచలం, జూపూడి ప్రభాకరరావు తదితరులు ప్రసంగించారు.

## 'పోలీస్ స్టేషన్ ప్రైవేట్ లిమిటెడ్'

మంత్ర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై హీరో రక్షిత్ అట్లూరి, గొల్లపాటి నాగేశ్వరరావు దర్శకత్వంలో విశ్వేశ్వరశర్మ, రాజరాయ్‌లు నిర్మిస్తున్న చిత్రం పోలీస్ స్టేషన్ ప్రైవేట్ లిమిటెడ్.. చిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో జరిగాయి. ఈసినిమా తొలి సన్నివేశానికి కార్తికేయ డైరెక్టర్ చందు మొండేటి క్లాప్ ఇచ్చారు. ప్రముఖ నిర్మాత ప్రసన్నకుమార్ కెమెరా స్విచ్చాన్ చేశాను.. పూజా కార్యక్రమాల అనంతరం యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. చిత్ర దర్శకుడు నాగేశ్వర



రావు మాట్లాడుతూ, ఈసినిమా కథ చాలా కొత్తగా ఉంటుందన్నారు. ఇలాంటి కథతో ఏసినిమా రాలేదన్నారు. కొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న సస్పెన్స్ యాక్షన్‌డ్రామా అననఆనరు. పోలీసు నేపథ్యంలో ఈసినిమా ఉంటుం దన్నారు. ఏప్రిల్ 15 నుంచి ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందని అన్నారు. హీరో రక్షిత్ మాట్లాడుతూ, డిఫరెంట్‌కాన్సెప్ట్‌తో వస్తున్న చిత్రమన్నారు. ఈ మూవీ అన్నివర్గాల వారిని అలరిస్తుందనే నమ్మకం ఉందన్నారు.. ఒక మంచి టీమ్‌తో కలిసి చేస్తున్న చిత్రమన్నారు. నిర్మాత విశేశ్వరశర్మ మాట్లాడుతూ, మా డైరెక్టర్ ఒక కొత్త కాన్సెప్ట్‌తో కథాంశంతో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు. కథ చాలా బాగుంటుందని అన్నారు. త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామన్నారు.. యుఅండ్ఐ అధినేత పద్మనాభరెడ్డి తదితరులు మాట్లాడారు.




**మహేష్‌బాబు-త్రివిక్రమ్ హ్యాట్రిక్ కాంబో**

## అసలుసిసలైన సంక్రాంతి మూవీగా ..

సూపర్‌స్టార్ మహేష్‌బాబుతో ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో గతంలో 'అతడు', 'ఖలేజా' వంటి క్లాసిక్ హిట్స్ సంగతి తెలిసిందే.. ఇపుడు వీరిద్దరి కలయికలో రాబోతున్న హ్యాట్రిక్ మూవీ 'ఎస్ఎస్ఎంబి 28' (వర్కింగ్ టైటిల్).. ప్రముఖ నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌లో ఎస్.రాధాకృష్ణ (చినబాబు) భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో పూజాహెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం ప్రకటించినటప్పటి నుంచి ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పాడ్డాయి.. ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది.. తాజాగా ఈచిత్రం కొత్త విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్‌చేశారు.. ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్న ఈచిత్రం సంక్రాంతికానుకగా 2024 జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయబోతున్నట్టు తెలుపుతూ యూనిట్ ఆదివారం సాయంత్రం ఓకొత్త పోస్టర్‌ను విడుదల చేసింది.. సూపర్‌స్టార్ సరికొత్త మాస్ అవతార్‌లో జనవరి 13, 2024 నుంచి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో అలరించనున్నారు..అంటూ మేకర్స్ విడుదలచేసిన పోస్టర్ అసలు సిసలైన సంక్రాంతి సినిమాను తలపిస్తూ విశేషంగా ఆకట్టుకుంటోంది. పోస్టర్‌ను చూస్తుంటే ఇది మిర్చి యార్డులో జరిగే యాక్షన్ సన్నివేశమని తెలుస్తోంది.. మిర్చియార్డులో కొందరికి బుద్ధిచెప్పి.. కళ్లద్దాలు, నోట్లో సిగరెట్‌తో గుంటూరు మిర్చి ఘాటుని తలపిస్తూ స్టైల్‌గా నడిచొస్తున్న మహేష్ బాబు మాస్‌లుక్ ఆకట్టుకుంటోంది.. తమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.




న్యూ ఫొటో లుక్: తమన్నా భాటియా

## భోజ్‌పురి నటి హోటల్ గదిలో ఆత్మహత్య



భోజ్‌పురి నటి ఆకాంక్ష దుబే ఆత్మహత్యకు పాల్పడింది.. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఓ హోటల్‌లో ఆమె ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. రాత్రి షూటింగ్ ముగించుకుని ఆమె హోటల్‌కు చేరుకుందని సిబ్బంది తెలిపారు. అయితే ఆకాంక్ష మరణానికి కొన్ని గంటల ముందు ఓ వీడియో సాంగ్ స్వయంగా తనే సోషల్ మీడి యాలో షేర్ చేసింది.. ఆకాంక్ష సింగ్ 1997 అక్టోబర్ 21న యుపిలోని మీర్జాపూర్‌లో జన్మిం చింది.. సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈమెకు డ్యాన్స్‌ఎంతో ఇష్టం.. ఇన్‌స్టాలోరీల్స్ చేసేవారామె. ఇన్‌స్టాలో ఆమెకు దాదాపు 17 లక్షలమంది ఫాలోవర్లు ఉన్నారు.

## 'శాకుంతలం' 3డీ ట్రైలర్ లాంచ్ డేట్



స్టార్ హీరోయిన్ సమంత రూత్‌ప్రభు ప్రధానపాత్రలో నటిస్తున్న చిత్రం 'శాకుంతలం' గుణశేఖర్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రంపై ఇప్పటికే సర్వత్రా ఆసక్తి నెలకొంది.. ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రానికి సంబంధించి 3డి ట్రైలర్ రిలీజ్ డేట్‌పై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈట్రైలర్‌లాంచ్ ఈవెంట్ తేదీ, ప్రదేశాన్ని ఫిక్స్‌చేశారు. మార్చి 28న సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌లలోని ప్రసాద్ ఐమ్యాక్స్‌లో రిలీజ్ చేయనున్నారు.. దేవ్ మోహన్ కీలకపాత్రలో నటించారు. ఈచిత్రాన్ని గుణ టీం వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ నిర్మింస్తున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఏప్రిల్ 14న వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

## షూటింగ్ పార్ట్ కంప్లీట్ చేసిన పవర్‌స్టార్

పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్, సాయిధరమ్‌తేజ్ తొలిసారిగా కీలక పాత్రల్లో కలిసి నటిస్తున్న తాజా చిత్రం ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. సముథ్రఖని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ తమిళంలో మంచి విజయం అందుకున్న 'వినోదయ సిత్తం'కు ఇది తెలుగు రీమేక్ చిత్రం.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ నిర్మిస్తోంది.. ఈచిత్రం లో కేతిక శర్మ, రోహిణి, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, సుబ్బరాజు, ప్రియా ప్రకాష్ వారియర్,రాజా చెంబోలు ఇతరపాత్రల్లో నటిస్తు



న్నారు. తాజాగా టాలీవుడ్ సమా చారం ప్రకారం ఈమూవీలో ఆదివారంతో పవన్‌కల్యాణ్ తన పార్ట్ షూటింగ్‌ను కంప్లీట్ చేసినట్టు తెలిసింది.. ఈ చిత్రం కోసం ఏకంగా 22 రోజులు డేట్స్ కేటాయించారని తెలిసింది.. ఇదిలా ఉండగా పవన్‌కి దర్శకుడు సముద్రఖని ఒక సన్నివేశం విషయమై సూచనలిస్తున్న ఫొటో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఈచిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. జూలై 28న ఈచిత్రం గ్రాండ్‌గా విడుదలకానుంది.

## కిరణ్ అబ్బవరం 'మీటర్' ట్రైలర్ డేట్ ఫిక్స్

యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో కిరణ్ అబ్బవరం 'వినరో భాగ్యము విష్ణు కథ' మూవీతో తన కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ అందుకున్నారు.. ఇపుడు ఓ మాస్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆ చిత్రమే 'మీటర్'.. ఈచిత్రాన్ని దర్శకుడు రమేష్ కాదూరి



తెరకెక్కిం చారు.. కోలీవుడ్ యంగ్ హీరోయిన్ అతుల్య రవి నటిస్తోంది.. అలాగే ఆమె ఈ చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వనుంది. ఈసినిమాపై సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈచిత్రానికి సంబం ధించిన ట్రైలర్‌ను ఈనెల 29న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఆల్‌రెడీ టీజర్‌తో సరికొత్త మాస్ టోన్ చూపించిన మేకర్స్ ఇపుడు ట్రైలర్‌తో ప్రేక్షకులకు ట్రీట్ ఇవ్వనున్నారు. సాయికార్తీక్ సంగీతం అందిస్తున్నారు. క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణం వహిస్తోంది.. ఈచిత్రాన్నిమైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకు

## 'మేమ్ ఫేమస్' టీజర్

లహరి ఫిల్మ్స్,చాయ్‌బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి నిర్మిస్తున్న మరో ఆసక్తికరమైన చిత్రం మేమ్ ఫేమస్.. ఇటీవల ఫస్ట్‌లుక్ విడుదలైంది.. సుమంత్ ప్రభాస్ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. అంతేకాదు దర్శకత్వం వహిస్తున్నారు. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, సార్య, సిరి రాసి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. అనురాగ్‌రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. తెలంగాణ మంత్రి మల్లారెడ్డిముఖ్యఅతిథిగా పాల్గొని టీజర్‌ను విడుదల చేశారు. ఒక గ్రామంలోని ముగ్గురు



నిర్లక్ష్యపు స్నేహితులు తమ తల్లిదండ్రులు తిడుతున్నప్పటికీ జీవితాన్ని పూర్తిగా ఆస్వాది స్తుంటారు.. ఆ ముగ్గురూ ఫేమస్ పదాన్ని తరచుగా వాడుతుంటారు. వారు ఫేమస్ కాదు ఫేమస్ చేయమని చెబుతుంటారు.. టార్న్ జీన్స్ ఎపిసోడ్ 13వ రోజు వేడుక, ఒక ఫంక్షన్‌లో ఫొటో గ్రాఫ్‌లకు ఫోజులివ్వటంతో టీజర్‌లోని వినోద్మాతకంగా ఉన్నాయి.. మేమ్ ఫేమస్ నాన్‌స్టాప్ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందనితెలుస్తోంది. సుమంత్ ప్రభాస్, మణిఏగుర్ల, మౌర్య చౌదరి స్నేహితులుగా నవ్వులు పూయించారు. సినిమాకు దర్శకత్వం వహించిన సుమంత్ ప్రభాస్ వినోదానికి తగినంత స్కోప్ ఉన్న సబ్జెక్టును ఎంచుకున్నారు. శ్యామ్ దూపాటి సినిమాటోగ్రఫీ అందించారు.. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ, ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరు కుంటున్నానని అన్నారు. కష్టపడితే ఆటోమేటిక్‌గా ఫేమస్ అవుతారని అన్నారు.. ట్రైలర్ అద్భుతంగా ఉందన్నారు. కార్యక్రమంలో సుహాస్, సుమంత్ ప్రభాస్, అనురాగ్, శరత్, చంద్రు మనోహర్ మాట్లాడారు. ఈచిత్రాన్ని జూన్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు.



# వేసవి కాలంలో వాటర్‌మెలన్ !

వేసవిలో ఒంట్లో నీరు తగ్గి నిస్సత్తువ ఆవహిస్తుంది. అలాంటప్పుడు వాటర్‌మెలన్ తింటే ఒంటికి చల్లదనంతోపాటు శక్తి అందుతుంది. నీటితో నిండిన ఈ పండు ఆరోగ్యంతోపాటు అందాన్ని పెంచుతుంది. వర్కవుట్ తరువాత స్నాక్‌గా తింటే సత్వరమే శక్తి వస్తుంది.
ఈ సీజన్‌లో తినదగ్గ పండ్లలో ఒకటైన పుచ్చకాయ వల్ల కలిగే లాభాలివి..

- వేసవిలో ఎండ తాపానికి ఒంట్లో కోల్పోయిన నీరు పుచ్చకాయ తినడంతో తిరిగి చేరుతుంది. దాంతో డీ హైడ్రేషన్ సమస్య ఎదురవ్వదు.
- విటమిన్ ఎ ఎక్కువ మోతాదులో ఉన్నందున కంటికి ఎంతో మంచిది.
- దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధకశక్తిని పెంచి ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణనిస్తాయి.
- సహజ చక్కెరలతో కూడిన వీటిలో కొలెస్ట్రాల్ క్యాలరీలు తక్కువ.
- పుచ్చకాయ తింటే చిగుళ్ల ఆరోగ్యంగా ఉంటాయి. జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది.
- వాటర్‌మెలన్‌లోని విటమిన్ సి గుండె కండరాలు గట్టిపడడాన్ని నిరోధిస్తుంది. ఫలితంగా రక్తపీడనం అదుపులో ఉంటుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.
- పుచ్చకాయలోని లైకోపిన్ అనే శక్తిమంతమైన యాంటీ ఆక్సిడెంట్ పురుషుల్లో ప్రోస్టేట్ కేన్సర్ ముప్పును తగ్గిస్తుంది.
- విటమిన్ బి1 ఎక్కువ మోతాదులో ఉండే వీటిని తింటే నాడీవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది.
- టేబుల్ స్పూన్ చొప్పున పుచ్చకాయ రసం యోగర్ట్ కలిపి ముఖానికి రుద్దుకుంటే చర్మం తాజాదనాన్ని పొందుతుంది.
- వీటిలోని అరుదైన అమినో ఆమ్లం సిట్రుల్లిన్, అర్జినిన్‌లు రక్తప్రసరణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి.
- వర్కవుట్ తరువాత స్నాక్‌గా వాటర్‌మెలన్ తింటే కండరాల అలసట తగ్గుతుంది. చెమట రూపంలో కోల్పోయిన మెగ్నీషియం తిరిగి చేరడంతో ఎనర్జీ నిండుతుంది.
- వాటర్ మెలన్‌లోని బీటా–రకిప్టోక్జాంతిన్ కీళ్లలో వాపును నివారిస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్ వచ్చే అకాశాల్ని తగ్గిస్తుంది. ❑

# మహిళలే మహిళలకు అండగా..



మహిళల్ని హింసించడం, వారి హక్కుల్ని కాలరాయడం.. ఉత్తరాదిన చాలా గ్రామాల్లో మహిళల పట్ల ఇలాంటి పరిస్థితే కనిపిస్తుంది. సరిగ్గా 17 ఏళ్ల క్రితం ఇలాంటి సంఘటనే ఒకటి చూసింది ఉత్తర ప్రదేశ్‌కు చెందిన సంపత్‌పాల్ దేవి. భర్త, అత్తింటి వారి చేతుల్లో దెబ్బలు తింటూ హింసను మౌనంగా భరిస్తోన్న ఆ మహిళ వేదన ఆమెను ఆలోచింపజేసింది. ఈ ఆలోచన ల్లోంచి పుట్టిందే 'గులాబీ గ్యాంగ్'. 'మహిళలే మహిళలకు అండగా నిలబడగలర'న్న సిద్ధాంతాన్ని చాటుతూ మహిళా సాధికారత దిశగా ముందుకు సాగుతోన్న ఈ కమ్యూనిటీ ప్రస్తుతం దేశంలోనే కాదు. ప్రపంచవ్యాప్తంగా పాపులరైంది. ఒక ఇప్పుడు మరో ఘనతను సొంతం చేసుకుందీ మహిళా గ్యాంగ్. మహిళా సాధికారతను చాటేలా వీరు ధరించే గులాబీ రంగు చీరకు తాజాగా అరుదైన గుర్తింపొచ్చింది. త్వరలోనే ఈ చీరను లండన్‌లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'ది డిజైన్‌మ్యూజియం'లో ప్రదర్శించనున్నట్లు ప్రకటించడం విశేషం. ఈ నేపథ్యంలో సంపత్‌పాల్ ప్రారంభించిన ఈ మహిళా కమ్యూనిటీ గురించి కొన్ని విశేషాలు మీకోసం.. !

ఉత్తరప్రదేశ్‌లోని తైరీ అనే గ్రామంలో పుట్టి పెరిగిన సంపత్‌పాల్.. పెళ్లి తర్వాత చిత్రకూట్ జిల్లా రౌలీ అనే గ్రామంలో స్థిరపడింది. అక్కడ పురుషాధిపత్యం ఎక్కువ భర్త, అత్తింటి వారి చేతుల్లో గృహహింస, ఇతర వేధింపులతో సతమతమవుతూ అక్కడి కొందరు మహిళలు నిత్యం నరకం చూస్తుంటారు. ఓసారి ఓ మహిళ ఇలాగే వేధింపులకు గురవడం ప్రత్యక్షంగా చూసింది సంపత్‌పాల్.

**ఆ వేధింపులకు చలించిపోయి...** ఓ భర్త తన భార్యను కనికరం లేకుండా గొడ్డును బాదినట్లు బాదుతున్నాడు. ఆమె వద్దని వేడుకున్నా తన హింసను మాత్రం ఆపట్లేదతను. అయితే మరుసటి రోజు అదే మహిళ మరో ఐదుగురు మహిళతో కలిసి వచ్చి కర్రలతో తన భర్తపై దాడి చేయడంతో ఆమె ధైర్యాన్ని చూసి కంగుతినడం ఆ భర్త వంతైంది. నిజానికి ఆ బాధితు రాలి వెనకున్న ఆ ధైర్యం మరెవరో కాదు సంపత్‌పాల్. చిన్నతనం నుంచి ఆమెలో మహిళాభ్యుదయ భావాలు ఎక్కువ. ఆ మహిళ ఒక్కర్తే కాదు.. తనలాగే చాలామంది ఇలాంటి హింసను మౌనంగా భరిస్తున్నారని తెలుసుకున్న ఆమె. ఇలాంటి మహిళలందరినీ అపర కాళీలుగా మార్చాలనుకుంది. మహిళల అణచివేతకు చరమగీతం పాడుతూ.. వారి హక్కుల్ని పరిరక్షించే గొంతుక కావాలనుకుంది. ఈ ఆలోచనలే ఆమెను 2006లో 'గులాబీ గ్యాంగ్' పేరుతో మహిళా కమ్యూనిటీని ప్రారంభించేలా చేశాయి. ఆపై క్రమంగా పదుల సంఖ్యలో మహిళలు ఈ బృందంలో చేరడంతో నెలల వ్యవధిలోనే ఇది బలమైన మహిళా కమ్యూనిటీ ఎదిగింది.



**స్వీయ రక్షణ విద్యలు ......** 'మహిళలే మహిళలు అండగా నిలబడగలుగుతారు. అన్ని విషయాల్లో వారిని ముందుండి నడిపించగలుగుతారు..' అనే సిద్ధాంతాన్ని నమ్ముతారు సంపత్‌పాల్. ఇదే సూత్రాన్ని తన 'గులాబీ గ్యాంగ్' బృందానికీ వర్తింపజేస్తున్నారామె. ఈ 17 ఏళ్ల వ్యవధిలో తన మహిళా కమ్యూనిటీని దేశంలోని ప్రతి రాష్ట్రానికి విస్తరించడమే కాదు. ఇతర దేశాల్లోనూ ఏర్పాటుచేసి.. అక్కడి మహిళలకూ అండగా నిలుస్తున్నారామె. ఈ క్రమంలో పలు కార్యక్రమాల ద్వారా.. స్వీయ రక్షణ విద్యలతో స్త్రీలతో ధైర్యాన్ని, బలాన్ని నింపడమే కాదు.. మహిళా హక్కుల పైనా వారిలో అవగాహన పెంచుతున్నారు. ప్రస్తుతం ఈ మహిళా కమ్యూనిటీలో సుమారు 11 లక్షలకు పైగా మహిళలు సభ్యులుగా ఉన్నారు. వీరందరికీ ఓ యూనిఫాం కూడా పెట్టారు సంపత్‌పాల్. గులాబీ రంగు చీర, అదే రంగు బ్లౌజ్‌తోపాటు లాఠీ సైజులో ఉన్న ఓ కర్ర కూడా అందిస్తున్నారామె. ఆ బృందంలో భాగమైన మహిళలకు ఈ కర్రతో స్వీయ రక్షణ పాఠాలు కూడా చెబుతున్నారీ డేరింగ్ లేడీ.

**ఆమె ధైర్యానికి మచ్చు తునకలు ...** స్త్రీలపై ఎక్కడ అన్యాయం జరిగినా సహించేది లేదం'టోన్న సంపత్‌పాల్.. తనదాకా వచ్చిన సమస్యల్ని ధైర్యంగా ఎదుర్కొంటుంటారు. ఓసారి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లిన ఆమెపై అక్కడి పోలీస్ అధికారి ఒకరు దుర్భాషలాడి దాడి చేయబోయాడు. దాంతో ఆమె తన లాఠీతో అతనికి బుద్ధి చెప్పింది. ఇక మరో సందర్భంలో తన ఊరి రోడ్ల దుస్థితి గురించి ఓ ప్రభుత్వ అధికారిని నిలదీసి.. అత్యవసరంగా వాటిని మరమ్మతు చేయించడంలో కీలక పాత్ర పోషించింది. ఇలా ఆమె తన ధైర్యంగా ఎదుర్కొంటుంటారు. ఓసారి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లిన ఆమెపై అక్కడి పోలీస్ అధికారి ఒకరు దుర్భాషలాడి దాడి చేయబోయాడు. దాంతో ఆమె తన లాఠీతో అతనికి బుద్ధి చెప్పింది. ఇక మరో సందర్భంలో తన ఊరి రోడ్ల దుస్థితి గురించి ఓ ప్రభుత్వ అధికారిని నిలదీసి.. అత్యవసరంగా వాటిని మరమ్మతు చేయించడంలో కీలకపాత్ర పోషించారు. ఇలా ఆమె తన ధైర్యాన్ని ప్రదర్శిస్తూ తోటి మహిళల్లో స్ఫూర్తి నింపిన సంఘటనలు చాలానే ఉన్నాయి. ❑

## చెలి చిట్కా

మసాలా దినుసులను వేయించి పొడిచేసి పెట్టుకుంటే ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. ❑



# వీటితో గుండెకు చేటు!

వెజ్ అయినా.. నాన్ వెజ్ అయినా ఫ్రై చేసినం అంటే చాలా.. నోరూరిపోతుంది. ఫ్రై టేస్ట్‌నచ్చని వాళ్ల తక్కువమందే ఉంటారు. ఫ్రై మంచిది కాదని చెప్పినా వినకుండా లాగించేస్తుంటారు. రీసెంట్‌గా ఒక స్టడీ 'ఫ్రైడ్ ఫుడ్ తింటే.. గుండెకు ప్రమాదం.. స్ట్రోక్ కూడా రావొచ్చు.' అని వార్నింగ్ ఇచ్చింది. ఫ్రై చేసిన ఫుడ్ తింటే గుండె సమస్యలు వస్తాయని చాలామందికి తెలుసు అయితే, ఇది సాధారణ గుండె సమస్యలతోనే ఆగి పోదట! ఫ్రై చేసిన ఫుడ్ తినడం పెరిగేకొద్దీ.. స్ట్రోక్ వచ్చే చాన్స్ కూడా పెరిగిపోతుందని ఈ స్టడీలో బయటపడింది. మరీ ముఖ్యంగా వెస్టర్న్ ఫుడ్స్ కూడా ఆరోగ్యాన్ని పాడుచేస్తాయని వెల్లడైంది. ఐదు లక్షల మంది గుండె ఆరోగ్యాన్ని, ఫుడ్ హ్యాబిట్స్‌ని రికార్డ్‌చేసి ఈ స్టడీ చేశారు. ఇందులో 36 వేలమందికి హార్ట్ ఎటాక్ లేదా స్ట్రోక్ రిస్క్ పెరిగినట్టు కనుక్కున్నారు. వీళ్లంతా ఫ్రైడ్ ఫుడ్ మెతాదుకు మించి తీసుకునేవాళ్లే అని రెసెర్చర్స్ తేల్చారు. వీళ్లందరి మెడికల్ హిస్టరీని తొమ్మిదిన్నర ఏళ్లు స్టడీ చేసి ఈ నిర్ధారణకు వచ్చారు. 'నేషనల్ నేచురల్ సైన్స్ ఫౌండేషన్ ఆఫ్ చైనా' చేసిన ఈ స్టడీ 'హార్ట్ జర్నల్'లో పబ్లిష్ అయ్యింది.

**ఇవి డేంజర్ ....** ఫ్రై చేసిన ఫుడ్‌లో ఉండే కొవ్వు, ఫ్రై చేయడానికి వాడే వెజిటబుల్ అయిల్‌నుంచి హానికరమైన ట్రాన్స్ టీ యాసిడ్స్ రిలీజ్ అవుతాయి. ఇవి గుండెకు పనితీరుపై నెగెటివ్ ఎఫెక్ట్ చూపిస్తాయి. ముఖ్యంగా ఫ్రైడ్ చికెన్, ఫ్రెంచ్ ఫ్రై, ఎక్కువ ఉప్పువాడి ప్రిపేర్ చేసే ఫుడ్స్, షుగర్ స్వీటెడ్ డ్రింక్స్, రెస్టారెంట్‌లో తయారుచేసే ఫాస్ట్ ఫుడ్ డేంజర్ అని ఈ స్టడీ తేల్చి చెప్పింది. ❑









# ముత్యమంత సొగసు ..

బంగారం, వెండి, వజ్రాలు ఎన్నున్నా వాటిల్లో ముత్యాల అందం ప్రత్యేకం. సాధారణంగా ముత్యాలంటే గుండ్రంగా ఉన్నవే గుర్తుకొస్తాయి. కానీ.. ఇప్పుడు ఒక ఆకృతంటూ లేని కేషిపెరల్స్‌కి ఆదరణ పెరుగుతోంది. వీటితో చేసిన ఉంగరాలు, హారాలు, చెవి పోగులపై మగువలు మక్కువ పెంచుకుంటున్నారు.











# పరీక్ష హాల్‌లో..

పరీక్షల సమయంలో ఎప్పటికప్పుడు సమయం చాలా తక్కువగా ఉన్నట్లే అనిపిస్తుంది. ఎవరికైనా అది సహజమే! అందుకే ఒక ఆన్సర్ తర్వాత మరొక ఆన్సర్ వేగంగా రాసుకుంటూ వెళుతుంటారు. ఒక రకంగా అది అవసరం కూడా! కాకపోతే, ఈ క్రమంలో మనసు ఎంతో కొంత ఉద్వేగానికి లోనవుతూ ఉంటుంది. అందువల్ల..

- ఒక ఆన్సర్ రాయడం పూర్తయిన తర్వాత ఒకటి రెండు నిమిషాలు ఖాళీగా ఉండి రిలాక్స్ కావడం అవసరం. అలా ఖాళీగా ఉండడం వల్ల రెండు నిమిషాల సమయం వృథా అవుతుంది కదా అనిపించవచ్చు. కానీ, అలా ఓ రెండు నిమిషాలు ఆగి ఆలోచించడంవల్ల పదింతల లాభం కలుగుతుంది.
- మౌనంగా ఉండే ఆ రెండు నిమిషాలు మనసు పూర్తిగా స్తబ్ధంగా ఉంటుందనేమీ కాదు. ఆ తర్వాత రాయబోయే ప్రశ్నను పరిశీలిస్తూ ఉంటుంది. ఆన్సర్‌లోని అంశాల గురించి మనసు ఆలోచించుకుంటుంది. ఆలోచనా క్రమంలో ఏదైనా తేడా ఉంటే సరిచేసుకుంటుంది.
- ఆ ఒకటి రెండు నిమిషాల విరామంవల్ల కలిగే మరో ప్రయోజనం కూడా ఉంది అదేమిటంటే, అంత బాగా రాయలేని వాటిని స్పష్టంగా గుర్తించి, బాగా రాయగలిగే వాటిని ఎంచుకోవడం ఆ విరామంలో సాధ్యమవుతుంది.
- ఆన్సర్‌కూ ఆన్సర్‌కూ మధ్య తీసుకునే ఆ స్వల్ప విరామంవల్ల మనసు తేలిక పడుతుంది. ఆ తర్వాత రాయబోయే ఆన్సర్‌ను మరింత ప్రభావవంతంగా రాసే శక్తి కలుగుతుంది.
- వీలైతే, ఆ విరామ సమయంలో బలంగా శ్వాస తీసుకుని వదిలితే మరింత మంచిది. అలా చేయడంవల్ల ఒత్తిడి తగ్గి, పరీక్షల్ని మరింత ఉత్సాహంగా రాయగలిగే మనోబలం ఏర్పడుతుంది. ❑



# మహాశివుడి దర్శనం

మహాశివుణ్ణి నేరుగా చూడాలనుకుంటున్నారా? అదెంతో సులభం. భౌమేశ్వరుడు భూమి, ఉదకభవుడు జలం, రుద్రుడు అగ్ని, ఉగ్రుడు, వాయువు, భీముడు ఆకాశం, పశుపతి మనలో ఉండే ఆత్మ, ఈశానుడు సూర్యుడు, మహాదేవుడు చంద్రుడు. ఈ ఎనిమిదీ శివుడి అష్ట రూపాలు వీటిలో పశుపతిని దర్శించేందుకు మాత్రమే తీవ్ర కృషి అవసరం. మిగిలిన ఏడు రూపాలూ రూపాలూ నిత్యం మనం చూసేవే. ఇక వరాహకల్పం 7వ వైవ స్వతంలో శివుడు శ్వేతాచార్యుడిగా, రెండో ద్వాపరాంతంలో సుతారుడనే యోగిగా, మూడో ద్వాపరంలో దమనుడనే రుషిగా జన్మించాడు. అలా సుహోత్రుడు, కంకుడు, లోకాక్షి, దధివాహనుడు, రుషభుడు. ఇలా ఒక్కో ద్వాపరంలో అవతారాలు దాల్చాడు. రానున్న 19 ద్వాపర యుగాల్లో శివుడు వరుసగా తపోధన, అత్రి, బలి, గౌతమ, వేద, శిర, గోకర్ణ, గుహవాసు, శిఖండి, మాలి, అట్టహాసుడు, దారకుడు, లాంగలీశ, శ్వేతయోగి, శూలి, దండి, సహిష్ణ/, సోమవర్మ, కులీశ పేర్లతో అవతరించాడు. శివపురాణం ప్రకారమైతే శివుడికి 116 అవతారాలున్నాయి. దేవుళ్లకు ఇన్ని అవతారాలు ఎందుకనే సందేహం కలగొచ్చు. 'ఏకం సత్ విప్రా బహుధా వదంతి' అన్నారు. పరమాత్మ తనను భిన్నమైన రూపాల్లో చూసుకుంటాడు. సర్వజీవుల్లో తనను ప్రతిఫలింప చేసుకుంటాడు. 'సర్వం ఖల్విదం బ్రహ్మ' అన్నారు కదా! అంటే లోకంలో ఉన్నదంతా బ్రహ్మమేనని భావం. ❑



ఆధ్యాత్మికం

# ఎత్తు చెప్పులు బాగున్నా కానీ..

చెప్పులు లేకుండా నడవడం ప్రస్తుత రోజుల్లో అసాధ్యం. అలాగని ఏదో సాదాసీదా రకాల్ని ఎంచుకునే తరం కాదిది. ఎప్పటికప్పుడు వచ్చే కొత్త ట్రెండ్‌లను ఫాలో అవడం మామూలే అయినా.. వాటిల్లో ఎత్తు చెప్పులదే హవా. వీటిని వాడటంలో జాగ్రత్తలు తీసుకోకపోతే ఇబ్బందుల పాలవకతప్పదు. అవేంటంటే..

- ఎత్తు మడమల చెప్పుల ఎంచుకునేటప్పుడు సహజంగా చేసే పొరబాటు సరైన సైజున్నవి తీసుకోకపోవడం,. డిజైను నచ్చిందనో, ట్రెండీగా ఉందనో ఏదో ఒకటి కొనుక్కుంటారు. వయసు, కాలం వంటివి ఆధారంగా పాదాల పరిమాణం మారుతూ ఉండొచ్చు. అలాంటిదేదైనా గమనిస్తే కచ్చితంగా దాన్ని మార్చాల్సిందే. కొనేప్పుడే వాటిని ఓ సారి వేసుకుని సౌకర్యంగా ఉన్నాయో లేదో గమనించుకోండి.
- ఎత్తు చెప్పులు చూడ్డానికి ఎంత బాగున్నా అవి ఎత్తు పెరిగే కొద్దీ వాటి భారం పాదాలపై పడుతుందని మరిచిపోవద్దు. ఒక అంగుళానికి మించి ఉన్నవాటి జోలికిపోక పోవడమే మంచిది.
- ఎత్తుమడమల చెప్పుల్ని తరచూ వాడుతుంటే.. అవి పాదం సహజ ఆకృతిని మార్చేప్రమాదం ఉంది. అలానే శరీర బరువుని పాదాలు సరిగా బ్యాలెన్స్ చేసుకోలేకపోవడం వల్ల వెన్నెముక కింది భాగంలో ఒత్తిడి పెరుగుతుంది. మోకాళ్ల నొప్పులు మొదలవుతాయి.

వీలైనంతవరకూ పాయింట్ హీల్స్ రకాలు కాకుండా.. పాదం బరువుని సమానంగా ఆన్చుకునేలా.. వెడ్జెస్ తరహావీ ఎంచుకుంటే మేలు.

- హైహీల్స్‌ను ఇరవై నిమిషాలకు మించి వేసుకోకూడదు ముఖ్యంగా గర్భిణులు వాడకూడదు. పద్దెనిమిదేళ్ల కంటే తక్కువ ఉన్నవారు వీటికి దూరంగా ఉండాలి. రోజంతా వాటితో ఉండాల్సి వచ్చినప్పు ఏ మాత్రం అవకాశం ఉన్నా.. వాటిని వదిలి పాదాలను ముందుకు వంచడం, మడమ గుండ్రంగా తిప్పడం చేయండి. ❑



## చదువులో విశ్రాంతి అవసరమే !

అదే పనిగా చదివితే పాఠాలు గుర్తుండిపోతాయి. అనుకుంటే పొరపాటు. చదువుతో వేడెక్కే బుర్రకు మధ్యలో విశ్రాంతి ఇస్తూ ఉండాలి. వీలైతే కొంత వినోదాన్నీ అందించాలి. ఇందుకోసం...

**సరదాగా :** పరీక్ష టైమ్‌టేబుల్‌లో కూడా స్టడీ బ్రేక్స్ ఉంటూ ఉంటాయి. అలాంటప్పుడు స్టడీ అవర్స్‌లో కూడా బ్రేక్స్ లేకపోతే ఎలా? కాబట్టి బ్రేక్‌లో భాగంగా స్నేహితులతో కలిసి సరదాగా డిన్నర్‌కు వెళ్లవచ్చు. పరీక్షల ఒత్తిడి నుంచి మనసును మళ్లించే సరదా కబుర్లలో మునిగితేలవచ్చు.

**వ్యాయామం :** పరీక్ష రాస్తున్నంత మాత్రాన వ్యాయామం మానుకోనవసరం లేదు. మనసు హుషారుగా ఉండాలంటే శరీరం కూడా చలాకీగా ఉండాలి. కాబట్టి జిమ్‌కు వెళ్లే తీరిక లేకపోతే, కనీసం పరుగు, నడకలను ఆశ్రయించాలి. ఇష్టమైన టేబుల్ టెన్నిస్, బాడ్మింటన్ ఆటలు ఆడాలి.

**హాట్ చాక్లెట్ :** చాక్లెట్ ఫ్లేవర్ మెదడును చురుగ్గా పనిచేయిస్తుంది. కాబట్టి అరుదుగా అయినా, వేడి వేడి చాక్లెట్ డ్రింక్ తాగుతూ ఉండాలి. ❑




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.